జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | గురువారం, 09 జూలై 2026 | సంపుటి: 19 | సంచిక: 124 | పేజీలు: 12 | వెల: రూ.3 | RNI No : TELTEL/2008/24799

పరాభవ నామ సంవత్సరం , ఆషాఢ మాసము , తిథి: అష్టమి - 12:24:15 వరకు నక్షత్రంరేవతి - 16:01:03 వరకు కరణంకౌలవ - 12:24:15 వరకు, తైతిల - 23:37:15 వరకు పక్షంకృష్ణ యోగంఅతిగణ్డ - 12:37:21 వరకు

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## యువతను ఉగ్రవాదం వైపు మళ్లించేందుకు కుట్ర

**దేశవ్యాప్తంగా ఎన్ఐఏ భారీగా సోదాలు**
**ఉభయ తెలుగు రాష్ట్రాల్లోనూ తనిఖీలు**

న్యూఢిల్లీ,జూలై8(ప్రజాజ్యోతి): దేశవ్యాప్తంగా ఎన్ఐఏ అధికారులు బుధవారం భారీగా సోదాలు చేపట్టారు. ఐసీస్ , ఏక్యూఐఎస్ ఉగ్రవాద కార్యకలాపాల ప్రచారం పై సోదాలు చేశారు. భారత్‌లో హింసాత్మక జిహాద్

మిగతా1 2లో..

## భీమ్‌రెడ్డి రిమాండ్ రిపోర్టులో కీలక అంశాలు

**300 కోట్లకు పైగానే ఆస్తులు ఉన్నట్లు గుర్తింపు**
**బినామీల పేరున ఆస్తులు... ముందే క్యాన్సిలేషన్ డీడ్‌లు**

హైదరాబాద్,జూలై8(ప్రజాజ్యోతి): ఎసిబికి చిక్కిన డీఎస్పీ భీమ్‌రెడ్డి రిమాండ్ రిపోర్టులో కీలక అంశాలు వెలుగులోకి వచ్చాయి. ఆయన నుంచి రెండు మెమరీ కార్డులను ఏసీబీ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. భీమ్‌రెడ్డి ఆస్తుల విలువ రూ.300 కోట్లపైన

మిగతా 2లో..

# మళ్లీ మొదటికి..

## పశ్చిమాసియాలో మళ్లీ రాజుకున్న అగ్గి

**ఇరాన్, అమెరికాల మధ్య పరస్పర దాడులు**
**అమెరికా దాడులకు ప్రతిగా ఇరాన్ ప్రతిదాడులు**
**బహ్రెయిన్, కువైట్‌లపై మరోసారి దాడులు**




టెహ్రాన్,జులై8(ప్రజాజ్యోతి): పశ్చిమాసియాలో మళ్లీ అగ్గి రాజుకుంటోంది. పశ్చిమాసియా మరోసారి నిప్పుల కొలిమిగా మారింది. అమెరికా-ఇరాన్ పరస్పర దాడులతో గల్ఫ్ దేశాల్లో సైరన్ల మోత మోగుతోంది. అగ్రరాజ్య దాడులపై తీవ్రంగా మండిపడ్డ టెహ్రాన్.. ప్రతీకార దాడులు మొదలుపెట్టింది. బహ్రెయిన్, కువైట్‌లో అమెరికాకు చెందిన 85 సైనిక స్థావరాలను లక్ష్యంగా చేసుకుని క్షిపణులు ప్రయోగించింది.హర్మూజ్ జల సంధిలో వాణిజ్య నౌకలపై దాడులకు ప్రతిస్పందనగా.. ఇరాన్ వైమానిక రక్షణ వ్యవస్థలు, తీరప్రాంత నిఘా వ్యవస్థలపై అమెరికా వైమానిక దాడులు చేసింది. దీనిపై ఐఆర్‌జీసీ తీవ్రంగా స్పందించింది. కాల్పుల విరమణ ఒప్పందాన్ని అగ్రరాజ్యం ఉల్లంఘించిందని ఆరోపించింది. దీనికి తాము కూడా ప్రతీకారం తీర్చుకుంటామని, అందుకే ఈ తాజా ఆపరేషన్ చేపట్టినట్లు వెల్లడించింది. బహ్రెయిన్‌లోని యూఎస్ ఫిఫ్త్ ఫ్లీట్, కువైట్‌లోని

మిగతా 2లో..


## ఇరాన్‌పై భీకర దాడులు చేస్తాం

- ఖర్గ్ ద్వీపాన్ని స్వాధీనం చేసుకుంటాం
- ఇరాన్ చాలా దారుణంగా ప్రవర్తిస్తోంది
- డొనాల్డ్ ట్రంప్ సంచలన ప్రకటన
- ఇరాన్ తీరుపై ట్రంప్ తీవ్ర అసంతృప్తి



టెహ్రాన్,జులై8(ప్రజాజ్యోతి): కాల్పుల విరమణ ఒప్పందం ముగిసిన కొద్ది గంటలకే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్‌కు డెడ్లీ వార్నింగ్ ఇచ్చారు. ఈ రోజు రాత్రి ఇరాన్‌పై భీకర దాడులు చేస్తామని హెచ్చరించారు. ఇరాన్ చాలా దారుణంగా ప్రవర్తిస్తోందని, హర్మూజ్ జలసంధి వద్ద నౌకలపై డ్రోన్లు, క్షిపణులతో దాడులు చేస్తోందని అన్నారు. అందుకే ఇరాన్ పౌర మౌలిక సదుపాయాలపై దాడులు చేస్తామని, ఖర్గ్ ద్వీపాన్ని స్వాధీనం చేసుకుంటామని అన్నారు. 2026 నాటో శిఖరాగ్ర సదస్సు సందర్భంగా ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీతో సమావేశం

మిగతా 2లో..



## సీఎం రేవంత్‌రెడ్డితో కెనడా బృందం భేటీ

**తెలంగాణలో పెట్టుబడులపై ఆసక్తి**

హైదరాబాద్,జూలై8(ప్రజాజ్యోతి): కెనడా హైకమిషనర్ క్రిస్ కూటర్‌తో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బుధవారం సమావేశం అయ్యారు. ఈ భేటీలో పలు కీలక అంశాలపై చర్చించారు. తెలంగాణలో పెట్టుబడులు పెంచేందుకు కెనడా ప్రతినిధులు ఆసక్తి చూపించారు. మూసీ రివర్‌ఫ్రంట్, మెట్రో విస్తరణ, ఫ్యూచర్ సిటీపై కెనడా ప్రతినిధులతో సీఎం కీలక చర్చలు జరిపారు. సీఎం నేతృత్వంలోని తెలంగాణ బృందం కెనడాలో పర్యటించాలని ప్రతినిధులు ఆహ్వానం పలికారు. తెలంగాణ గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ సమ్మిట్‌కు కెనడా కంపెనీలకు సీఎం ఆహ్వానం పలికారు.

మిగతా 12లో..

## గోద్రెజ్ ఆధ్వర్యంలో సమీకృత ఆయిల్ పామ్ కాంప్లెక్స్

**ఖమ్మం జిల్లాలో ఏర్పాటుపై సీఎంతో చర్చలు**
**రేవంత్‌తో భేటీ అయిన గోద్రెజ్ ప్రతినిధులు**

హైదరాబాద్,జూలై8(ప్రజాజ్యోతి): తెలంగాణలోనే మొట్టమొదటి ప్రైవేట్ సమీకృత ఆయిల్ పామ్ కాంప్లెక్స్ త్వరలో ప్రారంభం కానుంది. కమ్మం జిల్లాలో ఏర్పాటు కానున్న దీనిపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఎంసీఆర్‌హెచ్‌ఆర్డీ బోధి పెవిలియన్‌లో గోద్రెజ్ ఇండస్ట్రీస్ గ్రూప్ ప్రెసిడెంట్(కార్పొరేట్ వ్యవహారాలు) రాకేశ్‌స్వామి, గోద్రెజ్ అగ్రోవెట్ ఆయిల్ పామ్ బిజినెస్ సీఈఓ సౌగతో నియోగి బుధవారం కలిశారు. గోద్రెజ్ అగ్రోవెట్ కంపెనీ ఆధ్వర్యంలో

మిగతా 2లో..

## 20 నుంచి బల్కంపేట ఎల్లమ్మ బోనాల ఉత్సవాలు

హైదరాబాద్,జూలై8(ప్రజాజ్యోతి): నగరంలోని బల్కంపేట ఎల్లమ్మ బోనాల ఉత్సవాలకు సర్వం సిద్ధం చేయాలని అధికారులను దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఆదేశించారు. జులై 20 నుంచి 22 వరకు ఎల్లమ్మ అమ్మవారి

మిగతా 12లో..

## తాడిచెర్ల-2 కేటాయింపులపై తప్పుడు ప్రకటన

**కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తప్పుదోవ పట్టించే యత్నం**
**2013లోనే సింగరేణికి అధికారికంగా కేటాయింపు**
**మీడియా సమావేశంలో మండిపడ్డ డిప్యూటీ సీఎం భట్టి**



హైదరాబాద్,జూలై8(ప్రజాజ్యోతి): సింగరేణి బొగ్గు గనుల కేటాయింపులపై కేంద్ర ప్రభుత్వం చేస్తున్న ప్రకటనలను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తీవ్రంగా ఖండించారు. సింగరేణి కాలరీస్‌కు తాడిచెర్ల-2 బొగ్గు బ్లాక్‌ను తామే కొత్తగా కేటాయించామని, దానికి సంబంధించిన కొన్ని క్లియరెన్సులు ఇచ్చామని కేంద్ర పెద్దలు ప్రచారం చేసుకోవడంపై మండిపడ్డారు. వాస్తవాలను పూర్తిగా పక్కన పెట్టి, ప్రజలను తప్పుదోవ పట్టించేలా వేరేలా చిత్రీకరించడం ఎంతమాత్రం కరెక్ట్ కాదని స్పష్టం చేశారు. తాడిచెర్ల-2 బ్లాక్‌ను కేంద్ర ప్రభుత్వం ఎప్పుడో 2013 లోనే సింగరేణి కాలరీస్‌కు అధికారికంగా కేటాయించిందని గుర్తుచేశారు. పైగా, గిరిజన ప్రాంతాలలో ఉండే బొగ్గు గనులను నిబంధనల ప్రకారం కేవలం ప్రభుత్వ కంపెనీలకు మాత్రమే ఇవ్వాల్సి ఉంటుందని, అలాంటప్పుడు ఇప్పుడు కొత్తగా మీరేదో అలాట్ చేసినట్లు చెప్పుకోవడం ఏంటని ప్రశ్నించారు. సింగరేణికి తాడిచర్ల కోల్ బ్లాక్ -2 కేటాయించినట్లు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చెప్పారని.. కానీ వాస్తవాలు దాచిపెట్టి వేరేలా చిత్రీకరించడం సరికాదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. బుధవారం భట్టి మీడియాతో

మిగతా 2లో..

## చంద్రబాబు కోసమే గోదావరి నీళ్లు వదిలేస్తున్నారు

**చెరువుల ఎండిపోతున్నా నీళ్లు ఎత్తి పోయడం లేదు?**
**దేవాదుల ప్రాజెక్టు నుంచి కూడా నీళ్లు ఎత్తి పోయరా?**
**తుమ్మడిహట్టి వద్ద అనుమతులు అంటే ఆనాడే ఎందుకు కట్టలేదు?**
**క్రిమినల్ నెగ్లిజెన్స్‌కు పాల్పడిన మిమ్ములను ఉరితీసినా పాపం లేదు**
**మీడియా సమావేశంలో ఫైర్ అయిన మాజీమంత్రి హరీష్ రావు**



హైదరాబాద్,జూలై8(ప్రజాజ్యోతి): గోదావరిలో నీళ్లు ఉన్నా ఎత్తిపోయకపోవడం క్రిమినల్ నెగ్లిజెన్స్ కిందకి వస్తుందని.. మిమ్మల్ని ఉరి తీసినా తప్పు లేదని సీఎం రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు ఫైర్ అయ్యారు. గురువు చంద్రబాబుకు దక్షిణ చెల్లించడానికే గోదావరి నీళ్లను వదిలేస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హరీశ్ రావు మాట్లాడుతూ.. చంద్రబాబుకు గురుదక్షిణ చెల్లించేందుకే సీఎం రేవంత్ రెడ్డి నీటిని కిందకి వదులు తున్నాడన్నారు. ధర్మసాగర్, రామప్ప చెరువులు ఖాళీగా ఉంటే ఎందుకు నింపడం లేదన్నారు. కాళేశ్వరం కింద ప్రాజెక్టుల్లో నీళ్లు నింపి రైతులకు ఇవ్వాలని ఎందుకు అనుకోవడం లేదన్నారు. ఈ రోజు కూడా

మిగతా 12లో..

## ధాన్యం కొనుగోళ్లలో కేంద్రంపై దుష్ప్రచారం

**సీఎం రేవంత్‌రెడ్డి సర్కార్ తీరుపై మండిపడ్డ కిషన్ రెడ్డి**
**బిజెపి నేతలతో కలసి కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషితో భేటీ**



న్యూఢిల్లీ,జూలై8(ప్రజాజ్యోతి): ధాన్యం కొనుగోళ్లలో కేంద్రంపై సీఎం రేవంత్‌రెడ్డి సర్కార్ దుష్ప్రచారం చేస్తోందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 53 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడానికి కేంద్రం అంగీకారం తెలిపిందని పేర్కొన్నారు. కానీ రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ధాన్యం కొనుగోలులో విఫలమైందని ధ్వజమెత్తారు. )కేంద్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషిని

మిగతా 2లో..

## ఆర్థిక ఇబ్బందులు ఉన్నా అభివృద్ధిలో ముందడుగు

**రూ.12 కోట్లతో నాగర్‌కర్నూల్ నూతన బస్ స్టేషన్‌కు శంకుస్థాపన**
**నాగర్‌కర్నూల్-వనపర్తి మధ్య ఆర్టీసీ సర్వీసుల ప్రారంభం**
**ఆర్టీసీని నష్టాల నుంచి లాభాల బాటలోకి తీసుకొచ్చాం**
**రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి**

నాగర్‌కర్నూల్,జూలై8(ప్రజాజ్యోతి): రాష్ట్రం ఆర్థిక సవాళ్లను ఎదుర్కొంటున్నప్పటికీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అన్ని రంగాల్లో అభివృద్ధిని ముందుకు తీసుకెళ్తున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. గురుకుల విద్యాసంస్థల్లో విద్యార్థుల డైట్, కాస్మెటిక్ ఛార్జీలను పెంచి వారి సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో రూ.12 కోట్ల వ్యయంతో

మిగతా 12లో..

## యూరియా లభ్యతను మరింత సరళతరం

**మీసేవ కేంద్రాల ద్వారా యూరియా బుకింగ్**
**యాప్‌లో బుకింగ్ చేసుకోలేనివారికి సులువైన మార్గం**



హైదరాబాద్,జూలై8(ప్రజాజ్యోతి): రాష్ట్రంలోని రైతులకు సబ్సిడీ యూరియా అందుబాటును మరింత సులభతరం చేయటం కోసం ప్రభుత్వం వినూత్న నిర్ణయం తీసుకుంది. పారదర్శకతను పెంపొందిస్తూ, సకాలంలో యూరియా పంపిణీ చేయటం కోసం రాష్ట్ర వ్యవసాయశాఖ యూరియా బుకింగ్ సేవను రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని మీసేవ కేంద్రాల ద్వారా అందుబాటులోకి తీసుకువచ్చింది. ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ ద్వారా యూరియా బుక్ చేసుకోలేని రైతులు తమ

మిగతా 2లో..



# సంపాదకీయం

## కాళేశ్వరం కథ కంచికి చేరేదెలా?

కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో ఎడతెగని పంచాయితీతో నష్టపోతున్నది రాష్ట్రప్రజలే. కాంగ్రెస్, బిఆర్ఎస్ ల మధ్య పంచాయితీ కారణంగా నీటిని కోల్పోతున్నాం. ఉన్న ప్రాజెక్టును ఉపయోగించుకునేలా చేసుకుని ముందుకు సాగడమే ఉత్తమం. అంతే తప్ప మళ్లీ తుమ్మడిహట్టి వద్ద కొత్త ప్రాజెక్ట్ అంటూ ప్రజాధనం వృధాచేయడం ఎంతమాత్రం సరికాదు. మేడిగడ్డ రిజర్వాయర్‌ను బాగు చేసుకోవడం, నీటిని వాడుకోవడం మినహా మరో గత్యంతరం లేదు. నిజానికి ఇక్కడ ప్రాజెక్ట్ నిర్మాణం కన్నా మించి ఖర్చు చేశారన్నది వాదన. అందుకు సంబంధించి మాత్రమే విచారణ సాగాలి. నిధులు దుర్వినియోగం జరిగితే నిలదీయాలి. నిపుణుల కమిటీ ఇచ్చిన నివేదిక మేరకు ముందుకు సాగాలి. దీన్ని ఇంకా తవ్వుతూ పోవడం వల్ల ఉపయోగం ఉండదన్నది గత రెండున్నరేళ్లుగా చూస్తున్నాం. నది తప్పు అంటే ..నీది తప్పు అంటూ ఇరు పార్టీల నేతలు పరస్పరం విమర్శించుకుంటూ..ఇది వారిద్దరి గొడవగా మార్చారు. ఇది ప్రజల సమస్య. తెలంగాణ ప్రజల సమస్య. ఖర్చు పెట్టిన డబ్బుకు న్యాయం చేయడం ముఖ్యం. అలాగే అవినీతి జరిగితే దానిపై పోరాడాలి. రెండున్నరేళ్లు గడిచినా ఇంచుమందం కూడా చర్య తీసుకోలేదు. అందువల్ల ప్రస్తుత పరిస్థితుల్లో కాళేశ్వరం ప్రాజెక్ట్‌ను ఉపయోగించుకునేందుకు ఏంచేస్తే మంచిదో అదే చేయాలి. గత బీఆర్ఎస్ ప్రభుత్వం, మాజీ సీఎం కేసీఆర్‌పై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న ఆరోపణలతో కాలం వృధా చేయరాదు. కాళేశ్వరం ప్రాజెక్టుపై మాజీ సీఎం కేసీఆర్‌కు ఓపెన్ ఛాలెంజ్ విసిరినా ఆయన సమాధానం చెప్పడని తేలిపోయింది. అసెంబ్లీలో గతంలోనూ చర్చ సాగింది. మరిన్ని చర్చలు చేయాలనుకోవడం సరికాదు. చర్చ కేవలం అవినీతిపైనే జరగాలి. కాళేశ్వరంలో ఎంతమేర అవినీతి జరిగిందన్నదే ముఖ్యం. అసెంబ్లీ సమావేశాలు ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉన్నా, రావడానికి కెసిఆర్ సిద్దంగా లేరు. ఇది జరగమెరిగిన సత్యం. కాళేశ్వరంపై అసెంబ్లీలో ప్రత్యేక చర్చ అన్నది, అవినీతిపైనే సాగితే మంచిది. కాళేశ్వరం ప్రాజెక్టు రిపేర్ల బాధ్యతను చేపట్టాలి. అలా చేసినా ఉపయోగామా లేదా అన్నది ఆలోచన చేయాలి. లక్షకోట్లను ఖర్చు చేశారు కనుక దానితో నీటిని ఉపయోగించుకునే శక్తి ఉంటుందా లేద అన్నది నిపుణులతో చర్చించాలి. కాళేశ్వరం విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏమీ చేయకపోవడం వల్లే అది నిరూపయోగంగా మారింది. ప్రస్తుతానికి బ్యారేజీల్లో నీళ్లు నింపి ఎత్తిపోయాలని నిపుణుల కమిటీ చెప్పిందంటున్న సిఎం రేవంత్, దానిని ఎలా వయబుల్ చేస్తారో ప్రజలకు తెలియ చేయాలి. అంతే తప్ప మళ్లీ తుమ్మడిహట్టి అంటూ ప్రజలను మరోమారు ప్రాజెక్టుల పేరుతో ముంచరాదు. ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేయడం ద్వారా కాంగ్రెస్ చిత్తశుద్ధిని చాటుకోవాలి. కాళేశ్వరంలో ఒకవేళ బలవంతంగా నీళ్లు నింపితే బ్యారేజీలు పూర్తిగా కూలిపోతాయని అంటున్నారు. భద్రాచలం నగరం మునిగిపోయే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. అది నిజమే అయితే న ఇపుణుల కమిటీ నివేదికలను బయటపెట్టాలి. కాళేశ్వరం ప్రాజెక్టు నుంచి చుక్క నీరు తీసుకోకుండానే.. తాము అధికారంలోకి వచ్చాక వేల కోట్ల అప్పులు కట్టాల్సి వచ్చిందని సిఎం రేవంత్ అంటున్నారు. ఇదే సందర్భంలో అప్పులను తగ్గించుకోవడం, ఉచిత పథకాలను సమీక్షించడం కూడా చేయాలి. అదేపనిగా అప్పులు చేస్తూ పోతే రాష్ట్రం భరించే శక్తి కోల్పోతుందని గుర్తించాలి. నిపుణుల కంటే ఎవరు మంచి సలహాలు ఇచ్చినా తీసుకుంటామని చెబుతున్న రేవంత్ రెడ్డి ముందుగా ఆ పని చేయాలి. ఇప్పటికే ఎల్‌నినో వల్ల వర్షాలు వెనక్కి పోయాయి. గోదావరిలో ఇప్పుడే కొద్దిగా న ఈరు వస్తోంది. ఎగువన మహారాష్ట్రలో కురుస్తున్న వర్షాలకు నీరు వస్తోంది. దీనిని ఒడిసి పట్టుకుని చెరువులు, ప్రాజెక్టులు నింపుకుంటేనే రైతులకు నీరు అందుతుంది. తాగునీటికి పరిష్కారం దక్కుతుంది. కేసీఆర్ చేసిన తప్పులకు తెలంగాణ ప్రజలకు శిక్ష పడకూడదు. ప్రజా సొమ్ము గోదారి పాలు కాకుండా కాపాడటమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని చెబుతున్న సీఎం రేవంత్ రెడ్డి అందుకు అనుగుణంగ ఆనడచుకోవాలి. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణ లోపాలు, ప్రస్తుత పరిస్థితులు, ప్రాజెక్టు రీడిజైన్, నిర్మాణంలో అవినీతి వంటి అంశాలను ఇంకా చర్చించడం వల్ల లాభం లేదు. నిత్యం అదే విషయం ప్రస్తావించకుండా ప్రత్యామ్నాయాలు ఆలోచన చేయాలి. రూ.38 వేల కోట్లు ఖర్చయ్యే ప్రాజెక్టును రూ.లక్ష కోట్లకు పెంచారని సీఎం రేవంత్ విమర్శించారు. నివేదిక మారినా ఆయకట్టు ఏ మాత్రం మారలేదన్నారు. ప్రాజెక్టుపై కొన్ని అపోహలను ప్రతిపక్షం సృష్టించిందని, అవి తప్పని అన్ని ఆధారాలతో సహా చూపించామన్నారు. ఈ మేరకు కాళేశ్వరంపై నిపుణుల కమిటీ నివేదికను ప్రజల ముందుంచామని రేవంత్ పేర్కొన్నారు. అదే నిజమయితే ప్రాజెక్టులో జరిగిన అవినీతిపై పోరాడాలి. నిధులు ఎక్కడ దారి మళ్లాయో గుర్తించాలి. తుమ్మిడిహెట్టి ద్వారా తాగు, సాగునీరు, పరిశ్రమల కు నీటిని అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పడం ఇప్పుడు సాధ్యం అయ్యే పనికాదు. తుమ్మడి హట్టికి మహారాష్ట్రలోని కొన్ని గ్రామాలు ముంపునకు గురవుతాయని అభ్యంతరాలు వచ్చాయి కనుకనే మహారాష్ట్ర దీనికి అంగీకరించలేదు. విభజనకు ముందే ఈ పనిచేయాల్సిన కాంగ్రెస్ ప్రభుత్వం చేయలేకపోయింది. ఏది ఏమైనా అటు కాంగ్రెస్, ఇటు బిఆర్ఎస్ అబద్దాలతో మభ్యపెట్టడం ద్వారా ప్రజాధనాన్ని వృధా చేయరాదు. కాళేశ్వరానికి ఇక ఒ మంచి ముగింపు తీసుకుని రావడం ఉత్తమం.

# మళ్లీ మొదటికి..

మొదటిపేజీ తరువాయి..

అలీ అల్ సలేమ్ ఎయిర్ బేస్ సహా అగ్రరాజ్యానికి చెందిన 85 కీలక మిలిటరీ స్థావరాలను టా÷-గ్గ÷ట్ చేసినట్లు పేర్కొంది. వాటిపై క్షిపణులు, డ్రోన్లను ప్రయోగించినట్లు తెలిపింది. బుషెహర్‌లో అమెరికా అత్యాధునిక డ్రోన్ ఎంక్యూ-9ను కూల్చినట్లు ఐఆర్జీసీ వెల్లడించింది.

ఇరాన్ మాజీ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ అంత్యక్రియలు జరుగుతోన్న వేళ ఈ ఉద్రిక్తతలు చోటుచేసుకోవడం గమనార్హం. దీనిపై ఐఆర్జీసీ స్పందిస్తూ.. తమ చారిత్రక కార్యక్రమాన్ని మరుగున పడేసేందుకు వాషింగ్టన్ ప్రయత్నిస్తోందని దుయ్యబట్టింది. తాజా దాడులపై ఇరాన్ స్పీకర్ ఘాలిబఫ్ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. వేధింపులు, బెదిరింపుల శకం




ముగిసింది. ఇక మేం తలొగ్గబోం. అమెరికా తీవ్ర ఉల్లంఘనలకు పాల్పడుతోంది. ఆ దేశం ఎంత ఒత్తిడి చేసినా.. టెహ్రాన్ లొంగిపోదని రాసుకొచ్చారు.ఇరాన్‌పై ఈసారి అతిపెద్ద దాడి జరిపినట్లు అమెరికా సెంట్రల్ కమాండ్ వెల్లడించింది. దాదాపు 80కి పైగా లక్ష్యాలపై అత్యంత కచ్చితత్వంతో దాడులు చేసినట్లు తెలిపింది. టెహ్రాన్ కమాండ్, కంట్రోల్ నెట్‌వర్క్‌లు, కోస్టల్ రాడార్ సైట్లు, యాంటీ షిప్ మిసైల్ సామర్థ్యాలు, గగనతల రక్షణ వ్యవస్థలను లక్ష్యంగా చేసుకున్నట్లు పేర్కొంది. ఈ దాడుల్లో ఐఆర్జీసీకి చెందిన 60 చిన్న బోట్లు ధ్వంసమైనట్లు వెల్లడించింది. కాగా.. ప్రస్తుతం అమెరికా అధ్యక్షుడు ట్రంప్ నాటో శిఖరాగ్ర సదస్సు కోసం తుర్కియేలో ఉన్నారు. అక్కడి నుంచే ఇరాన్‌పై తాజా దాడులకు ఆయన ఆదేశాలిచ్చినట్లు సమాచారం. మొత్తంగా అమెరికా,ఇరాన్ పరస్పర దాడులతో మళ్లీ ఉద్రిక్తతలు చోటు చేసుకున్నాయి. ఇరాన్‌పై అమెరికా మరోసారి దాడులు చేసింది. హర్మూజ్ జలసంధిలో మూడు వాణిజ్య నౌకలపై దాడులు జరిగిన గంటల వ్యవధిలోనే ఇరాన్ సైనిక స్థావరాలు, నౌకాశ్రయాల మౌలిక సదుపాయాలపై విరుచుకుపడింది. ఈమేరకు యుఎస్ సెంట్రల్ కమాండ్ ఓ ప్రకటన విడుదల చేసింది. అంతర్జాతీయ జలమార్గంలో అమాయక పౌరులు ప్రయాణిస్తున్న వాణిజ్య నౌకలపై దాడులకు ఇరాన్ మూల్యం చెల్లించుకునేలా.. అమెరికా దళాలు ఈ దాడులు చేపట్టాయని పేర్కొంది. ఇరాన్ వైమానిక రక్షణ వ్యవస్థలు, తీరప్రాంత నిఘా వ్యవస్థలు, క్షిపణి నిల్వలు, డ్రోన్‌ల ప్రయోగ స్థావరాలను తమ సేనలు లక్ష్యంగా చేసుకున్నట్లు ఓ అమెరికా అధికారి తెలిపారు. ఇరాన్ నౌకాశ్రయాల మౌలిక సదుపాయాలపైనా దాడులు చేసినట్లు చెప్పారు. ఖేష్మ్, బందర్ అబ్బాస్‌లలో పేలుళ్ల శబ్దాలు వినిపించినట్లు ఇరాన్ ప్రభుత్వ మీడియా తెలిపింది. ఈ దాడులకు ముందే చమురు విక్రయాలకు సంబంధించి ఇరాన్ లైసెన్స్‌ను అమెరికా రద్దు చేసింది. హర్మూజ్‌లో ఇరాన్ చర్యలు ఆమోదయోగ్యం కావని, అందుకే లైసెన్స్‌ను రద్దు చేసినట్లు ఓ అమెరికా అధికారి తెలిపారు. ఈ చర్యను ఇరాన్ విదేశాంగశాఖ తీవ్రంగా ఖండించింది. ఇది తాత్కాలిక ఒప్పందాన్ని ఉల్లంఘించడమేనని పేర్కొంది. దీని పర్యవసానాలకు అమెరికా ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని చెప్పింది. ఇకపోతే బహ్రెయిన్, కువైట్‌పై బుధవారం ఇరాన్ దాడులు చేసింది. బహ్రెయిన్‌లో మిస్సైల్ అలర్ట్ సైరన్ మోగించారు. ఇరాన్‌పై మంగళవారం అమెరికా దాడులు చేసిన నేపథ్యంలో.. కౌంటర్‌గా ఇరాన్ అటాక్ చేసింది. అలర్ట్ సైరన్ మోగిన వెంటనే ప్రజలు సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని బహ్రెయిన్ ప్రకటన చేసింది. బహ్రెయిన్‌లో కానీ, కువైట్‌లో కానీ డ్యామేజ్ అయినట్లు ప్రస్తుతం ఎటువంటి సమాచారం లేదు. తాజాగా హోర్ముజ్ జలసంధిలో మూడు ఆయిల్ ట్యాంకర్లపై ఇరాన్ దాడి చేసింది. ఆ దాడులకు బదులుగా శక్తివంతమైన రీతిలో అమెరికా ప్రతిదాడి చేసింది. సుమారు 80 టార్గెట్లను ధ్వంసం చేశామని, దీంట్లో ఐఆర్జీసీకి చెందిన 60 బోట్లు ఉన్నట్లు అమెరికా సెంట్రల్ కమాండ్ పేర్కొన్నది. ఖాసిమ్ దీవి, బందర్ అబ్బాస్, సిరిక్ ప్రాంతాలపై దాడులు జరిగినట్లు ఇరానీ మీడియా తెలిపింది. స్థానిక ప్రజలు గాయపడినట్లు తెలిసింది. అయితే హోర్ముజ్‌లో మూడు ట్యాంకర్లపై దాడికి తామే బాధ్యులమని ఇరాన్ ఇప్పటి వరకు ప్రకటించలేదు.

## ఇరాన్‌పై భీకర దాడులు చేస్తాం

మొదటిపేజీ తరువాయి..

కావడానికి ముందు ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు.గల్ఫ్ ప్రాంతంలోని అమెరికా సైనిక స్థావరాలపై ఇరాన్ దాడులు చేసిన నేపథ్యంలో, యూఎస్ ప్రతిదాడులు ప్రారంభించింది. వరుసగా రెండో రోజు రాత్రి కూడా దాడులు చేయడానికి సిద్ధమవుతోంది. ఈ నేపథ్యంలోనే ట్రంప్ తాజా హెచ్చరికలు జారీ చేయడం గమనార్హం. అవసరమైతే ఇరాన్ విద్యుత్ ప్లాంట్లు, డీశాలినేషన్ (సముద్రపు నీటిని శుద్ధి చేసే) ప్లాంట్‌లను ధ్వంసం చేస్తామని ట్రంప్ స్పష్టం చేశారు. మంగళవారం ఖర్గ్ ద్వీపంపై దాడులు చేసినప్పటికీ, చమురు మౌలిక సదుపాయాలపై దాడులు చేయలేదని అన్నారు. అయితే ఇప్పుడు ఖర్గ్ ఐలాండ్‌ను స్వాధీనం చేసుకుంటామని పేర్కొన్నారు.రాన్ విద్యుత్ ప్లాంట్లను నాశనం చేయడం నాకు ఇష్టం లేదు.




కానీ తప్పనిసరి పరిస్థితులు వస్తే వాటిని కచ్చితంగా నాశనం చేస్తాం. అలాగే ఇరాన్ ప్రజల దాహం తీర్చే డీశాలినేషన్ ప్లాంట్లపై కూడా దాడి చేయడం నాకు ఏమాత్రం ఇష్టం లేదు. కానీ అత్యవసరమైతే వాటిపైనా ఎటాక్ చేస్తాం. నిన్న రాత్రి మేము ఖర్గ్ ద్వీపంపై దాడి చేసి, ఒక భాగాన్ని ధ్వంసం చేశాం. అయితే నేను చమురును ముట్టుకోవద్దని మా సైన్యానికి చెప్పాను. ఎందుకంటే బహుశా మేము ఆ ఖర్గ్ ద్వీపాన్ని స్వాధీనం చేసుకునే అవకాశం ఉంది. అందుకే నేను చమురు పైపులను ధ్వంసం చేయవద్దు, మిగతా వాటిని కొట్టండి అని చెప్పాను. మా సైన్యం అలానే చేసింది. ఈ రాత్రి కూడా మేము మళ్లీ దాడులు చేస్తాం. మేము ఖర్గ్ ద్వీపాన్ని స్వాధీనం చేసుకుంటాం. దీనిపై వారు చేయగలిగింది ఏమీ లేదన్నారు. ఇరాన్ నాయకత్వం తీరుపై ట్రంప్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. వారి చర్యలు చాలా దూకుడుగా ఉన్నాయని అభివర్ణించారు. పశ్చిమాసియాలో వారు అందరినీ బెదిరిస్తున్నారని, కానీ ఇకపై అలా జరగదని అన్నారు. చర్చల సమయంలో ఇరాన్ నేతలు పదేపదే తమ నిర్ణయాలను మార్చుకుంటున్నారని ఆరోపించారు. వారిని పిచ్చివాళ్లు (ఏబఏశీశీ) అని సంబోధించారు. "వాళ్లు ప్రతిదానికీ అంగీకరిస్తారు. ఆపై ప్రెస్ కాన్ఫరెన్స్ పెట్టి మేము దీని గురించి అస్సలు మాట్లాడలేదని చెబుతారు. వారు పిచ్చివాళ్లు. వారిలో ఏదో లోపం ఉంది" అని అన్నారు. మంగళవారం హర్మూజ్ జలసంధిలో వాణిజ్య నౌకలపై టెహ్రాన్ దాడులు చేసింది. దీనికి ప్రతిస్పందనగా యూఎస్ దళాలు ఇరాన్‌పై దాడులు చేశాయి. 80కిపైగా ప్రాంతాలను టార్గెట్ చేసినట్లు యూఎస్ సెంట్రల్ కమాండ్ ప్రకటించింది. ముఖ్యంగా ఇరాన్ వైమానికి రక్షణ వ్యవస్థలు, కమాండ్ అండ్ కంట్రోల్ నెట్‌వర్క్‌లు, తీరప్రాంత రాడార్ వ్యవస్థలు, యాంటీ-షిప్ మిస్సైల్ క్యాపబిలిటీస్, వ్యూహాత్మక జలమార్గంలో పనిచేస్తున్న 60కి పైగా ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (ఐఆర్జీసీ)కి చిన్న పడవలను లక్ష్యంగా చేసుకున్నట్లు తెలిపింది. ఈ దాడుల అనంతరం ఇరాన్ పార్లమెంట్ స్పీకర్ మొహమ్మద్ బాగెర్ గాలిబాఫ్ అమెరికాపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. అమెరికా ద్వైపాక్షిక ఒప్పందాలను అనేక సార్లు ఉల్లంఘించిందని ఆరోపించారు. పశ్చిమాసియా శాంతి స్థాపన కోసం కుదిరిన 14 అంశాల అవగాహన ఒప్పందాన్ని యూఎస్ ఉల్లంఘించిందని పేర్కొన్నారు. అగ్రరాజ్యం తీవ్రమైన సైనిక, ఆర్థిక ఒత్తిళ్లు తెచ్చినా టెహ్రాన్ లొంగదని స్పష్టం చేశారు.

## తాడిచెర్ల-2 కేటాయింపులపై తప్పుడు ప్రకటన

మొదటిపేజీ తరువాయి..

మాట్లాడుతూ.. 2013 సెప్టెంబర్ 16న ఈ కోల్ బ్లాక్‌ను ఆనాటి యూపీఏ ప్రభుత్వం సింగరేణికి కేటాయించిందని గుర్తుచేశారు. ఇప్పుడు కొత్తగా కోల్ బ్లాక్ కేటాయించినట్లు చెప్పడం ఏంటని ప్రశ్నించారు. మైనింగ్ లీజుకు దరఖాస్తు చేస్తే ఇన్నాళ్లు పెండింగ్‌లో పెట్టారని.. ఎమ్ఎమ్‌బీఆర్ యాక్ట్ రాకముందే ఈ బ్లాక్‌ను సింగరేణికి కేటాయించారని తెలిపారు. కేంద్ర మంత్రులను కలిసి చరిత్ర మొత్తం వివరించామని భట్టి అన్నారు. రాష్ట్రం నుంచి కొట్లాడి ఈ మైనింగ్ లీజుకు తెచ్చుకున్నామన్నారు. ట్రైబల్ ఏరియాలో ట్రైబల్స్ లేదా ప్రభుత్వ సంస్థలు మాత్రమే పని చేయాలని.. ప్రైవేట్ కంపెనీలు పని చేయడానికి అవకాశం లేదన్నారు. నిబంధనలకు విరుద్ధంగా సత్తుపల్లి బ్లాక్ 3, కోయగూడెం బ్లాక్3కు టెండర్ వేశారని అన్నారు. బీఆర్ఎస్ బినామీలు ఆక్షన్‌లో పాల్గొని వాటిని దక్కించుకున్నారన్నారు. ఇన్నాళ్లు సింగరేణికి తాడిచర్ల కోల్ బ్లాక్ లీజుకు ఇవ్వకపోవడం వల్ల వేల కోట్ల నష్టం జరిగిందని చెప్పుకొచ్చారు. గోదావరి పరిసరాల్లోని కోల్ బ్లాక్స్ అన్నింటినీ సింగరేణికి కేటాయించాలని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క డిమాండ్ చేశారు. తాడిచెర్ల-2 బ్లాక్‌కు సంబంధించిన అసలు చరిత్రను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మీడియా ముందుంచారు. 2021 లోనే తాము మైనింగ్ లీజుకు సిద్ధమయ్యామని చెప్తూ సింగరేణి యాజమాన్యం కేంద్రానికి దరఖాస్తు చేసుకుందన్నారు. కానీ, ఆ మైనింగ్ లీజుకు ఆమోదం ఇవ్వకుండా కేంద్ర ప్రభుత్వం నాన్చుతూ ఇప్పటి వరకు ÷ళ్లను పెండింగ్‌లో పెట్టిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ కంపెనీకి లీజు ఇవ్వకుండా ఇలా ఆపడం సరికాదని తానే స్వయంగా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కలిసి కేంద్రంపై ఒత్తిడి తెచ్చామన్నారు. 2024 మార్చి లో అప్పటి కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషిని కలిసి, ఈ బ్లాక్‌కు సంబంధించిన పూర్వపరాలన్నింటినీ వివరించామని తెలిపారు. ఆ తర్వాత స్వయంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీని కలిసి సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా వినతి పత్రం కూడా సమర్పించారని గుర్తుచేశారు. ఈ మైనింగ్ లీజు ఇవ్వకపోతే సింగరేణి సంస్థ తీవ్రంగా నష్టపోతుందనే వాస్తవాన్ని కేంద్రం ముందు ఉంచి, రాష్ట్ర ప్రభుత్వం ఎంతో పోరాడి ఆ అనుమతులు తెచ్చుకుందని స్పష్టం చేశారు. అదంతా దాచేసి, ఎప్పుడో ఉన్నదానికే తామే కేటాయించామని కేంద్రం ప్రచారం చేసుకోవడం సరికాదన్నారు. కేంద్ర ప్రభుత్వ ద్వంద్వ విధానాలను ఎండగడుతూ.. 2022 లో కోయగూడెంలోని బ్లాక్-3 ని కేంద్రం వేలంలో పెట్టి, నిబంధనలకు విరుద్ధంగా ఒక ప్రైవేట్ సంస్థకు కట్టబెట్టిందని భట్టి విక్రమార్క ఆరోపించారు. అలా ప్రైవేట్ వ్యక్తులకు ఇచ్చిన ఆ బ్లాక్.. అప్పటి నుంచి ఇప్పటి వరకు కనీసం ఓపెన్ కూడా కాలేదని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వానికి నిజంగానే సింగరేణి సంస్థకు మేలు చేయాలనే చిత్తశుద్ధి ఉంటే.. చట్టప్రకారం కోయగూడెం బ్లాక్-3 తో పాటు సత్తుపల్లి బ్లాక్-3 గనులను కూడా తక్షణమే సింగరేణికే అప్పగించాలని డిమాండ్ చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం సింగరేణిని కనీసం వేలంలో కూడా పాల్గొననీయ కుండా నష్టం చేసిందని మండిపడ్డారు. ఇప్పటికైనా కేంద్రం తన వైఖరి మార్చుకుని, గోదావరి పరిసర ప్రాంతాల్లో ఉన్న కోల్ బ్లాకులను, అలాగే తెలంగాణలోని అన్ని బొగ్గు గనులను సింగరేణి సంస్థకే కేటాయించాలని కోరారు.



## గోద్రెజ్ ఆధ్వర్యంలో సమీకృత ఆయిల్ పామ్ కాంప్లెక్స్

మొదటిపేజీ తరువాయి..

ఆయిల్ పామ్ సాగు విస్తరణపైన ముఖ్యమంత్రికి నివేదిక అందజేశారు. ఈ నేపథ్యంలో పలు కీలక అంశాలపైన సీఎం చర్చించారు. ఖమ్మం జిల్లాలో రూ.300 కోట్ల పెట్టుబడితో ఏర్పాటవుతున్న ఈ ప్రాజెక్ట్ ద్వారా 700 మందికి పైగా ఉపాధి లభించనుంది.

ఆయిల్ పామ్ ప్రాసెసింగ్, నర్సరీ, ఆర్ అండ్ డీ కేంద్రం, సీడ్ గా÷-డ్గ÷న్ ఏర్పాటు కోసం ఖమ్మం జిల్లా కొణిజర్ల మండలం గుబ్బగుర్తి గ్రామంలో 113.5 ఎకరాల భూమిని గోద్రేజ్ ఆగ్రోవెట్ సంస్థకు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించింది. సీడ్ గా÷-డ్గ÷న్ కోసం అదనంగా 35 నుంచి 40 ఎకరాల భూమిని కేటాయించాలని ప్రభుత్వాన్నిఈ సంస్థ కోరింది. ప్రాసెసింగ్ మిల్ కోసం రోడ్డును విస్తరించాలని ముఖ్యమంత్రిని ఈ సంస్థ ప్రతినిధులు కోరారు. టీజీఐఐసీ ఆధ్వర్యంలో రోడ్డు విస్తరణ చేపట్టాలని సంబంధిత అధికారులను సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు.

## ధాన్యం కొనుగోళ్లలో కేంద్రంపై దుష్ప్రచారం

మొదటిపేజీ తరువాయి..

తెలంగాణ బీజేపీ నేతలు ఢిల్లీలో కలిశారు. ధాన్యం కొనుగోళ్లు, బియ్యం సేకరణ అంశాలపై కేంద్రమంత్రికి బీజేపీ నేతలు విజ్ఞాపనపత్రం అందజేశారు. ఈ సమావేశంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, ఎంపీ రఘునందన్ రావు, ఎమ్మెల్యేలు వెంకట రమణారెడ్డి, పాయల శంకర్, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, తెలంగాణ బీజేపీ కిసాన్ మోర్చా నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడారు. తాము చేపట్టిన రైతుగోస ఉద్యమం తర్వాత ధాన్యం కొనుగోలులో రాష్ట్ర ప్రభుత్వం వేగవంతం చేసిందని కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. రైస్ మిల్లుల్లో మిల్లింగ్ వేగవంతం చేసి ఈఅఎకి బియ్యాన్ని పంపాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందని తెలిపారు. ధాన్యం కొనుగోలు, మిల్లింగ్‌లో సరైన విధంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేయాలని సూచించారు. ఖరీఫ్ 2024-25లో 36 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుకు కేంద్రం అంగీకరిస్తే ఈరోజు వరకు 13 నుంచి 14 శాతం బియ్యం కూడా ఎందుకు పంపలేదని ప్రశ్నించారు. 2024-26 ఖరీఫ్ సీజన్‌లోని బియ్యం ఇంకా ఈఅఎకి చేరలేదని కిషన్‌రెడ్డి ప్రస్తావించారు. బీఆర్ఎస్ హయాంలో కూడా ఇదేవిధంగా వ్యవహారిం చారని చెప్పుకొచ్చారు. ధాన్యం కొనుగోళ్ల కోసం ఔఅఆఅ ద్వారా రాష్ట్రాలకు కేంద్రం రుణాలు ఇస్తోందని వివరించారు. 2024-26లో రూ.37 వేల కోట్లు రాష్ట్రానికి రుణాలు ఇచ్చామని వెల్లడించారు. 2026-27లో కూడా సుమారు రూ.23 వేల కోట్లు రుణాలు ఇచ్చామని తెలిపారు. ఢిల్లీలో కాంగ్రెస్, బీఆర్ఎస్ కలిసి ధర్నా చేయాలని.. వాస్తవాలు చెబుతామని అన్నారు. కేంద్రం చిత్తశుద్ధితో పనిచేస్తోందని స్పష్టం చేశారు. రైతుల ధాన్యం ఉత్పత్తి స్థాయికి తగ్గట్లుగా మౌలిక వసతులు పెంచాలని డిమాండ్ చేశారు. పేదలకు ఇచ్చే సన్నబియ్యంలో 70 శాతం నిధులను కూడా కేంద్రమే ఇస్తోందని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ రైతాంగం పండించిన పంట సేకరణ విషయంలో 54 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుకు కేంద్ర ప్రభుత్వం అంగీకరించిందని మెదక్ ఎంపీ రఘునందన్ రావు పేర్కొన్నారు. తాము చేపట్టిన రైతు గోస ద్వారా రైతుల ఆందోళనను స్వయంగా చూశామని తెలిపారు. తెలంగాణ రైతులను ఆదుకోవాలని కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషిని కలిసి విజ్ఞప్తి చేశామని అన్నారు. అదనపు ధాన్యం కొనుగోలుకు కేంద్రం అంగీకరించినందకు కేంద్రమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. 2013-14లో అప్పటి యూపీఏ- 2లో కాంగ్రెస్ ప్రభుత్వం 24.32 లక్షల మెట్రిక్ టన్నులనూ మాత్రమే ధాన్యం కొనుగోళ్లు చేసిందని ప్రస్తావించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ హయాంలో కేంద్రప్రభుత్వం 146.33 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ హయాంలో కొన్నదానికంటే 6 రెట్లు ఎక్కువగా మోదీ హయాంలో కొనుగోలు చేశామని ఎంపీ రఘునందన్ రావు తెలిపారు. ధాన్యం కొనుగోళ్లలో కేంద ప్రభుత్వంపై చేస్తున్న దుష్ప్రచారాన్ని ఖండిస్తున్నామని అన్నారు. వరికి రూ.2369 ఓ÷ూఖ చెల్లిస్తున్నామని, కాంగ్రెస్ హయాంలో వరికి రూ.1300 ఓ÷ూఖ ఇచ్చిందని తెలిపారు. వడ్ల కొనుగోలుకు రూ.34891 కోట్లని తెలంగాణలో ధాన్యం కొనుగోలుకు కేంద్రం ఇచ్చిందని చెప్పారు. రాష్ట్ర ప్రజలు, రైతుల పక్షాన తాము నిలబడతామని మాటిచ్చారు. ధాన్యం కొనుగోళ్లను కేంద్రం చేస్తే మర ఆడించి బియ్యం పంపడానికి కూడా రాష్ట్ర ప్రభుత్వానికి ఆరు నెలల సమయం ఎందుకు పడుతోందని ఎంపీ రఘునందన్ రావు ప్రశ్నించారు.

## యువతను ఉగ్రవాదం వైపు మళ్లించేందుకు కుట్ర

మొదటిపేజీ తరువాయి..

ద్వారా ఇస్లామిక్ స్టేట్ ఏర్పాటు కుట్రపై దర్యాప్తు ముమ్మరం చేశారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణతో పాటు 10 రాష్ట్రాలు, ఢిల్లీ కేంద్రపాలిత ప్రాంతంలోని మొత్తం 20 ప్రాంతాల్లో ఏకకాలంలో సోదాలు నిర్వహించారు. ఈ సోదాల్లో పలు డిజిటల్ పరికరాలను స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న పరికరాలను ఫోరెన్సిక్ పరీక్షలకు పంపనున్నట్లు ఎన్ఐఏ అధికారులు తెలిపారు. ఈ కేసులో ఇప్పటివరకు 11 మంది నిందితులు, ఓ బాలుడిని జువెనైల్ నుంచి అదుపులోకి




తీసుకున్నామని అధికారులు వెల్లడించారు. విజయవాడ పోలీసులు మార్చిలో నమోదు చేసిన కేసును మేలో ఎన్ఐఏకు బదిలీ చేసిన విషయం తెలిసిందే. ప్రధాన నిందితుడు రెహ్మాతుల్లా షరీఫ్ మహ్మద్ నివాసంలో గతంలో ఐసీస్, ఏక్యూఐఎస్‌కు సంబంధించిన అభ్యంతరకర ప్రచార సామగ్రి లభ్యమైంది. గతంలో స్వాధీనం చేసుకున్న డిజిటల్ పరికరాల సాంకేతిక విశ్లేషణ ఆధారంగా ఎన్ఐఏ అధికారులు ఇవాళ సోదాలు నిర్వహించారు. అరెస్టైన నిందితులు దేశంలోని యువతను జిహాదీ భావజాలం వైపు మళ్లించే ప్రయత్నాలు చేసినట్లు అధికారుల దర్యాప్తులో వెల్లడైంది. విదేశీ హ్యాండ్లర్లతో ఆన్‌లైన్ ద్వారా సంబంధాలు కొనసాగిస్తూ ఉగ్ర భావజాలాన్ని వ్యాప్తి చేసినట్లు ఎన్ఐఏ అధికారులు గుర్తించారు. దేశాన్ని అస్థిరపరిచి 'ఖలీఫత్' స్థాపనకు కుట్ర పన్నిన వారిని గుర్తించే దిశగా దర్యాప్తు కొనసాగుతోందని ఎన్ఐఏ అధికారులు పేర్కొన్నారు.

## భీమ్‌రెడ్డి రిమాండ్ రిపోర్టులో కీలక అంశాలు


మొదటిపేజీ తరువాయి..

ఉంటుందని అంచనా వేశారు. ప్రస్తుతం ఉంటున్న విల్లా ఎలా కొన్నారనే విషయంపై ఆయన స్పష్టత ఇవ్వలేదని ఏసీబీ అధికారులు తెలిపారు. మెమరీ కార్డులు, డైరీల ద్వారా కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయని అన్నారు. మెమరీ కార్డులోని వివరాల ఆధారంగా ఆస్తుల డాక్యుమెంట్లు సీజ్ చేసినట్లు చెప్పుకొచ్చారు. 'నాకు ఇవ్వాల్సిన వాళ్లు, నేను ఇవ్వాల్సినవి' అంటూ డీఎస్పీ భీమ్‌రెడ్డి తన డైరీలో రాసుకున్నాడని ఏసీబీ అధికారులు తెలిపారు. బినామీలు ఎప్పుడైనా తిరగబడే ప్రమాదం ఉందని ఆయన ముందే ఊహించాడని అన్నారు. అక్రమాస్తులు కూడపెట్టడంలో భీమ్‌రెడ్డి చాలా తెలివిగా వ్యవహరించాడని ఏసీబీ అధికారులు తెలిపారు. ఆస్తులను బినామీ పేర్ల మీద రిజిస్ట్రేన్ చేయించారని అన్నారు. బినామీల దగ్గర నుంచి క్యాన్సిలేషన్ డీడ్‌లను ముందే రాయించుకున్నాడని ఏసీబీ అధికారులు వెల్లడించారు.

## యూరియా లభ్యతను మరింత సరళతరం

మొదటిపేజీ తరువాయి..

సమీపంలోని మీ సేవ కేంద్రాన్ని సందర్శించి, ఆపరేటర్ సహాయంతో యూరియా బుకింగ్ చేసుకోవచ్చు. ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల. శ్రీధర్ బాబు నేతృత్వంలో పనిచేస్తున్న మీసేవ, వ్యవసాయశాఖతో కలిసి ఈ కొత్త చొరవను ప్రారంభిస్తుంది. రైతు తన పట్టాదారు పాస్‌బుక్ నంబర్‌తో సమీపంలోని మీ సేవ కేంద్రాన్ని సందర్శించాలి. మీ సేవ ఆపరేటర్ రైతు వివరాలను సేకరించి, సాగు విస్తీర్ణం మరియు పంట వివరాలను నమోదు చేస్తారు. రైతు ఎంపిక చేసిన ఎరువుల డీలర్ వద్ద అవసరమైన యూరియా పరిమాణాన్ని బుక్ చేస్తారు. రైతు నమోదిత మొబైల్ నంబర్‌కు పంపిన ఓటిపిని ధృవీకరించిన తర్వాత వెంటనే బుకింగ్ ఐడి జారీ చేయబడుతుంది. మీ సేవ ద్వారా పొందిన బుకింగ్ ఐడి



బుకింగ్ చేసిన తేదీని మినహాయించి 48 గంటలపాటు మాత్రమే చెల్లుబాటు అవుతుంది. బుకింగ్ గడువు ముగిసేలోపు రైతులు ఎంపిక చేసిన ఎరువుల డీలర్‌ను సంప్రదించి యూరియాను కొనుగోలు చేయాలి. సబ్సిడీ యూరియా బుకింగ్‌ను అధికారిక ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ లేదా మీ సేవ కేంద్రాల ద్వారానే చేయాలని వ్యవసాయశాఖ సూచిస్తోంది. ఓటిపి అందుకోవడానికి రైతులు తమ పట్టాదారు పాస్ బుక్ తో అనుసంధానమైన మొబైల్ నంబర్ యాక్టివ్‌లో ఉండేలా చూసుకోవాలి. కేవలం పదిరూపాయల నామమాత్రపు సేవా రుసుముతో మీసేవ ద్వారా రైతులు అందరూ ఈ సదుపాయాన్ని వినియోగించుకోవచ్చు. ఏవైనా సందేహాలు లేదా సహాయం కోసం సమీప వ్యవసాయ విస్తరణ అధికారి, మండల వ్యవసాయ అధికారి లేదా సమీప మీసేవ కేంద్రాన్ని సంప్రదించవచ్చు. ఈ సౌకర్యాన్ని రాష్ట్రంలోని రైతులందరూ వినియోగించుకొని, సబ్సిడీ యూరియాను అధికారిక బుకింగ్ విధానం ద్వారా పొందాలని వ్యవసాయశాఖ విజ్ఞప్తి చేస్తోంది.

## ఎస్ఎస్ఆర్ ప్రక్రియను పరిశీలించిన ప్యాక్స్ చైర్మన్ - మందుల రమేష్



**నేరడిగొండ, జూలై 08 (ప్రజా జ్యోతి) :** మండలంలోని కుమారి గ్రామంలో కొనసాగుతున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఎస్ఆర్) ప్రక్రియలో కుమారి ప్యాక్స్ చైర్మన్ మందుల రమేష్ బుధవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక బూత్ స్థాయి అధికారులతో (బిఎల్ఓ) కలిసి ఓటర్ల వివరాల నమోదు ప్రక్రియను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం అర్హులైన ప్రతి ఓటరు తమ వివరాలను సక్రమంగా నమోదు చేసుకునేలా స్థానిక ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మందుల రమేష్ మాట్లాడుతూ... ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో కీలకమైందని, ఓటరు జాబితా పక్కాగా, సక్రమంగా ఉండేందుకు ప్రతి ఒక్కరూ ఈ సవరణ ప్రక్రియలో భాగస్వాములు కావాలని కోరారు. కొత్తగా ఓటు హక్కు పొందేవారు, మార్పులు చేర్పులు ఉన్నవారు అవసరమైన పత్రాలను సమర్పించి వివరాలను నమోదు చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక బి.ఎల్.ఓలు, ప్రముఖ నాయకులు మురళి గౌడ్ మరియు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఫౌండేషన్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న బ్యాగుల పంపిణీ



**జన్నారం, జూలై 8 (ప్రజాజ్యోతి) :** పూర్ణచంద్రరావు(పీ.సీ.ఆర్) ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు బ్యాగుల పంపిణీ కార్యక్రమం కొనసాగుతుంది. అందులో భాగంగా మండలంలోని లింగయ్య పల్లె ప్రాథమిక పాఠశాల అంగన్వాడి విద్యార్థులకు ఫౌండేషన్ వ్యవస్థాపకుడు ముదుగు ప్రవీణ్ ఉచితంగా బ్యాగులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీ.సీ.ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 18 మంది విద్యార్థులకు ఉచితంగా బ్యాగులు పంపిణీ చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొత్తపల్లి వనిత శ్రీనివాస్ ఫౌండేషన్ సభ్యులు నోముల రాజ్ కుమార్, బెదద గోపాల్, స్కూల్ ఉపాధ్యాయులు వామన్ కుమార్, జ్యోతి, సురేఖ తదితరులు పాల్గొన్నారు.

## అరుదైన చికిత్సతో వృద్ధుడికి ప్రాణం పోసిన వైద్యులు

**- మెదడు రక్తస్రావానికి శస్త్రచికిత్స లేకుండానే ఎంబోలైజేషన్‌తో చికిత్స**

**- యశోద ఆసుపత్రి న్యూరో ఫిజీషియన్ డాక్టర్ సాయి సతీష్**




**మంచిర్యాల ప్రతినిధి, జూలై 08, ప్రజా జ్యోతి :** తీవ్ర మెదడు రక్తస్రావంతో కోమాలోకి వెళ్లిన 70 ఏళ్ల వృద్ధుడికి అరుదైన వైద్య చికిత్స అందించి ప్రాణాలు కాపాడినట్లు హైదరాబాద్ యశోద ఆసుపత్రి న్యూరో ఫిజీషియన్ డాక్టర్ సాయి సతీష్ తెలిపారు. బుధవారం పట్టణంలోని ప్రముఖ హోటల్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ మందమర్రి మండలం గద్దెరాగడికి చెందిన కాసువార మల్లేష్ 2025 నవంబర్‌లో తీవ్ర తలనొప్పితో కుప్పకూలగా, మంచిర్యాలలోని మెడిలైఫ్ ఆసుపత్రిలో ప్రాథమిక చికిత్స అనంతరం హైదరాబాద్ యశోద ఆసుపత్రికి తరలించగా, మొదట మెదడులో రక్తస్రావాన్ని నియంత్రించేందుకు అత్యవసర శస్త్రచికిత్స నిర్వహించి ప్రాణాపాయస్థితి నుండి రక్షించగలిగాము, అనంతరం 2026 జనవరిలో మళ్లీ సమస్య తలెత్తడంతో శస్త్రచికిత్స చేయకుండా తొడలోని రక్తనాళం ద్వారా మిడిల్ మెనింజియల్ ఆర్టరీ ఎంబోలైజేషన్ అనే ఆధునిక చికిత్సను విజయవంతంగా నిర్వహించినట్లు తెలిపారు. ఆరు నెలలుగా మల్లేష్ ఆరోగ్యంగా ఉండటంతో ఆయన కుటుంబ సభ్యులు బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వైద్య బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెడిలైఫ్ ఆసుపత్రి వైద్యుడు డాక్టర్ కౌటం కుమారస్వామి, యశోద ఆసుపత్రి మేనేజర్ అంకం మల్లేష్, కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్ సేవలు చిరస్మరణీయం గుర్నూలే నారాయణ




**ఆసిఫాబాద్ జులై 8 ప్రజా జ్యోతి :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి సేవలు చిరస్మరణీయమని వాంకిడి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుర్నూలే నారాయణ అన్నారు. బుధవారం కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా గుర్నూలే నారాయణ మాట్లాడుతూ సంక్షేమ పాలనతో సరికొత్త చరిత్ర సృష్టించిన మహానేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని కొనియాడారు. ఆరోగ్యశ్రీ వంటి సంక్షేమ పథకాల ద్వారా పేదలకు నాణ్యమైన వైద్య సేవలు అందించి, ప్రజా సంక్షేమానికి విశేష కృషి చేశారని తెలిపారు. పేదల కోసం జీవితాంతం అంకితభావంతో పనిచేసిన నాయకుడిగా ఆయన ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వాంకిడి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మండోకర్ అనిల్, మండల ప్రచార కార్యదర్శి లింగమూర్తి, కాంగ్రెస్ నాయకులు చునర్కర్ శివాజీ, డా. చంద్రశేఖర్, సరండీ మాజీ సర్పంచ్ దుర్గం బాబురావు, ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిరుద్యోగులకు, చిరు వ్యాపారులకు తోపుడు బండ్లు పంపిణీ

**చేసిన నిర్మల్ ఉమ్మడి మండల పరిషత్ మాజీ అధ్యక్షులు వి.సత్యనారాయణ గౌడ్**



**నిర్మల్, సోన్, జూలై 08 (ప్రజా జ్యోతి) :** జాతీయ గుడ్డు సమన్వయ కమిటీ వారి సౌజన్యంతో నిర్మల్ పట్టణంలోని వశిష్ట విద్యా సంస్థలు అభిరాం ఫ్యూయల్స్ సహకారంతో సోన్ మండలం కడ్తాల్ అభిరామ్ పెట్రోల్ బంక్ ఆవరణలో బుధవారం నిరుద్యోగులకు, చిరు వ్యాపారులకు 20 మందికి తోపుడు బండ్లను, సిలిండర్ ఇతర సామాగ్రిని నిర్మల్ ఉమ్మడి మండల పరిషత్ మాజీ అధ్యక్షుడు వి.సత్యనారాయణ గౌడ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉచితంగా పంపిణీ చేసిన ఈ తోపుడు బండ్లను సద్వినియోగం చేసుకోవాలని, వ్యాపారాన్ని వృద్ధి చేసుకోవాలని సూచించారు. పోషకాహారాన్ని అందించే గుడ్డు యొక్క ప్రాముఖ్యతను ప్రజల్లో ప్రచారం చేయాలన్నారు. సంస్థ అందిస్తున్న సహకారాన్ని వివరించాలని సూచించారు. భారతదేశంలోని పౌల్ట్రీ రైతులు నిరుద్యోగులకు సహాయం చేయడానికి స్థాపించిన జాతీయ గుడ్డు సమన్వయ కమిటీ అని పేర్కొన్నారు. ఈ సంస్థలో దేశవ్యాప్తంగా 35 వేల మంది సభ్యులు కలిగిన సంస్థ అని తెలిపారు. పౌల్ట్రీ వ్యాపార అభివృద్ధికి కృషి చేస్తున్న సంస్థ అన్నారు. ఎన్.ఈ. సి. సి సంస్థ సామాజిక బాధ్యతగా నిరుద్యోగులకు ఈ రకమైన సహాయ సహకారాలు అందిస్తుందని సంస్థ గొప్పతనాన్ని వివరించారు. తోపుడు బండ్లు తీసుకున్న లబ్ధిదారులు తమ జీవనోపాధికి ఉపయోగపడుతున్న సంస్థకు, వశిష్ట విద్యాసంస్థలకు , వి .సత్యనారాయణ గౌడ్ కి కృతజ్ఞతలు తెలుపుతూ ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మంజులాపూర్ వైస్ చైర్మన్ బర్మ గంగాదాసు కొండాపూర్, రత్నాపూర్ కాండ్లీ మాజీ సర్పంచులు నవత్ గంగాధర్, ఫీచర్ శ్రీనివాస్ గౌడ్, మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్, నాయకులు రమణ గౌడ్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు అండగా సీఎం సహాయనిధి - ఆడే గజేందర్



**రూ! 5,69 500 లక్షల సీఎం ఆర్ ఎఫ్ చెక్కుల పంపిణీ**

**నేరడిగొండ, జూలై 08(ప్రజాజ్యోతి) :** పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆడే గజేందర్ అన్నారు. బుధవారం నేరేడిగొండ మండల కేంద్రంలోని ఆయన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమంలో లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన ఆర్థిక సహాయం చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆడే గజేందర్ మాట్లాడుతూ, ఆరోగ్య సమస్యలతో బాధపడుతూ ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న పేద కుటుం బాలను ఆదుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుంటుందని స్పష్టం చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా చూస్తామని ఆయన హామీ ఇచ్చారు. ప్రజా ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లడంలో తాము నిరంతరం శ్రమిస్తామని తెలిపారు. 12 మంది లబ్ధిదారులకు ఆర్థిక సాయం ఈ కార్యక్రమంలో మొత్తం 12 మంది లబ్ధిదారులకు రూ. 5,69,500 విలువైన చెక్కులను ఆడే గజేందర్ అందజేశారు. మంజూరైన మొత్తం (రూ.) ఫాతిమా బేగం 1,20,000 జగదీష్ 80,000, శంకర్ బండారి 60,000, రాహుల్ 60,000, ఆర్మూర్ దీపక్ 45,000, నారాయణ ఆడెపు 42,500 గిమ్మేకర్ శ్రీనివాస్ 40,000,అంగ అరుణ్ 37,500, కోదాటి స్వర్ణలత 36,000, సమ్రీన్ తబస్సుం 20,500, కటారే ధనరాజ్ 18,000, రవి తేజ 10,000, కష్టకాలంలో తమకు ఆర్థిక సాయం అందించి ఆదుకున్నందుకు లబ్ధిదారులు కాంగ్రెస్ ప్రభుత్వానికి, ప్రత్యేక చొరవ తీసుకున్న నియోజకవర్గ ఇంచార్జ్ ఆడే గజేందర్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మండలంలో ఆకస్మికంగా పర్యటించిన కలెక్టర్







## విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధన అందించాలి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**జన్నారం,జూలై8(ప్రజాజ్యోతి) :** ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధన అందించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని జన్నారం మండలం అక్కపల్లిగూడ మండల పరిషత్ ఆంగ్ల మాధ్యమ ప్రాథమిక పాఠశాలను జన్నారం మండల తహసిల్దార్ బక్కయ్య, మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఉమర్ షరీఫ్ లతో కలిసి సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న బోధనా తీరు, రిజిస్టర్లు, వంటశాల, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు సకల సౌకర్యాలు కల్పించి నాణ్యమైన విద్య అందించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పౌష్టిక ఆహారం అందించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. పొనకల్ గ్రామంలోని భవిత వనరుల కేంద్రం, మండల పరిషత్ ఆంగ్ల మాధ్యమ ప్రాథమిక పాఠశాలను సందర్శించి విద్యార్థుల సంఖ్య పెంపొందించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి కొనసాగుతున్న అదనపు గదులు, మూత్రశాలలు, భోజనశాల నిర్మాణ పనులను పరిశీలించి పనులు వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశాలను సందర్శించి వంటశాల, ప్రహరీ గోడ నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. కవ్వాల్ గ్రామంలో ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలను సందర్శించి తరగతి గదులు, పరిసరాలు పరిశీలించి విద్యార్థుల సంఖ్య పెంపొందించేలా కృషి చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి ఓ.పి. రిజిస్టర్, వార్డులు, మందుల నిల్వలు, పరిసరాలు పరిశీలించి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న గర్భిణీలు, ప్రజల వివరాలు అడిగి తెలుసుకున్నారు. వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని, ప్రజలకు అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించాలని తెలిపారు. తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి భూభారతి, ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ నిర్వహణ, ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలుపై సమీక్షించారు. భూభారతి రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ నెల 24వ తేదీ లోగా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ వేగవంతం చేసి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో లబ్ధిదారులకు మంజూరైన ఇండ్లు నిర్మాణం త్వరగా పూర్తిచేసే విధంగా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జాజాల శ్రీనివాస్,కేజీబీవీ ఎస్.ఓ శ్రీవాణి, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ సదస్సుకు ఎంపికైన డిపిఆర్ఓ సంపత్ కుమార్‌కు ఘన సన్మానం

**- టీయూడబ్ల్యూజే (ఐజేయు) ఆధ్వర్యంలో శాలువాతో సత్కారం - సేవలు అభినందనీయమని అబ్దుల్ రహమాన్ ప్రశంస**



**ఆసిఫాబాద్, జూలై 8 ప్రజా జ్యోతి :** కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సమాచార, పౌర సంబంధాల అధికారి (డిపిఆర్ఓ) సంపత్ కుమార్ జర్నలిస్టులకు అందిస్తున్న సేవలు ఎంతో అభినందనీయమని టీయూడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ రహమాన్ కొనియాడారు. ఇటీవల కేంద్ర ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో దేశ రాజధాని ఢిల్లీలో నిర్వహించిన జాతీయ సదస్సుకు ఆసిఫాబాద్ జిల్లా నుంచి డిపిఆర్ఓ సంపత్ కుమార్ ఎంపికై హాజరైన సందర్భంగా బుధవారం జిల్లా కేంద్రంలోని డిపిఆర్ఓ కార్యాలయంలో టీయూడబ్ల్యూజే (ఐజేయు) ఆధ్వర్యంలో ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అబ్దుల్ రహమాన్ మాట్లాడుతూ, మారుమూల వెనుకబడిన జిల్లా నుంచి కేంద్ర ఎన్నికల సంఘం జాతీయ సదస్సుకు సంపత్ కుమార్ ఎంపిక కావడం జిల్లాకే గర్వకారణమని అన్నారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం డిపిఆర్ఓ నిరంతరం కృషి చేస్తున్నారని, అర్హులైన జర్నలిస్టులకు న్యాయం జరిగేలా చొరవ చూపుతున్నారని ప్రశంసించారు. ప్రభుత్వం, పాలకులు, జర్నలిస్టుల మధ్య వారధిగా వ్యవహరిస్తూ సమాచారాన్ని వేగంగా చేరవేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సభ్యుడు ప్రకాష్ గౌడ్, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఎస్. వేణుగోపాల్, టీయూడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా ఉపాధ్యక్షుడు కృష్ణంరాజు, జిల్లా సంయుక్త కార్యదర్శి దేవునూరి రమేష్, ప్రెస్ క్లబ్ కోశాధికారి శ్రీధర్, జిల్లా నాయకులు నగరారే తారు, సురేష్ చారి, రాధాకృష్ణ చారి, రాజు, జానకిరామ్, నితీష్, మోహన్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# గుండి వంతెన నిర్మాణం పూర్తి చేయకపోతే కలెక్టర్ కార్యాలయం ముట్టడిస్తాం : డీవైఎఫ్ఐ హెచ్చరిక



**ఆసిఫాబాద్, జూలై 8 ప్రజా జ్యోతి :** కుమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కేంద్రానికి సమీపంలోని గుండి గ్రామం వద్ద వాగుపై నిర్మిస్తున్న హై లెవల్ వంతెన పనులను తక్షణమే పూర్తి చేయాలని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గొడిసెల కార్తీక్ డిమాండ్ చేశారు. బుధవారం గుండి వంతెనను పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ 2007లో నాబార్డ్ నిధులతో ప్రారంభమైన ఈ వంతెన నిర్మాణం 2010లో పూర్తికావాల్సి ఉన్నప్పటికీ, 2026 నాటికీ అసంపూర్తిగా ఉండటం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. మొదట రూ.8.50 కోట్లతో అంచనా వేసిన వ్యయం, పనుల జాప్యం కారణంగా రూ.14.40 కోట్లకు పెరిగిందని, ఇప్పటివరకు కేవలం 11 పిల్లర్లు మాత్రమే నిర్మించారని తెలిపారు. ఈ ఆలస్యం వల్ల ప్రజాధనం వృథా అవుతోందని విమర్శించారు. గుండి వాగుపై శాశ్వత వంతెన లేకపోవడంతో సుమారు 15 గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వర్షాకాలంలో గ్రామాలకు రాకపోకలు పూర్తిగా నిలిచిపోతున్నాయని చెప్పారు. అత్యవసర వైద్య సేవలు, విద్యార్థుల ప్రయాణాలు, నిత్యావసర అవసరాలన్నీ తీవ్రంగా ప్రభావితమవుతున్నాయని పేర్కొన్నారు. ప్రజలు నాటు పడవలు, థర్మాకోల్ తెప్పలపై ప్రాణాలను పణంగా పెట్టి వాగు దాటాల్సిన పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. గత రెండు దశాబ్దాలుగా ప్రజాప్రతినిధులు, అధికారులు వంతెన నిర్మాణంపై హామీలు ఇస్తున్నప్పటికీ అవి అమలుకు నోచుకోలేదని కార్తీక్ ఆరోపించారు. ఇకనైనా వంతెన నిర్మాణాన్ని వేగవంతంగా పూర్తి చేయాలని, లేకపోతే 15 గ్రామాల ప్రజలను సమీకరించి కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ప్రజల సమస్యలను నిర్లక్ష్యం చేసే ప్రజాప్రతినిధులకు రాజకీయంగా తగిన గుణపాఠం చెబుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గెడం టికానంద్, ఉపాధ్యక్షుడు దుర్గం నిఖిల్, జిల్లా సహాయ కార్యదర్శి దుర్గం రాజ్‌కుమార్, గ్రామ నాయకులు రాహుల్, శంకర్, దిలీప్, సావిత్రి, సోనీ, హారిక, సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల విద్యార్థులకు స్టీల్ ప్లేట్స్ అందజేసిన 2004-2005టెన్త్ బ్యాచ్ బృందం



**సోన్, జూలై 08(ప్రజా జ్యోతి) :** మండలంలోని కడ్తాల్ జడ్పీ పాఠశాలకు గ్రామానికి చెందిన 2004-2005. టెన్త్ బ్యాచ్ బృందం సభ్యులు 200 స్టీల్ ప్లేట్స్ కొని పాఠశాలకు విరాళంగా అందించారు. అందుకు పాఠశాల విద్యార్థులు టెన్త్ బ్యాచ్ బృందానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు. సభ్యులు బర్మ శ్రీకాంత్, సతీష్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## జీవకోటి మనుగడకు మొక్కలు ప్రాణాధారం

**- ఎంపీ ఓ సొల్మన్ రాజ్**



**లోకేశ్వరం జులై 8 (ప్రజా జ్యోతి) :** మొక్కలు మానవ మనుగడతో పాటు ప్రతి జీవరాశికి ఎంతో అవసరం అని లోకేశ్వరం ఎంపీ ఓ సోలమన్ రాజ్ అన్నారు బుధవారం రోజున మండలంలోని కనకాపూర్ అబ్దుల్లాపూర్ జోహార్పూర్ గ్రామాలలో మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని ఆయన సర్పంచ్ దడిగ జయలలిత భోజన్న సెక్రెటరీ కృష్ణవేణి తో కలిసి మొక్కలు పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కల పట్ల నిర్లక్ష్యం వహించకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు వృక్షో రక్షిత రక్షత వాటిని మనం కాపాడితే మొక్కలు మనల్ని కాపాడతాయని ప్రాణవాయువు( ఆక్సిజన్) అందిస్తాయని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో కనకాపూర్ సెక్రెటరీ సుధాకర్ ఉపసర్పంచ్ సాయినాథ్ కారోబారి సతీష్ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## దుబాయ్‌లో మృతి చెందిన మండల వాసి

**గల్ఫ్ అసోసియేషన్ చొరవతో స్వదేశానికి మృతదేహం**



**జన్నారం, జూలై 8 (ప్రజా జ్యోతి) :** జన్నారం మండలంలోని రేండ్లగూడ గ్రామానికి చెందిన మంత్రి మహేష్ అనారోగ్యంతో దుబాయిలో మరణించాడు. మృతుడి కుటుంబ సభ్యులు ధర్మారం గల్ఫ్ అసోసియేషన్ వ్యవస్థాపకుడు మగ్గిడి తిరుపతిని సంప్రదించగా మృతుడు మహేష్ పనిచేస్తున్న దుబాయ్‌లోని కంపెనీ యాజమాన్యంతో మాట్లాడి దుబాయ్‌లోని ఇండియన్ కౌన్సిలేట్ మరియు దుబాయ్ పోలీస్ అధికారులతో మాట్లాడి మంత్రి విజయ్ సహకారంతో ఆయన మృతదేహాన్ని ఇండియా కి తీసుకవచ్చారు. హైదరాబాద్ ఎయిర్పోర్ట్ నుండి రేలా కూడా గ్రామానికి తీసుకురావడానికి తెలంగాణ ప్రభుత్వం ఎన్నారై సెల్ కమిటీ వైస్ చైర్మన్ మంద భీమ్ రెడ్డి ని సంప్రదించగా ఉచిత అంబులెన్స్ ను ఏర్పాటు చేసినట్లు మగ్గిడి తిరుపతి తెలిపారు. ఈ సందర్భంగా మగ్గిడి తిరుపతి మాట్లాడుతూ గల్ఫ్ కార్మికుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలబడి వెంటనే మృతుడే కుటుంబానికి 10 లక్షల ఎక్స్గ్రేషియా ప్రకటించాలని డిమాండ్ చేశారు.

## బహిరంగ పోస్టర్ల ఆవిష్కరణ



**జన్నారం, జూలై 8 (ప్రజాజ్యోతి) :** గ్రామీణ పేదల సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 27న ఉట్నూర్‌లో నిర్వహించే భారీ బహిరంగ సభకు సంబంధించిన పోస్టర్లను బుధవారం గ్రామీణ పేదల సంఘం మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు దారింగుల ఎల్లయ్య ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 27న ఉట్నూర్‌లో నిర్వహించే భారీ బహిరంగ సభకు పెద్ద ఎత్తున హాజరై సభను విజయవంతం చేయాలని కోరారు. పేదల సమస్యల పరిష్కారానికే గ్రామీణ పేదల సంఘం పని చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి వేముల నరసయ్య, కార్యదర్శి రాజమౌళి, జన్నారం పట్టణ కార్యదర్శి నాగరాజు, మండల మహిళా సభ్యురాలు సంధ్యారాణి,నాయకులు మల్లేష్ గౌడ్, మల్లేష్, మున్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## పెగడపల్లిలో ఉచిత వైద్య శిబిరం

**- 35 మందికి వైద్య పరీక్షలు ఉచిత మందుల పంపిణీ**




**జైపూర్, జూలై 8 (ప్రజాజ్యోతి) :** సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ ఆధ్వర్యంలో జైపూర్ మండలంలోని పెగడపల్లి గ్రామ పంచాయతీ భవనంలో బుధవారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ప్లాంట్ ప్రభావిత గ్రామాల ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించాలనే ఉద్దేశంతో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు ఎస్టీపీపీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సిహెచ్ చిరంజీవి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్లాంట్ ప్రభావిత గ్రామాల్లో ప్రజల ఆరోగ్య పరిస్థితులను ఎప్పటికప్పుడు తెలుసుకుని, వ్యాధులను ముందస్తుగా గుర్తించి నివారణ చర్యలు చేపట్టేందుకు వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. గ్రామ ప్రజలందరూ ఇటువంటి ఉచిత వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ మేరకు వైద్యాధికారి డాక్టర్ కె. పవన్ మాట్లాడుతూ ఈ శిబిరంలో 35 మంది గ్రామస్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేసినట్లు తెలిపారు.

# వనపర్తిలో రూ.14.25 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం

- మంత్రి పొంగులేటి చేతుల మీదుగా పలు అభివృద్ధి పనుల శంకుస్థాపనలు

వనపర్తి, జూలై 8 (ప్రజాజ్యోతి):
వనపర్తి పట్టణంలో రూ.14.25 కోట్ల విలువైన పలు అభివృద్ధి పనులకు రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి బుధవారం శంకుస్థాపన చేశారు. సహచర మంత్రులు



జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి, స్థానిక ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ కే. శివసేనారెడ్డితో కలిసి ఆయన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మొదటగా శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయ పరిధిలో రూ.2 కోట్ల వ్యయంతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఆలయ అభివృద్ధితో భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించనున్నట్లు తెలిపారు. ఆలయానికి చేరుకున్న మంత్రులకు అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో రూ.10 కోట్లతో చేపట్టనున్న రాజాగారి బంగ్లా పునరుద్ధరణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ పునరుద్ధరణ ద్వారా చారిత్రక భవనానికి పూర్వ వైభవం తీసుకురావడంతో పాటు ప్రజలకు ఉపయోగపడే విధంగా అభివృద్ధి చేయనున్నట్లు పేర్కొన్నారు. తదనంతరం రేవల్లి మండల సముదాయ భవన నిర్మాణానికి రూ.2.25 కోట్లతో చేపట్టనున్న పనులకు కూడా మంత్రి శంకుస్థాపన చేశారు. జిల్లా పర్యటనకు విచ్చేసిన మంత్రులకు అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) ఎన్. ఖీమ్యా నాయక్, జిల్లా ఎస్పీ డి. సునీతారెడ్డి, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) టి. వినోద్‌కుమార్, ఆర్డీవో సుబ్రహ్మణ్యం పుష్పగుచ్ఛాలు అందించి స్వాగతం పలికారు. కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ మాధవి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోవర్ధన్ సాగర్, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, వివిధ శాఖల అధికారులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# పేదల ఆత్మగౌరవానికి ప్రతీకగా ఇందిరమ్మ ఇండ్లు:మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

ధరూర్ జూలై 08(ప్రజా జ్యోతి ప్రతినిధి):
పేదల ఆత్మగౌరవానికి ప్రతీకగా ఇందిరమ్మ ఇళ్లు నిలుస్తాయని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ,సమాచార–పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం సంక్షేమ పథకాలను అర్హులందరికీ అమలు చేస్తోందని పేర్కొన్నారు.బుధవారం ధరూర్ మండలం ర్యాలంపాడు పునరావాస గ్రామంలో నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమంలో రాష్ట్ర పశుసంవర్ధక,క్రీడల శాఖల మంత్రి వాకిటి శ్రీహరితో కలిసి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.గ్రామానికి చేరుకున్న మంత్రులకు గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి,జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్,ఇతర ప్రజాప్రతినిధులు,అధికారులు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల శిలాఫలకాన్ని ఆవిష్కరించిన మంత్రులు పలువురు లబ్ధిదారుల ఇళ్లను ప్రారంభించారు.గ్రామంలో మొత్తం 26 మంది లబ్ధిదారులు గృహప్రవేశాలు చేసుకోగా,మంత్రులు,ఎమ్మెల్యే సరోజ,గోవిందమ్మ, విశాలాక్షి,జయమ్మ ఇళ్లను ప్రారంభించి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. లబ్ధిదారులకు గృహప్రవేశ కానుకలను అందజేశారు.అనంతరం ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన బహిరంగ సభలో మంత్రి పొంగులేటి మాట్లాడుతూ,ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు పూర్తయ్యాయని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలతో పాటు కొత్త సంక్షేమ కార్యక్రమాలను కూడా అమలు చేస్తున్నట్లు తెలిపారు.తొలి విడతలో రాష్ట్రవ్యాప్తంగా నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టామని,రెండో విడతలో అర్హులైన ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందిస్తామని చెప్పారు.మూడో,నాలుగో విడతల్లో కూడా అర్హులందరికీ ఇళ్ల మంజూరు కొనసాగుతుందని స్పష్టం చేశారు.ఇటీవల కొనుగోలు కేంద్రాల్లో తడిసిన ధాన్యాన్ని కూడా ప్రభుత్వం కొనుగోలు చేసి,రైతుల ఖాతాల్లో వారం రోజుల్లోనే నగదు జమ చేసినట్లు మంత్రి తెలిపారు.గద్వాల నియోజకవర్గంలోని వివిధ మండలాల్లో కొత్త తహసీల్దార్ కార్యాలయ భవనాల నిర్మాణానికి ఈ సందర్భంగా ఆమోదం ప్రకటించారు. రాష్ట్ర పశుసంవర్ధక,క్రీడల శాఖల మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ,ముంపు గ్రామాల ప్రజల త్యాగం వెలకట్టలేనిదని కొనియాడారు.పునరావాస కేంద్రాల్లో నిర్వాసితులకు అన్ని మౌలిక సౌకర్యాలు కల్పిస్తున్నామని తెలిపారు.పార్టీలకు అతీతంగా అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసి,గుడిసెలు,పెంకుటిళ్లలో నివసిస్తున్న వారికి కూడా పక్కా గృహాలు నిర్మించుకునే అవకాశం కల్పిస్తున్నామని పేర్కొన్నారు.గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ,ర్యాలంపాడు రిజర్వాయర్ నిర్మాణంతో 1.80 లక్షల ఎకరాలకు సాగునీరు అందడం నిర్వాసిత గ్రామాల ప్రజల త్యాగ ఫలితమేనన్నారు.ర్యాలంపాడు పునరావాస గ్రామానికి 236 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయించామని,పునరావాస గ్రామాల్లోని ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు.రాష్ట్ర గొర్రెలు,మేకల అభివృద్ధి కార్పొరేషన్ చైర్‌పర్సన్ సరిత మాట్లాడుతూ,పేదల సొంతింటి కలను సాకారం చేయడానికి ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టిందన్నారు.జిల్లాలోని అన్ని పునరావాస గ్రామాలకు ఈ పథకం విస్తరించనున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో గ్రామానికి చెందిన మాజీ వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి గ్రామ సమస్యలపై వినతిపత్రాన్ని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి అందజేశారు.అనంతరం లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు పంపిణీ చేయడంతో పాటు 62 స్వయం సహాయక సంఘాలకు రూ.5.74 కోట్ల విలువైన ఇందిర మహిళా శక్తి బ్యాంకు లింకేజీ రుణాల చెక్కును అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్,ఎస్పీ శ్రీనివాసరావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నీలి శ్రీనివాసులు,డీసీసీ అధ్యక్షుడు రాజీవ్ రెడ్డి,గద్వాల మార్కెట్ యార్డు చైర్మన్ హనుమంతు,గద్వాల మున్సిపల్ చైర్‌పర్సన్ తుమ్మల జయలక్ష్మి ,గ్రామ సర్పంచ్ వెంకటరామిరెడ్డి, అదనపు కలెక్టర్లు మధుమోహన్, నర్సింగరావు,ఆర్డీవో శ్రీనివాసరావు,ట్రైనీ డిప్యూటీ కలెక్టర్లు మనోజ్ కుమార్ రెడ్డి,రాజ్ కుమార్,ప్రజాప్రతినిధులు,అధికారులు,గ్రామస్తులు పాల్గొన్నారు.





# ఎస్ఐఆర్ ప్రక్రియలో బిఎల్ఓలకు యువకులు సహకరించాలి

-ఎస్ఐఆర్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలి
-నారాయణపేట జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు రాజేందర్ గౌడ్

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, జులై 08 (ప్రజా జ్యోతి):
ప్రతి ఒక్క గ్రామంలో చదువుకున్న యువకులు బిఎల్ఓలకు సహకరించి ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు పారదర్శకంగా, కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా నారాయణపేట జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు కలాల్ రాజేందర్ గౌడ్ మాట్లాడుతూ గ్రామాలలో కొనసాగుతున్న ఎస్ఐఆర్ కార్యక్రమం పై ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పిస్తూ అర్హులైన ప్రతి ఓటరు వివరాలు జాబితాలో నమోదు అయ్యేలా ఎవరు కూడా ఇట్టి ప్రక్రియలో ఎలాంటి అపోహలకు తావివ్వకుండా గ్రామాల సర్పంచులు మంత్రి వాకిటి శ్రీహరి చెప్పిన విధంగా ఓటరు జాబితా సవరణ ప్రక్రియను నిష్పక్షపాతంగా, పారదర్శకంగా నిర్వహిస్తామని, అర్హులైన ప్రతి ఒక్కరి పేరు జాబితాలో ఉండేలా ప్రజలు ఇంటింటికి ప్రజాస్వామ్యానికి పునాదని ఆయన పేర్కొన్నారు. భారత ఎన్నికల సంఘం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ఎస్ఐఆర్ ప్రక్రియలో ఎవరిదైనా ఓటు కోల్పోయిన అది సర్పంచులది, బిఎల్ఓలదే బాధ్యత కాబట్టి ప్రతి ఒక్క సర్పంచ్,బిఎల్ఓలు ప్రతి అర్హత కలిగిన ఓటరు తన పేరు ఓటరు జాబితాలో సక్రమంగా నమోదైన ఉందో లేదో పరిశీలించుకోవడంతో పాటు అవసరమైన సవరణలు చేసుకునేలా ప్రజలకు అవగాహన కలిగిస్తూ ఓటు హక్కును పరిరక్షించుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని,ఎస్ఐఆర్ ప్రక్రియన నిర్లక్ష్యం చేయకుండా






నిష్పాక్షికంగా,నిర్ణీత గడువులో పూర్తి చేయాలని నారాయణపేట జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు కలాల్ రాజేందర్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఈడ్గి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. బుధవారం రాష్ట్ర పశుసంవర్ధక మత్స్య క్రీడల యువజన శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి ఆదేశాల మేరకు నారాయణపేట జిల్లా మఖ్తల్ మండలం మాద్వార్,లింగంపల్లి గ్రామాలలో భారత ఎన్నికల సంఘం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ఎస్ఐఆర్ ప్రక్రియను నారాయణపేట జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు కలాల్ రాజేందర్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఈడ్గి శ్రీనివాస్ గౌడ్ సర్పంచులతో వచ్చే బిఎల్ఓలకు మీ యొక్క కుటుంబ వివరాలు తెలుపుతూ ఈ ప్రక్రియ ద్వారా ఏ ఒక్క ఓటర్ కూడా తమ యొక్క ఓటును కోల్పోకుండా జాగ్రత్త వహిస్తూ ఎస్ఐఆర్ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేసేందుకు ప్రజలు ముఖ్యంగా గ్రామంలో చదువుకున్న యువకులు బిఎల్ఓలకు సహకరించాలన్నారు. ఓటరు జాబితా సవరణ ప్రజాస్వామ్య వ్యవస్థలో అత్యంత కీలకమైన ప్రక్రియ కావున గ్రామ గ్రామంలో ఉన్నటువంటి చదువుకున్న యువకులు తెలియని వారికి ఎస్ ఐ ఆర్ ప్రక్రియపై అవగాహన కల్పిస్తూ ప్రతి ఒక్కరు కూడా ఓటరు వివరాలు నమోదు చేసుకునే విధంగా వివరించాలన్నారు. ఓటు హక్కు ప్రతి ఒక్కరు చురుకుగా పాల్గొని తమ ఓటరు వివరాలను పరిశీలించుకుని నమోదు చేసుకునే విధంగా తెలియని వారికి గ్రామంలో చాటింపు వేయించి ఇట్టి ప్రక్రియను పూర్తిస్థాయిలో విజయవంతం చేసేందుకు సర్పంచులు చర్యలు చేపట్టాలని మఖ్తల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈడ్గి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో లింగంపల్లి సర్పంచ్ వెంకట్రాములు గౌడ్,మాద్వార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజేశ్వరరావు, శంకర్, నరసింహులు చారి, బాలు, పంచాయతీ సెక్రెటరీ రాజేశ్వరి, వెంకటయ్య బి ఎల్ ఓ లు గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# గుడిసెల్లో పేదలందరికీ శాశ్వత గృహమే లక్ష్యం

- వనపర్తికి రెండో విడతలో 2,000 ఇందిరమ్మ ఇళ్లు: మంత్రి పొంగులేటి
- ప్రెస్ క్లబ్, సబ్‌రిజిస్ట్రార్ భవనానికి గ్రీన్ సిగ్నల్

వనపర్తి ప్రతినిధి, జూలై 8 (ప్రజాజ్యోతి):
గుడిసెల్లో నివసిస్తున్న ప్రతి నిరుపేద కుటుంబానికి శాశ్వత గృహం కల్పించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి విడతల వారీగా ఇళ్లు మంజూరు చేసి గృహరహితులు లేని తెలంగాణగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. బుధవారం వనపర్తిలో రాష్ట్ర మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరితో కలిసి అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన అనంతరం కలెక్టరేట్‌లో ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ రాష్ట్రంలో మొదటి విడతలో 4.5 లక్షలు, రెండో విడతలో 3.5 లక్షలు కలిపి మొత్తం 8 లక్షల ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తున్నామని తెలిపారు. లబ్ధిదారుల ఖాతాల్లో నేరుగా నిధులు జమ అయ్యేలా పూర్తిగా పారదర్శకంగా పథకాన్ని అమలు చేస్తున్నామని చెప్పారు. రైతులకు రూ.2 లక్షల వరకు రుణమాఫీ, రైతు భరోసా, మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు, ఉద్యోగాల భర్తీ వంటి హామీలను ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు.




వనపర్తి నియోజకవర్గానికి రెండో విడతలో 2,000 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తున్నామని ప్రకటించిన మంత్రి, ఎమ్మెల్యే విజ్ఞప్తి మేరకు సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయ భవనం, వనపర్తి ప్రెస్ క్లబ్ భవనాల మంజూరుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఇసుక, మట్టి సరఫరాలో లబ్ధిదారులకు ఇబ్బందులు కలగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పారదర్శకంగా సాగుతోందని, లబ్ధిదారులు అప్పులు చేయకుండా ప్రభుత్వం నిర్దేశించిన నమూనాలోనే ఇళ్లు నిర్మించుకోవాలని సూచించారు. మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తోందని పేర్కొన్నారు. ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి మాట్లాడుతూ వనపర్తికి రెండో విడతలో 2,000 ఇళ్లు మంజూరు కావడం ఆనందదాయకమన్నారు. అదనంగా మరో 2,000 ఇళ్లు, ఎస్టీ హ్యాబిటేషన్లకు ప్రత్యేక కోటా, పెబ్బేరు రెవెన్యూ డివిజన్ ఏర్పాటు, వనపర్తి బైపాస్ పూర్తి, సబ్‌రిజిస్ట్రార్ భవనం, ప్రెస్ క్లబ్ నిర్మాణం తదితర అంశాలపై మంత్రికి విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు.కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ఖీమ్యా నాయక్, వినోద్ కుమార్, జిల్లా ఎస్పీ సునీత రెడ్డి, ప్రజాప్రతినిధులు, అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# వైఎస్సార్ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహానేత: పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



- వనపర్తిలో ఘనంగా వైఎస్సార్ 77వ జయంతి వేడుకలు
- డీసీసీ చీఫ్ శివసేన రెడ్డి ఆధ్వర్యంలో నివాళులర్పించిన మంత్రులు, ఎమ్మెల్యే

వనపర్తి, జూలై 8 (ప్రజాజ్యోతి):
ప్రజా సంక్షేమానికి జీవితాన్ని అంకితం చేసిన దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహానేత అని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార–పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. వైఎస్సార్ 77వ జయంతి సందర్భంగా బుధవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని రాజీవ్ గాంధీ చౌరస్తాలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ శివసేన రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు, మంత్రి వాకిటి శ్రీహరి, ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, శివసేన రెడ్డితో కలిసి వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా శివసేన రెడ్డి మాట్లాడుతూ రైతులు, పేదలు, బడుగు బలహీన వర్గాల సంక్షేమమే లక్ష్యంగా వైఎస్సార్ అమలు చేసిన పథకాలు నేటికీ ప్రజల మదిలో చెరగని ముద్ర వేశాయని అన్నారు. ఆరోగ్యశ్రీ, ఉచిత విద్యుత్, జలయజ్ఞం, ఇందిరమ్మ ఇళ్లు వంటి పథకాల ద్వారా కోట్లాది కుటుంబాలకు భరోసా కల్పించిన నాయకుడిగా వైఎస్సార్ చరిత్రలో నిలిచిపోయారని కొనియాడారు. ఆయన చూపిన ప్రజాసంక్షేమ మార్గంలోనే కాంగ్రెస్ పార్టీ ముందుకు సాగుతుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు తిరుపతయ్య, సాయి చరణ్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి బ్రహ్మచారి, మాజీ డీసీసీ అధ్యక్షుడు రాజేంద్ర ప్రసాద్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, పట్టణ అధ్యక్షుడు కదిరే రాములు, మండలాధ్యక్షుడు నక్క రవికిరణ్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితా సమగ్రంగా, లోపాల్లేకుండా ఉండాలి

- ఎస్ఐఆర్-2026 పారదర్శకంగా నిర్వహించాలి: అదనపు కలెక్టర్ హరిప్రియ

మహబూబ్‌నగర్, జూలై 8 (ప్రజా జ్యోతి బ్యూరో):
ఓటర్ల జాబితా ఖచ్చితంగా, సమగ్రంగా, ఎలాంటి లోపాలు లేకుండా రూపొందించేలా అన్ని చర్యలు తీసుకోవాలని మహబూబ్‌నగర్ జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ), ఎన్నికల నమోదు అధికారి (ఈఆర్‌వో) హరిప్రియ అధికారులను ఆదేశించారు. 75– జడ్చర్ల అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో చేపడుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్)–2026 కార్యక్రమాలపై బుధవారం జడ్చర్ల తహసీల్దార్ కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశంలో జడ్చర్ల అదనపు తహసీల్దార్, మున్సిపల్ కమిషనర్, ఎన్నికల విభాగం డిప్యూటీ తహసీల్దార్‌తో పాటు వివిధ గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ పురోగతిని హరిప్రియ సమీక్షించారు. భారత ఎన్నికల సంఘం జారీ చేసిన మార్గదర్శకాలకు అనుగుణంగా సవరణ కార్యక్రమాలను నిర్వహించి, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సహాయ ఎన్నికల నమోదు అధికారులకు ఆదేశించారు. డిజిటలైజేషన్ ప్రక్రియను వేగవంతం చేసేందుకు ఓటర్లు తమ వివరాలతో నింపిన ఎన్యుమరేషన్ ఫారమ్‌లను సంబంధిత బూత్ స్థాయి అధికారులకు సమర్పించేలా అవగాహన కల్పించాలని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులను కోరారు. అవసరమైన చోట క్లెయిమ్‌లు, అభ్యంతరాలు, సూచనలు సమర్పిస్తూ సవరణ ప్రక్రియలో చురుకుగా పాల్గొనాలని, ఎస్ఐఆర్–2026 కార్యక్రమం సజావుగా, పారదర్శకంగా, నిష్పక్షపాతంగా జరిగేలా అన్ని రాజకీయ పార్టీలు పూర్తి సహకారం అందించాలని హరిప్రియ విజ్ఞప్తి చేశారు.



# రైతుల పాలిట ఆపద్బాంధవుడు వైఎస్

-వైయస్సార్ సేవలు చిరస్మరణీయం
-కాంగ్రెస్ పార్టీ టౌన్ ఆధ్వర్యంలో ఘనంగా వైయస్ జయంతి వేడుకలు

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, జులై 08 (ప్రజా జ్యోతి):
రైతుల పాలిట ఆపద్బాంధవుడు వైఎస్ రాజశేఖరరెడ్డి అని, ఆయన నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన జలయజ్ఞంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నో ప్రాజెక్టులు నిర్మించారని, దీంతో వ్యవసాయం పండగలా మారిందని కాంగ్రెసు నాయకులు కొనియాడారు. బుధవారం నారాయణపేట జిల్లా మఖ్తల్ పట్టణ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి సందర్భంగా టౌన్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో వైఎస్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ




సందర్భంగా పలువురు మాట్లాడుతూ వైయస్సార్ సువర్ణ పాలనలో ప్రజలంతా సంక్షేమంలో మునిగిపోయారని ఈ సందర్భంగా వైఎస్సార్ సేవలను కొనియాడారు. ఆనాడు కాంగ్రెస్ పార్టీ హయాంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వైయస్సార్ ఊరు రా తిరిగి ప్రజల కష్టాలను చూసిన 108, ఆరోగ్యశ్రీ, 104, ఫీజు రియంబర్స్మెంట్, రైతుల కోసం రుణమాఫీని అమలు చేసి జల యజ్ఞం పేరుతో రాష్ట్రంలో అనేక ప్రాజెక్టులు నిర్మించి సాగు త్రాగునీరు అందించిన ఘనుడు వైయస్సార్ అన్నారు. నేడు అదే బాటలో తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి గ్రామ గ్రామాన నిర్వహించిన యాత్రలు ప్రజలు పడుతున్న ఇబ్బందులను చూసి నేడు అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి రాష్ట్ర అభివృద్ధి దేయంగా ముందుకు వెళ్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ వాకిటి మానస హనుమంతు,నాయకులు లక్ష్మారెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ గణేష్ కుమార్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్కారి రవికుమార్, మార్కెట్ డైరెక్టర్లు ,వార్డు కౌన్సిలర్ లు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా భద్రతే లక్ష్యం.. చట్టం అమలులో రాజీ లేదు

- ప్రజలకు నాణ్యమైన పోలీసు సేవలందించడమే ధ్యేయం

వనపర్తి, జూలై 8 (ప్రజాజ్యోతి):
ప్రజలకు నాణ్యమైన, పారదర్శక పోలీసు సేవలు అందించడమే జిల్లా పోలీసు శాఖ లక్ష్యమని జిల్లా ఎస్పీ సునితారెడ్డి పేర్కొన్నారు. బుధవారం వనపర్తి పట్టణ పోలీస్ స్టేషన్‌ను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. రిసెప్షన్ సెంటర్‌లో ఫిర్యాదుల స్వీకరణ, బాధితులతో సిబ్బంది వ్యవహరించే తీరు, కేసుల నమోదు, పరిష్కార విధానం, ప్రజలకు అందుతున్న సేవలను పరిశీలించారు. స్టేషన్ పరిశుభ్రత, స్వాధీనం చేసుకున్న వాహనాల నిర్వహణ, రికార్డులు, పెండింగ్ కేసుల పురోగతి, సీసీ కెమెరాల పనితీరు, సమస్యాత్మక వ్యక్తుల వివరాలు, సాంకేతిక పరిజ్ఞానం వినియోగాన్ని సమీక్షించారు. విధి నిర్వహణలో క్రమశిక్షణ, సమయపాలన పాటిస్తూ ప్రజలకు మరింత సమర్థవంతమైన సేవలు అందించాలని పోలీసు సిబ్బందికి సూచించారు. వనపర్తి పట్టణ ఎస్సై హరిప్రసాద్‌కు పెండింగ్ కేసుల దర్యాప్తు వేగవంతం చేయాలని, రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరించాలని, ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ స్పందనాత్మక పోలీసింగ్ అమలు చేయాలని ఎస్పీ ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. శాంతిభద్రతల పరిరక్షణ పోలీసు శాఖ అత్యున్నత బాధ్యత అని అన్నారు. ప్రతి ఫిర్యాదుపై వేగంగా స్పందించి బాధితులకు న్యాయం చేయడమే ప్రథమ కర్తవ్యమని పేర్కొన్నారు. అక్రమ రవాణా, గంజాయి, మాదక ద్రవ్యాలు, చోరీలు,



అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా కొనసాగుతోందని, నేరాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లా కేంద్రంలో ఆకతాయిలు, ఈవ్‌టీజింగ్‌కు పాల్పడేవారిపై ప్రత్యేక పర్యవేక్షణ కొనసాగుతోందని తెలిపారు. మహిళలు, విద్యార్థినులు నిర్భయంగా సంచరించే వాతావరణం కల్పించేందుకు షీ టీమ్స్, ప్రత్యేక పోలీసు బృందాలు నిరంతరం పనిచేస్తున్నాయని చెప్పారు. సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు, తప్పుడు వార్తలు, వదంతులు వ్యాప్తి చేసి శాంతిభద్రతలకు భంగం కలిగించే వారిని గుర్తించి సైబర్ చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు ధృవీకరించని సమాచారాన్ని ఫార్వర్డ్ చేయవద్దని, అనుమానాస్పద కార్యకలాపాలు గమనిస్తే వెంటనే పోలీసులకు లేదా అత్యవసర సేవల నంబర్ 112కు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. తనిఖీలో డీఎస్పీ గిరిబాబు, సీఐ సుగంధరత్నం, ఎస్సై హరిప్రసాద్‌తో పాటు పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సర్పంచ్ పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

-జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు కె.రాజేందర్ గౌడ్

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, జులై 08 (ప్రజా జ్యోతి):
ప్రజా సంక్షేమం కోసం పనిచేసే సర్పంచులపై దాడులు చేయడం సరైనది కాదని, ఇలాంటివి పునరావృతం కాకుండా తక్షణమే తగిన రక్షణ కల్పించాలని,ఇటీవల ఖాన్ దొడ్డి సర్పంచ్ పై జరిగిన దాడిని తీవ్రంగా





ఖండిస్తున్నామని జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు కె.రాజేందర్ గౌడ్ అన్నారు. రెండు రోజుల క్రితం నారాయణపేట జిల్లా మఖ్తల్ నియోజకవర్గంలోని మాగనూరు మండలం ఖాన్ దొడ్డి గ్రామంలో సర్పంచ్ పై జరిగిన దాడిని సర్పంచుల సంఘం జిల్లా అధ్యక్షుడు కలాల్ రాజేందర్ గౌడ్ వివిధ గ్రామాల సర్పంచ్లతో కలిసి ఖాన్ దొడ్డి గ్రామ సర్పంచ్ వెంకటేష్ పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తూ ఆయనకు ధైర్యాన్నిస్తూ ఈ దాడి పై పోలీసులు పూర్తిస్థాయిలో విచారణ జరిపి కారకులైన వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా పలువురు సర్పంచులతోపాటు సర్పంచుల సంఘం జిల్లా అధ్యక్షుడు కలాల్ రాజేందర్ గౌడ్ మాట్లాడుతూ గ్రామపంచాయతీలో గల ప్రకృతి వనంలో చెట్లను మేస్తున్నాయని గ్రామ పంచాయతీ సిబ్బంది ఎంపీడబ్ల్యూ మేకలను బయటకు తరమడంతో అట్టి సిబ్బందిపై దురుసుగా ప్రవర్తించడంతో ఎంపీడబ్ల్యూ గ్రామ సర్పంచ్ వెంకటేష్ కు ఫిర్యాదు చేయడంతో సర్పంచ్ తన బాధ్యతగా తన గ్రామ నెలకొన్న సమస్యను గ్రామంలోనే పరిష్కరించుకుందామన్న ఉద్దేశంతో సర్పంచ్ జోక్యం చేసుకొని మేకల యజమానిని పిలిచి అడిగే క్రమంలో సర్పంచ్ పైననే దాడి చేయడం అనేది ప్రజాస్వామ్య వ్యవస్థలో తీవ్రంగా ఖండించాల్సిన విషయమని ఇలాంటి ఘటనలు ఆందోళనకరంగా ఉన్నాయి. స్థానిక ప్రజాప్రతినిధులపై దాడులు చట్టవిరుద్ధం ఇలాంటి హింసాత్మక చర్యలకు పాల్పడే వారిని ప్రభుత్వం మరియు పోలీసులు కఠినంగా శిక్షించాలి ప్రజా సంక్షేమం కోసం పనిచేసే సర్పంచులకు తక్షణమే తగిన రక్షణ కల్పించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. దాడికి సంబంధించి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గుడిగండ్ల సర్పంచు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్,వాడ్వట్ సర్పంచు రవీందర్, పంచదేవ్ పహాడ్ సర్పంచ్ వెంకటేష్,ఖానాపూర్ సర్పంచ్ జయశ్రీ శివరాజ్,పంచలింగాల సర్పంచ్ ఆంజనేయులు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్తూరులో రూ.20 లక్షలతో నిర్మించిన ఆరోగ్య ఉపకేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

- 10 లక్షల తోమహిళా సమైక్య భవనానికి శంకుస్థాపన,
- ఎస్ ఐ ఆర్ కార్యక్రమాన్ని ఎమ్మెల్సీ శంకర్ నాయక్, కలెక్టర్‌తో కలిసి పరిశీలన
- గ్రామీణ ప్రాంత ప్రజలకు వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం
- పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి







**రాయపర్తి జూలై 8 ప్రజాజ్యోతి :** రాయపర్తి మండలం కొత్తూరు గ్రామంలో గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో జాతీయ ఆరోగ్య మిషన్ (ఎన్‌హెచ్‌ఎం) నిధుల నుంచి రూ.20 లక్షల వ్యయంతో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రాన్ని పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి బుధవారంముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. ప్రజలు చిన్న చిన్న ఆరోగ్య సమస్యల కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా గ్రామ స్థాయిలోనే మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావడానికి ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. అనంతరం అదే గ్రామంలో మహిళల అభ్యున్నతిని దృష్టిలో ఉంచుకొని రూ.10 లక్షల వ్యయంతో నిర్మించనున్న నూతన మహిళా సమైక్య భవనానికి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ భవనం మహిళా స్వయం సహాయక సంఘాల సమావేశాలు, శిక్షణా కార్యక్రమాలు, అవగాహన సదస్సులు నిర్వహించేందుకు ఉపయోగపడుతుందని తెలిపారు. మహిళల సాధికారతకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు.తదనంతరం మండలంలో కొనసాగుతున్న సర్ (ఎస్ ఐ ఆర్) కార్యక్రమాన్ని వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద తో కలిసి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి , వరంగల్ పార్లమెంట్ కోఆర్డినేటర్ ఎమ్మెల్సీ శంకర్ నాయక్ పరిశీలించారు. కార్యక్రమం అమలు తీరును, క్షేత్రస్థాయిలో జరుగుతున్న పనులను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పారదర్శకంగా, వేగవంతంగా కార్యక్రమాన్ని పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మరియు మండల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దాలి

- గ్రామ పంచాయతీల ఆదాయ వనరులను పెంచుకోవాలి
- గ్రామ పంచాయతీ - సమగ్ర అభివృద్ధి ప్రణాళికతో మూడేళ్ల అభివృద్ధికి కార్యాచరణ రూపొందించాలి
- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా




**జనగామ జిల్లా ప్రతినిధి, జూలై 08 (ప్రజాజ్యోతి) :** గ్రామ పంచాయతీలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. గ్రామ పంచాయతీ--సమగ్ర అభివృద్ధి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా బుధవారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో పాలకుర్తి నియోజకవర్గానికి చెందిన సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీల అభివృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న నిధులను సద్వినియోగం చేసుకుని చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. ఇప్పటివరకు జిల్లాలో వివిధ అభివృద్ధి పనులకు మంజూరైన నిధులతో చేపట్టిన పనులను త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. ప్రతి గ్రామ పంచాయతీ తమ పరిధిలో ఉన్న సహజ వనరులు, స్థానిక ఆదాయ మార్గాలను గుర్తించి పంచాయతీ ఆదాయాన్ని పెంచుకునే విధంగా ప్రణాళికలు రూపొందించుకోవాలని అన్నారు. గ్రామ పంచాయతీలు ఆర్థికంగా బలోపేతం అయితేనే మరింత అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. గ్రామాల్లో పారిశుధ్య కార్యక్రమాలను యుద్ధ ప్రాతిపదికన నిర్వహించాలని ఆదేశించారు. గ్రామ సభల్లో ప్రజల నుంచి వచ్చిన ప్రధాన సమస్యలను ప్రతి గ్రామ పంచాయతీ గుర్తించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి గ్రామ పంచాయతీ రాబోయే మూడు సంవత్సరాల కాలానికి గ్రామ పంచాయతీ--సమగ్ర అభివృద్ధి ప్రణాళిక ను రూపొందించుకోవాలని సూచించారు. ప్రణాళిక తయారీలో ప్రధానంగా ఏడు అంశాలపై వివిధ శాఖలకు సంబంధించిన సమగ్ర సమాచారాన్ని సేకరించుకోవాలని తెలిపారు. ఘన వ్యర్థాల నిర్వహణ ప్రతి ఇంటి నుంచి ప్రారంభం కావాలన్నారు. ఇంటి వద్దనే చెత్తను వేరు చేసే విధానాన్ని ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. చెత్త సేకరణ సమయంలో తడి చెత్త, పొడి చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలు, తదితరాలను వేర్వేరుగా సేకరించి శాస్త్రీయ పద్ధతిలో పారవేయాలని తెలిపారు. ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించి గ్రామాల్లో ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి ఇంటిలో మరుగుదొడ్ల నిర్వహణ సక్రమంగా ఉండేలా పర్యవేక్షించాలని సూచించారు. జీ రామ్ జీ పథకంలో భాగంగా జాబ్ కార్డు కలిగిన ప్రతి గ్రామీణ పేద కుటుంబానికి 125 రోజుల పని దినాలు తప్పనిసరిగా కల్పించాలని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు పెంచడంతో పాటు కుటుంబాల ఆర్థిక స్థితి మెరుగుపడేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామాల్లో మహిళా సంఘాల కార్యకలాపాలకు ఉపయోగపడే వీఓ భవనాల నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. గ్రామ పంచాయతీ సమగ్ర అభివృద్ధి ప్రణాళిక కేవలం పత్రాలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో అమలు జరిగేలా సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ భాస్కర్, డీపీఓ వెంకట్ రెడ్డి, ఈజీఎస్ పీడీ సూరి, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి ఘన నివాళులు

ప్రజా సంక్షేమానికి చిరునామాగా నిలిచిన మహానేత వైఎస్సార్

సేవలను స్మరించుకున్న కాంగ్రెస్ నాయకులు




**ఏటూరునాగారం, జూలై 8 ప్రజా జ్యోతి :** మాజీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి సందర్భంగా ఏటూరునాగారం మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నివాళులర్పించారు. మంత్రి దనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పైడాకుల అశోక్ సూచనలతో, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇర్సవడ్ల వెంకన్న ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా 2004--2009 మధ్య అమలు చేసిన సంక్షేమ పథకాలు రాష్ట్ర చరిత్రలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించాయని పేర్కొన్నారు. రైతులకు ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ ద్వారా పేదలకు కార్పొరేట్ వైద్యం, 108 అత్యవసర అంబులెన్స్ సేవలు, 104 గ్రామీణ ఆరోగ్య సేవలు, ఇందిరమ్మ గృహాల పథకం, జలయజ్ఞం ద్వారా సాగునీటి ప్రాజెక్టులు, ఫీజు రీయింబర్స్‌మెంట్, పేద విద్యార్థులకు ఉన్నత విద్య అవకాశాలు వంటి అనేక ప్రజా సంక్షేమ కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేసి కోట్లాది మంది ప్రజల జీవితాల్లో మార్పు తీసుకొచ్చారని కొనియాడారు. ప్రజల మధ్య పాదయాత్ర చేసి వారి సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని, వాటి పరిష్కారానికి కట్టుబడి పనిచేసిన నాయకుడిగా వైఎస్సార్ చరిత్రలో నిలిచిపోయారని పేర్కొన్నారు. గ్రామీణాభివృద్ధి, రైతు సంక్షేమం, విద్య, వైద్యం, సాగునీటి రంగాలకు ఆయన అందించిన ప్రాధాన్యత రాష్ట్ర అభివృద్ధికి బలమైన పునాది వేసిందని అన్నారు. సంక్షేమ పాలనకు మారుపేరుగా నిలిచిన వైఎస్సార్ ఆశయాలను కొనసాగించడం ప్రతి కాంగ్రెస్ కార్యకర్త బాధ్యత అని నాయకులు పేర్కొన్నారు. ప్రజల కోసం అంకితభావంతో పనిచేసిన ఆయన సేవలు తరతరాలకు ఆదర్శంగా నిలుస్తాయని, ప్రజల హృదయాల్లో ఆయన చిరస్థాయిగా నిలిచిపోతారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గుడ్ల దేవేందర్.బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్న. ములుగు జిల్లా ఆత్మ చైర్మన్ చిట మట రఘు. ఆర్ టి సి డైరెక్టర్ వసంత శ్రీనివాస్. మండల కార్యదర్శి వావిలాల చిన్న ఎల్లయ్య. ఖలీల్. ఏటూరు నాగారం టౌన్ అధ్యక్షులు రంజిత్ .సర్వ అక్షిత్. పోల బోయిన.గోపాల్.గంపల శివ కుమార్. గికురూ భాగ్య. రమాదేవి ఉదయ్. మంజుల తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సాధికారతే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం

- మండలంలోని గ్రామాలలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి సుడిగాలి పర్యటన
- పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- మహిళలు ఆర్థిక స్వావలంబనే ధ్యేయంగా పనిచేస్తున్నాం
- గ్రామాలలో మహిళ సమాఖ్య భవన నిర్మాణాలకు శంకుస్థాపన
- దివంగత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 77 వ జయంతి వేడుకలలో పాల్గొని నివాళులు అర్పించిన ఎమ్మెల్యే
- గ్రామీణ మహిళలకు శాశ్వత సమావేశల నిర్వహణ కోసం గ్రామీణ మహిళా సమాఖ్య భవనాలను ఏర్పాటు చేయడం లక్ష్యంగా ప్రభుత్వం అన్నారు.
- కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యంగా పనిచేస్తున్నది
- పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**రాయపర్తి జులై 8 ప్రజా జ్యోతి :** మహిళా సాధికారతే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తున్నదని మహిళలను ఆర్థికంగా సామాజికంగా బలోపేతం కావాలనే ఉద్దేశంతో మహిళలకు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తూ కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్నారు. బుధవారం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మండలంలోని గ్రామాలలో సుడిగాలి పర్యటన చేసి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా రాయపర్తి, కొండూరు, కొలను పెల్లి, కాట్రా పెల్లి, కిష్టాపురం, మురిపిరాల, కేశవాపురం, కొత్తూరు, బంధన పెల్లి గ్రామాలలో పర్యటించి మహిళా సంఘాలు శాశ్వత సమావేశమేలు నిర్వహించుకోవడం కోసం మహిళా సమాఖ్య భవనాలను నిర్మించుకోవడం కోసం ఒక్కొక్క మహిళా సమాఖ్య భవనానికి 10 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించేందుకు ఆ గ్రామాల సర్పంచులతో కలిసి శంకుస్థాపనలు కావించారు. అలాగే కొత్తూరు గ్రామంలో 20 లక్షల రూపాయల అంచనా వ్యయముతో నిర్మించిన సబ్ సెంటర్ ను ప్రారంభించారు. మండలంలో ఇటీవల మృతి చెందిన వారి కుటుంబాలను పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు. మహిళా సాధికారతకే ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని తెలిపారు. మహిళలు అన్ని రంగాలలో రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తొర్రూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హామ్యా నాయక్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కృష్ణారెడ్డి, మాజీ టిపిసిసి కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమాలే ఊపిరిగా జీవించిన వీరాచారి

కామ్రేడ్ వీరాచారి మరణం కమ్యూనిస్టు ఉద్యమాలకు తీరని లోటు
ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్







**నల్లబెల్లి, జూలై 08(ప్రజా జ్యోతి) :** సిపిఎం సీనియర్ నాయకుడు కామ్రేడ్ కడియాల వీరాచారి ఆకస్మిక మరణం ప్రజా ఉద్యమాలకు కమ్యూనిస్టు నిర్మాణానికి తీరనిలోటని ఎం సి పి ఐ (యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. అనారోగ్యంతో అశువులు బాసిన సిపిఎం సీనియర్ నాయకుడు, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు అమరజీవి కడియాల వీరాచారి మృతదేహాన్ని ఎం సి పి ఐ (యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ సందర్భంగా పెద్దారపు రమేష్ మాట్లాడుతూ అమరజీవి కామ్రేడ్ వీరాచారి మార్క్సిజాన్ని వంట పట్టించుకోని సమసమాజ స్థాపన కోసం తుది శ్వాస వరకు పనిచేశాడని ఈ క్రమంలో అనేక భూ పోరాటాలను ప్రజా ఉద్యమాలను నల్లబెల్లి మండలంలో నిర్వహించారని నీతిగా నిజాయితీగా అనేక నిర్బంధాలు వచ్చిన తట్టుకొని నిలబడ్డాడని అలాంటి కామ్రేడును కోల్పోవడం ఎంతో బాధాకరమని ఆయన ఆశయ సాధన కోసం వర్గ సామాజిక ఐక్యత బలోపేతానికి కృషి చేయడమే వీరాచారికి ఇచ్చే ఘనమైన నివాళి అవుతుందని తెలిపారు. అంతిమయాత్రలో ఐక్య ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి కన్నం వెంకన్న పాడిన పాటలు కంటతడి పెట్టించాయి. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి దామ సాంబయ్య, సహాయ కార్యదర్శి మార్త నాగరాజు సిపిఎం జిల్లా నాయకులు మండల ప్రముఖులు ప్రజలు పాల్గొన్నారు.

## మంత్రి సీతక్క పుట్టినరోజు వేడుకలకు పాల్గొని విజయవంతం చేయాలి

కాంగ్రెస్ పార్టీ ములుగు మండల అధ్యక్షుడు ముశినెపల్లి కుమార్ గౌడ్



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి) :** ములుగు జిల్లా కేంద్రంలోని డిఎల్ఆర్ ఫంక్షన్ హాల్ లో గురువారం ఉదయం 10 గంటలకు పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క పుట్టిన రోజు సందర్భంగా నిర్వహించే పుట్టినరోజు వేడుకలు జరుగనున్నాయి. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ములుగు మండల ముఖ్య నాయకులు, సీనియర్ నాయకులు, యూత్ నాయకులు, మహిళా నాయకులు, చైర్మన్లు, డైరెక్టర్లు, అనుబంధ సంఘాల నాయకులు,ప్రజా ప్రతినిధులు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**రాయపర్తి జూలై 8 ప్రజాజ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం మహబూబ్‌నగర్ గ్రామానికి చెందిన కామాండ్ల సరస్వతి ఇటీవల మృతి చెందిన విషయం తెలుసుకున్న పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి బుధవారం వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా సరస్వతి చిత్రపటానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కష్టకాలంలో ధైర్యంగా ఉండాలని వారికి మనోధైర్యం చెప్పడంతో పాటు, కుటుంబానికి అండగా ఉంటానని భరోసా కల్పించారు. అనంతరం కుటుంబ సభ్యుల యోగక్షేమాలను అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, సరస్వతి గారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు ఈ తీరని లోటును భరించే శక్తిని ప్రసాదించాలని భగవంతుడిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పెండ్లి మహేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఆడపిల్లల వివాహానికి ఆర్థిక చేయూత అందించడమే ప్రభుత్వ లక్ష్యం

- రాయపర్తిలో కళ్యాణలక్ష్మి
- షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ
- 19 మంది లబ్ధిదారులకు రూ.19,02,204 విలువైన చెక్కులు అందజేసిన - ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**రాయపర్తి జూలై 8 ప్రజాజ్యోతి :** వరంగలు జిల్లా రాయపర్తి మండల కేంద్రంలోని రైతు వేదికలో తెలంగాణ ప్రభుత్వ ప్రతిష్టాత్మక సంక్షేమ పథకాలైన కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల కింద చెక్కుల పంపిణీ కార్యక్రమం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక చేయూత అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ వంటి సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తోందని తెలిపారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఈ పథకాలు ఎంతోఅండగా నిలుస్తున్నాయని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు చేరేలా కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాయపర్తి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 19 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.19,02,204 విలువైన కళ్యాణలక్ష్మి - షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకొని తమ కుటుంబాలఅభివృద్ధికి ఉపయోగించుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, లబ్ధిదారులు ప్రజా ప్రతినిధులు వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి వైస్ చైర్మన్ కృష్ణ రెడ్డి, స్థానిక సర్పంచ్ రే సలేంద్ర భిక్షపతి, వివిధ గ్రామ సర్పంచులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ - బీఆర్ఎస్ పార్టీలు దొందూ దొందే

బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డా. చందుపట్ల కీర్తిరెడ్డి



**టేకుమట్ల జులై 8 ప్రజాజ్యోతి :** టేకుమట్లమండలంలో యథేచ్ఛగా కొనసాగుతున్న ఇసుక అక్రమ రవాణా,ఇసుక మాఫియా ఆగడాలను నిరసిస్తూ భారతీయ జనతా పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బండారు సమ్మయ్య, జిల్లా నాయకులు కూర సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మండల కేంద్రంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేయగా ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డా. చందుపట్ల కీర్తిరెడ్డి, జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు ఏడు నూతుల నిశిధర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా డా. చందుపట్ల కీర్తి రెడ్డి మరియు నిషిధర్ రెడ్డి వారు మాట్లాడుతూ, గత బీఆర్ఎస్ (టీఆర్ఎస్)ప్రభుత్వ హయాంలోవిచ్చలవిడిగా సాగిన ఇసుక మాఫియా,ప్రభుత్వం మారిన తర్వాత కాంగ్రెస్ పాలనలో కూడా ఏమాత్రం తగ్గలేదని తీవ్రంగా విమర్శించారు. అందుకే "కాంగ్రెస్ -- బీఆర్ఎస్ పార్టీలు దొందూ దొందే"అని ప్రజలుభావిస్తున్నారని అన్నారు.టేకుమట్ల మండలంలోబహిరంగంగానే ఇసుక అక్రమ రవాణాకొనసాగుతున్నప్పటికీ ప్రభుత్వం, సంబంధితఅధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు.ప్రజల సహజ వనరులను పరిరక్షించాల్సిన ప్రభుత్వం వాటిని కొందరు అక్రమార్కుల చేతుల్లోకి వెళ్లేలా చేస్తోందనిమండిపడ్డారు.ఇసుక అక్రమ రవాణా కారణంగా ప్రభుత్వానికి కోట్లాది రూపాయల ఆదాయం నష్టం జరుగుతోందని, రైతులు,నిర్మాణ రంగ కార్మికులు, సామాన్య ప్రజలుతీవ్రఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఇటీవల గత ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి హయాంలో కూడా ఇసుక దందా జరిగింది"అని వ్యాఖ్యానిస్తున్నారని పేర్కొన్నారు.అయితే, గతంలో ప్రతిపక్ష ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో ఇదే ఇసుక అక్రమాలపై తీవ్ర స్థాయిలో ధర్నాలు,ఆందోళనలు నిర్వహిస్తూ,తాను గెలిస్తేనియోజకవర్గంలో ఇసుక దందాను పూర్తిగానిర్మూలిస్తానని ప్రజలకు హామీ ఇచ్చిన ప్రస్తుత ఎమ్మెల్యే, ఇప్పుడుఅధికారంలోకి వచ్చిన తర్వాత అదే ఇసుకదందాయథేచ్ఛగా కొనసాగుతున్నా ఎందుకు అరికట్టడం లేదని ప్రశ్నించారు. గత ప్రభుత్వాన్ని విమర్శించడం మాత్రమే కాకుండా, ప్రస్తుతం అధికారంలో ఉన్న ప్రజాప్రతినిధిగా తన బాధ్యతను నిర్వర్తించి ఇసుక మాఫియానుఅరికట్టాలని సూచించారు. గతాన్ని నిందించడం ద్వారా బాధ్యత నుంచితప్పించుకోలేరని,ప్రజలకు ఇచ్చిన హామీనినిలబెట్టుకోవాలని ఎమ్మెల్యేను డిమాండ్ చేశారు. ఇసుకఅక్రమరవాణాకు పాల్పడుతున్న వారిపై,వారికి సహకరిస్తున్న అధికారులపై ప్రభుత్వం వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మండలంలో కొనసాగుతున్న ఇసుక దందాను వెంటనే అరికట్టాలని, సంబంధిత అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు.లేకపోతే భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ప్రజలను కలుపుకుని మండల స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు భారీ ఆందోళనలు, ధర్నాలు,నిరసన కార్యక్రమాలు నిర్వహించి ఇసుక మాఫియాపై పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఓబిసి జిల్లా అధ్యక్షులు దేశెట్టి గోపాల్,మండల ఉపాధ్యక్షుడు శ్రీపతి రవి,గుండబోయిన తిరుపతి,జిల్లా నాయకులు బట్టల మొగిలి,రామారావు,నాంసాని రమేష్,మండల మాజీ ఉపాధ్యక్షులు చాట కోళ్ల తిరుపతి, బీజేవైఎం నాయకులు అనిల్, సాయిలు, కొమురయ్య, దొమ్మటి రవీందర్, వెంకటేష్, సాయి, శ్రీకాంత్, బుక్క వెంకన్న, మధు, సుంకర రాంమోహన్, దేవేందర్ దావు,రఘు, సోషల్ మీడియా కన్వీనర్ ఎర్ర రాకేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మహిళా కమిషన్ సభ్యు రాలికి ఘన సన్మానం చేసిన డీసీసీ ప్రధాన కార్యదర్శి

భువనగిరి,జులై 8(ప్రజాజ్యోతి): హైదరాబాద్ లోని బుద్ధ భవన్ లో తెలంగాణ,రాష్ట్ర,మహిళా కమిషన్ మెంబర్



గా ఎన్నికైన ఉజ్మా షాకీర ని,సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసిన యాదాద్రి,భువనగిరి జిల్లా డిసిసి,ప్రధాన కార్యదర్శి ఎండి మజహర్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతు,రేవంత్ రెడ్డి ప్రభుత్వం లో మైనారిటీ లకు సముచిత న్యాయం కల్పిస్తు న్నారని అన్నారు.ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రావడానికి,చాలా కష్టపడ్డారని అన్నారు. అలా పార్టీ కొరకు కష్టపడ్డ వారికి ఖచ్చితంగా న్యాయం దొరుకుతుందని అన్నారు.

## ఘనంగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు

రామన్నపేట, జూన్ 8 (ప్రజా జ్యోతి) మండల కేంద్రంలోని సుభాష్ సెంటర్ వద్ద ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.
అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి పండ్లు పంపిణీ చేసి జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పున్న జగన్మోహన్ మాట్లాడుతూ ప్రజా సంక్షేమం కోసం వైఎస్ రాజశేఖర్ రెడ్డి చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. రైతు సంక్షేమం, పేదల అభ్యున్నతి, విద్య, వైద్య రంగాల అభివృద్ధికి ఆయన చేసిన కృషి రాష్ట్ర చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపో





తుందని పేర్కొన్నారు. ఆయన ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పున్న జగన్మోహన్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మొహమ్మద్ జమీరుద్దీన్ డిసిసి సెక్రెటరీ కొత్తపల్లి అబ్రహం కుమార్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బట్టే సంతోష్ కుమార్ వనం చంద్రశేఖర్ సాల్వేర్ అశోక్ బొడ్డు సాలయ్య మిర్జా బషీర్ బేక్ జిల్లా వెంకటేశం గుత్తా నర్సిరెడ్డి రాయిని రమేష్ మొహమ్మద్ అక్రమ్ గోదాస్ శ్రీమన్నారాయణ మీర్జా అస్లం బేగ్ మహమ్మద్ రిజ్వాన్ గొలుసుల ప్రసాద్ కొమ్ము నాగరాజు బండ అంజిరెడ్డి ఏం మల్లేష్ బి సాయి కుమార్ మహమ్మద్ అజార్ కేశవ దాసు ఉదయ్ సాయికుమార్ కక్కిరేణి రవీందర్ చింతల కృష్ణ గంగాపురం శంకర్ పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బైరబోయిన శోభ కాలేరు రేఖ కాలేరు లక్ష్మి కళమ్మ తదితరులు పాల్గొన్నారు

## డాక్టర్ వై.ఎస్. రాజశేఖర రెడ్డి 77 వ జయంతి సందర్భంగా ఘన నివాళి

నార్కట్ పల్లి, జులై 8 ( ప్రజా జ్యోతి ): మండల పరిధిలోని బ్రాహ్మణవెల్లంల గ్రామంలోదివంగత మహానేత డాక్టర్ వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారి 77 వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మాజీమండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బత్తుల ఉషయ్య మాట్లాడుతూ...డాక్టర్ వై.ఎస్. రాజశేఖర రెడ్డి ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ఎన్నో చారిత్రాత్మక సంక్షేమ పథకాలను అమలు చేసి, రైతులు, పేదలు, విద్యార్థులు, మహిళల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని బ్రాహ్మణ వెల్లంల గ్రామానికి ఉదయసముద్రం ప్రాజెక్టు ద్వారా సాగునీటి ప్రయోజనాలుఅందించ డంలో డాక్టర్ వైఎస్సార్ పాత్ర చిరస్మరణీయమని,అందుకే ఆయన నల్గొండ జిల్లా ప్రజలతో పాటు నకిరేకల్ నియోజకవర్గ ప్రజలు,రైతుల హృదయాల్లో శాశ్వత స్థానం సంపాదించుకున్న మహానేత అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బ్రాహ్మణ వెల్లంల సర్పంచ్ చిరుమర్తి ధర్మయ్య, ఉప సర్పంచ్ నల్లబోతు సత్తయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకులు వెల్లంల అంజిరెడ్డి,పల్లె నరేందర్ రెడ్డి,సోమనబోయిన యాదయ్య, కోమటిరెడ్డి బ్రదర్స్ సోషల్ మీడియా ఇన్చార్జ్ గడుసు శశిధర్ రెడ్డి, మైల యాదయ్య, వార్డు మెంబర్లు ఈపూరి నరసింహ, బొడిగె స్వామి,సోమనబోయిన మధు, సోమనబోయిన నాగరాజు, యూత్ కాంగ్రెస్ నాయకులుబింగి శ్రీను,సోమనబోయిన లక్ష్మణ్,మిర్యాల గోవర్ధన్,సోమనబోయిన స్వామి,విశ్వనాధుల గణేష్,పులిజాల చింటూ, సోమనబోయిన సత్య నారాయణ,కల్లూరి వినోద్ సోమనబోయిన మహేష్, బొప్పని జానీ తదితరులు పాల్గొన్నారు.



## అమరవీరుల యాదిలో జిఎంపిఎస్ రాష్ట్ర స్ఫూర్తియాత్రను జయప్రదం చేయండి

సూర్యాపేట జిల్లా ప్రతినిధి జులై 08(ప్రజాజ్యోతి): గొర్రెల,మేకల పెంపకం దారుల సంఘం ఏర్పడి 30 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా అమరవీరుల యాదిలో రాష్ట్ర స్పూర్తి యాత్ర ఈనెల9,10 తేదీలలో సూర్యాపేట సూర్యాపేట జిల్లాలో జరుగుతుం దని ఈ యాత్రను గొర్రెల,మేకల పెంపకం దారులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ప్రముఖ వైద్యులు డాక్టర్ ఊర రామ్మూర్తి యాదవ్ పిలుపుని చ్చారు.బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని వాణిజ్య భవన్ సెంటర్ లో ఈ నెల 9,10 తేదీలలో సూర్యాపేట జిల్లాలో జరిగే అమరవీరుల స్ఫూర్తి యాత్ర కరపత్రాన్ని ఆయన ఆవిష్కరించి మాట్లాడారు.తెలంగాణ రాష్ట్రంలో గొర్రెల,మేకల పెంపకం దారుల సమస్యల పరిష్కారం కోసం అనేక పోరాటాలు నిర్వహించిన చరిత్ర జిఎంపిఎస్ కు ఉందన్నారు.సంఘం పోరాట ఫలితంగా 559,1016 వంటి జీవోలు సాధించుకో వడం జరిగిందన్నారు.ఈ 30 ఏళ్ల



ప్రస్థానంలో గొర్రెల కాపరుల హక్కుల కోసం పోరాడిన అమరులైన 8 మంది అమరవీరుల కుటుంబాలను పరామర్శించడం అభినంద నీయం అన్నారు.గొర్రెల కాపరులకు 50 సంవత్సరాలకే పింఛన్ ఇవ్వాలన్నారు.ప్ర మాదం వల్ల చనిపోయిన గొర్రెల కాపరుల కుటుంబానికి ప్రభుత్వం 10 లక్షల రూపాయలు ఎక్స్రేసియా చెల్లించాలన్నారు.ఎండకు ఎండి,వానకు తడిసి పుట్టల్లో,గుట్టల్లో పడుకుంటూ ప్రమాదాలకు గురవుతున్న గొర్రెల కాపరుల బతుకులు ఘోరంగా ఉన్నాయన్నారు.మూగ జీవాలకు మందల వద్దని వైద్యం అందించాల న్నారు.పాలకులు ఎందరో మారిన గొర్రెల,మేకల పెంపకం దారుల బ్రతుకులు మాత్రం మారలేదన్నారు.తమ హక్కుల సాధన కోసం గొర్రెల మేకల పెంపకం దారులు ఐక్యంగా ఉద్యమించాలని పిలుపుని చ్చారు.గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం మాజీ జిల్లా నాయకులు మట్టిపెల్లి సైదులు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం మాజీ జిల్లా నాయకులు వజ్జ వీరయ్య యాదవ్,జి ఎం పి ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పుల రమేష్,యాదవ ఉద్యోగుల సంఘం మాజీ అధ్యక్షులు బయ్య మల్లికార్జున యాదవ్,టాప్రా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మన్నె యాదగిరి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు పులుసు సత్యం, జిఎంపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి కంచు గట్ల శ్రీనివాస్, రజిక సంఘం జిల్లా నాయకులు కూసు బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు నాణ్యమైన వ్యవసాయ ఇన్‌పుట్లు అందించడంలో పీఏసీఎస్ కీలక పాత్ర పోషించాలి: దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

కొండమల్లెపల్లి, జులై 8, (ప్రజాజ్యోతి): కొండమల్లెపల్లి రైతు సేవా సహకార సంఘం (పీఏసీఎస్) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫర్టిలైజర్స్, పెస్టిసైడ్స్, సీడ్స్ రిటైల్ ఔట్‌లెట్‌ను దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రైతుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని ఈ రిటైల్ ఔట్‌లెట్‌ను ఏర్పాటు చేయడం అభినందనీయమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రైతులకు అవసరమైన అన్ని వ్యవసాయ సేవలను ఒకేచోట పారదర్శకంగా, సరసమైన ధరలకు అందిస్తూ సహకార సంఘం ఆదర్శంగా నిలవాలని





మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు సకాలంలో అందించడం ద్వారా వారి వ్యవసాయాభివృద్ధికి తోడ్పడాలని అన్నారు. రైతులు నకిలీ వ్యవసాయ ఇన్‌పుట్ల బారిన పడకుండా సహకార సంఘాల ద్వారా నాణ్యమైన ఉత్పత్తులను అందుబాటులో ఉంచాలని సూచించారు.పీఏసీఎస్ చైర్మన్ డా. దూదిపాల వేణుధర్ రెడ్డి ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పున్న కైలాష్ నేత, దేవరకొండ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవరెడ్డి, నల్లగొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ ఎంఏ సిరాజ్ ఖాన్, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## తొగర్రాయిలో ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం

### కృష్ణన్న పోరాటాల ఫలితమే నేటి సంక్షేమ పథకాలు: ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ నాయకులు

కోదాడ రూరల్, జులై 8 (ప్రజాజ్యోతి): కోదాడ మండలం తొగర్రాయి గ్రామంలో మాదిగ



రిజర్వేషన్ పోరాట సమితి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ వేడుకలకు యలమర్తి వెంకటేశ్వర్లు మాదిగ అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథిగా విచ్చేసిన మాదిగ ఉద్యోగుల సమాఖ్య జిల్లా నాయకులు యలమర్తి శౌరి ఎమ్మార్పీఎస్ జెండాను ఆవిష్కరించారు.ఈ సంధర్బంగా కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మార్పీఎస్ మరియు మహాజన సోషలిస్ట్ పార్టీ రాష్ట్ర నాయకులు కొండపల్లి ఆంజనేయులు మాదిగ, యలమర్తి రాము మాదిగలు ప్రసంగిస్తూ, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ సమాజానికి చేసిన అసమాన సేవలను కొనియాడారు.




కృష్ణన్న చేసిన అలుపెరుగని పోరాటాల ఫలితంగానే ఈరోజు సమాజంలో వికలాంగులకు నాలుగు వేల రూపాయల పింఛను, వృద్ధులకు, వితంతువులకు రెండు వేల రూపాయల పింఛను అందుతున్నాయని గుర్తుచేశారు. ఉమ్మడి రాష్ట్రంలో ఆరోగ్యశ్రీ పథకం సాధనతో పాటు, మరెన్నో ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేసిన మహోన్నత నాయకుడు మందకృష్ణ మాదిగ అని వారు కొనియాడారు.
ఈ ఘనమైన ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో ఎనిమిదో వార్డు సభ్యురాలు కొండపల్లి నాగమ్మ లచ్చయ్య, ఏడో వార్డు సభ్యుడు చెడపంగు కిషోర్, ప్రముఖ నాయకులు మంద శంబయ్య, యలమర్తి సహదేవ, ఎంఎస్పీ గ్రామ శాఖ అధ్యక్షులు కొండపల్లి మనీ, యలమర్తి వెంకట్నారయణ, యలమర్తి నాగరాజు, యలమర్తి వెంకటేశ్వర్లు, యలమర్తి చింటు విజయ్, యలమర్తి ఆదాము, యలమర్తి వీరబాబు, మంద రాంబాబు, మంద చంద్రశేఖర్, యలమర్తి సుదర్శన్, కలకొండ బాబురావు, మంద నాగన్న, కరుపాటి సురేష్, యలమర్తి సైదులు, కొండపల్లి సత్తయ్య తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## పాలకవీడులో పిఆర్టియు సభ్యత్వ నమోదు కార్యక్రమం

పాలకవీడు, జులై 8(ప్రజా జ్యోతి ): పాలకవీడు మండల పిఆర్టియు మండల శాఖ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం మండల శాఖ అధ్యక్షులు



కొండ బాలకృష్ణ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ప్రధాన కార్యదర్శి తీగల నరేష్ మాట్లాడుతూ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాడుతున్న సంఘంగా పిఆర్టియు నిలుస్తోందని తెలిపారు. ఉపాధ్యాయుల సంక్షేమం, హక్కుల పరిరక్షణతో పాటు అభివృద్ధికి తోడ్పడుతున్న పిఆర్టియు సంఘాన్ని బలోపేతం చేస్తున్న సభ్యులందరికీ అభినందనలు తెలిపారు. జూలై 15 నుంచి ఉపాధ్యాయులకు ఈహెచ్ఎస్ కార్డులు అందనున్నాయని, అలాగే పిఆర్సి అమలు, పాత పెన్షన్ విధానం సాధన కోసం సంఘం తరపున కార్యాచరణ కొనసాగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ పాలకవీడు గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు ఇంజమూరి కాటయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ యూసుఫ్, అనంతగిరి మండల శాఖ అధ్యక్షులు మహమ్మద్ జహీర్, మండల శాఖ ప్రధాన కార్యదర్శి గంధం ధర్మరాజు, రాష్ట్ర శాఖ బాధ్యులు ప్రగడ శేఖర్, పిఆర్టియు సీనియర్ సభ్యులు మొక్క రమేష్, నాగరాజు, క్రాంతి, తిరుపతి, వినోద్, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గస్థాయి రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయండి

### –మండల కార్యదర్శి చింతపల్లి బయన్న

నార్కట్ పల్లి, జులై 8 ( ప్రజా జ్యోతి ): ఈనెల 9వ తేది న నకరేకల్ లో నర్ర రాఘవరెడ్డి స్మారక భవన్లో జరిగే సిపిఐ(ఎం) పార్టీ నియోజకవర్గస్థాయి రాజకీయ శిక్షణ



తరగతులను జయప్రదం చేయాలని కోరారు. ఈ క్లాసులకు పార్టీ శాఖ సభ్యులు, మండల కమిటీ సభ్యులు, జిల్లా కమిటీ సభ్యులు, ప్రజాసంఘాల బాధ్యులు హాజరు కావలెను ఈ క్లాసులు భవిష్యత్తులో ప్రజా ఉద్యమాలకు దోహదపడేందుకు ఉపయోగపడతాయని అన్నారు ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు చెరుకు పెద్దులు, కొప్పు శ్రవణ్,దండు రవి,ఆమనగంటి ఐలయ్య, వార్డు మెంబర్ మంద గిరి పాల్గొన్నారు.

## సర్ సవరణ ప్రక్రియపై అఖిలపక్ష సమావేశం..

హాలియా,జూలై8(ప్రజా జ్యోతి) కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నాగార్జునసాగర్ ఎన్నికల అధికారి నిడమానూరు తహసిల్దార్ జంగాల కృష్ణయ్య



అఖిలపక్ష రాజకీయ పార్టీ నాయకులతో ప్రత్యేక సమగ్ర ఓటర్ జాబితా ( సర్) సవరణపై బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయ పార్టీల ప్రతినిధులు తమ బూతులు ఏజెంట్లు ( బిఎల్ఎ) ద్వారా ప్రతి ఓటరుకు ఏ న్యూమరేషన్ ఫారం అందే విధంగా చూడాలని,పూర్తిచేసిన వివరాలను వెంటనే బిఎల్ఓలకు సమర్పించాలని స్పష్టం చేశారు. లేనియెడల ఓటు హక్కు కోల్పోయే అవకాశం ఉందని హెచ్చరించారు.అనంతరం హాలియా మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి మాట్లాడుతూ ఒకే కుటుంబానికి చెందిన ఓటర్ల పేర్లు వేరువేరు పోలింగ్ బూతులలో ఉండడం వలన ఓటర్లు తీవ్ర ఇబ్బందులు పడుతు న్నారని వారందరికీ ఒకే బూతులో ఓటు హక్కు వచ్చేలా చర్యలు తీసుకోవాలని ఎన్నికల అధికారికి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో నాగార్జునసాగర్ నియోజకవర్గ అఖిలపక్ష పార్టీల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ సీఎం వైఎస్సార్ జయంతి వేడుకలు

భూదాన్ పోచంపల్లి, జూలై 8 (ప్రజాజ్యోతి): దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ జయంతి సందర్భంగా భూదాన్ పోచంపల్లి మండలంలో కాంగ్రెస్ నాయకులు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మహానేత



వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం కేక్ కట్ చేసి ఆయన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు ఉప్పునూతల వెంకటేష్ యాదవ్ మాట్లాడుతూ, ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్, రైతు సంక్షేమం వంటి పథకాలతో పేదల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన ప్రజానాయకుడు వైఎస్సార్ అని కొనియాడారు. ఆయన ఆశయాల సాధనకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గోసుకొండ సర్పంచ్ మునుకుంట్ల నరేష్ గౌడ్, పడాల సతీష్ చారి, బద్దం రాజేశ్వర్ గౌడ్, కేసారం సురేందర్ రెడ్డి, గుత్తి బాలశంకర్, శాపాక శంకర్, రేవెల్లి యాదగిరి, కోట బాలకృష్ణ, సురేందర్, కళ్లెం సాయిలు, బైరు శివాజీ గౌడ్, గుండ్ల శ్రీరాములు, కుందారపు మల్లేష్, పాలకూర్ల ఉపేందర్, పున్న నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బడికి రూ.1.20 కోట్ల చేయూత

☆ గుమ్మడిదల జెడ్పీ పాఠశాలకు అదనపు తరగతి గదులు

☆ మిత్రుడి సీఎస్ఆర్ నిధులతో నిర్మాణం ☆ పనులను పరిశీలించిన చిమ్ముల గోవర్ధన్ రెడ్డి

**గుమ్మడిదల, (ప్రజాజ్యోతి):** ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యా ను అందించాలనే లక్ష్యంతో గుమ్మడిదల జెడ్పీ ఉన్నత పాఠశాలకు రూ.1.20 కోట్ల సీఎస్ఆర్ నిధులతో అదనపు తరగతి గదుల నిర్మాణం చేపట్టినట్లు బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, సీజీఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి తెలిపారు. గురువారం నిర్మాణ పనులను పరిశీలించారు. నాణ్యతలో రాజీ లేకుండా నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. మిత్రుడి ఎన్‌సీసీ సంస్థ సహకారంతో సమీకరించిన





సీఎస్ఆర్ నిధుల్లో తొలి విడతగా రూ.80 లక్షలు, రెండో విడతగా రూ.40 లక్షలతో నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. ఈ తరగతి గదులు అందుబాటులోకి వస్తే విద్యార్థులకు మెరుగైన విద్యా సౌకర్యాలు లభిస్తాయని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ స్థాయి మౌలిక వసతులతో తీర్చిదిద్దడమే తమ లక్ష్యమన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు కూడా నాణ్యమైన విద్యను అభ్యసించేలా అవసరమైన సదుపాయాలు కల్పించేందుకు తన వంతు కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. సీజీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్య, వైద్యం, సామాజిక సంక్షేమ రంగాల్లో ఇప్పటికే పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, భవిష్యత్తులోనూ సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలను మరింత విస్తృతంగా చేపడతామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి సామాజిక బాధ్యతతో సంస్థలు, దాతలు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు.

# నేడే సంగారెడ్డిలో టీయూడబ్ల్యూజే (ఐజేయు)జర్నలిస్టుల మహాసభ!

☆ ముఖ్యఅతిథిగా హాజరవుతున్న మంత్రి రాజనర్సింహ పాల్గొంటున్న పలువురు ప్రముఖులు

**సంగారెడ్డి ప్రజా జ్యోతి ప్రతినిధి:** జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలో టియుడబ్ల్యూజే(ఐజేయు) జిల్లా మహాసభను గురువారం భారీ ఎత్తున నిర్వహిస్తున్నామని రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం ఏ కే పైసల్, జిల్లా అధ్యక్షుడు బందారు యాదగిరి , జిల్లా ప్రధాన కార్యదర్శి విష్ణు ప్రసాద్ తెలిపారు. ఈ మహాసభకు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ తో పాటు ఎంపీలు రఘునందన్ రావు సురేష్ షెత్కార్, ఎమ్మెల్సీ అంజిరెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ టి జి ఐ సి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి హాజరవుతున్నారని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తో పాటు జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఈ సమావేశానికి హాజరవుతున్నట్లు వివరించారు.రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ్ నారాయణ కూడా పాల్గొంటున్నారని చెప్పారు.ప్రతి జర్నలిస్టు సంక్షేమమే లక్ష్యంగా ఈ మహాసభను జరుపుతున్నట్లు వారు తెలిపారు. సంగారెడ్డి జిల్లాకు గొప్ప చరిత్ర ఉందని, సంగారెడ్డి జర్నలిస్టులు పోరాట యోధులని అన్నారు. గతంలో జర్నలిస్టులను ఇబ్బంది పెట్టిన వారిపై నిరంతరం పోరాటం చేశామని చెప్పారు.అదే సమయంలో ప్రతి జర్నలిస్టు సంక్షేమానికి తమ సంఘం పాటుపడిందని వెల్లడించారు. జిల్లాలోని జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావడం లక్ష్యంగా ఈ సభను నిర్వహిస్తున్నామని అన్నారు. చాలామంది అర్హులైన జర్నలిస్టులకు ఇంటి స్థలాలు ఇంకా రాలేదని, హెల్త్ కార్డు సమస్య ఇంకా పెండింగ్ లోనే ఉ



ందని చెప్పారు. ఉద్యోగ భద్రత కూడా లేకుండా పోయిందని అన్నారు. వీటన్నిటిపై తమ సంఘం నిరంతరం పోరాటం చేస్తుందని తెలిపారు. జర్నలిస్టుల పక్షాన అలుపెరుగకుండా పోరాడుతున్నామని వివరించారు. గతంలో తమ యూనియన్ పోరాట ఫలితంగానే గ్రామీణ ప్రాంత జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు వచ్చాయని, బస్సు పాసులు అందాయని, ఇంటి స్థలాలు కూడా చాలామందికి ఇప్పటికే వచ్చాయని పేర్కొన్నారు.మిగిలిన వాళ్లకు కూడా సంక్షేమ ఫలాలు అందాలంటే యూనియన్ ను మరింత బలోపేతం చేయాల్సి ఉన్నదని చెప్పారు. ఐక్య పోరాటాలు మాత్రమే శరణ్యం అని అన్నారు.అనారోగ్యంతో బాధపడుతున్న ఇద్దరు పాత్రికేయులకు పదివేల చొప్పున ఆర్థిక సాయం అందజేశామని ప్రకటించారు. జిల్లాలోని పాత్రికేయుల సమస్యల పరిష్కారమే తమ యూనియన్ లక్ష్యం అని వెల్లడించారు. అంతేకాకుండా ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా, చిన్న మధ్య తరహా పత్రికలు, ఉర్దూ పత్రికలు,కేబుల్ టీవీ, ఫోటోగ్రాఫర్లు ,వీడియో గ్రాఫర్లు దశాబ్దాలుగా ఈ వృత్తినే నమ్ముకుని జీవిస్తున్నారని అన్నారు. వారందరికీ ఈ మహాసభ ద్వారా భరోసా కల్పించనున్నట్లు చెప్పారు. అర్హులైన వారందరికీ ఇంటి స్థలం, హెల్త్ కార్డు, అక్రిడేషన్ కార్డులను సాధించడం జరుగుతుందన్నారు. మహాసభ నిర్వహణకు ఆహ్వాన కమిటీ, రిజిస్ట్రేషన్ కమిటీ, ఫుడ్ కమిటీ, వేదిక అలంకరణ కమిటీలను ఏర్పాటు చేశామన్నారు. గురువారం ఉదయం 11 గంటలకు ఖచ్చితంగా సమావేశం ప్రారంభం అవుతుందని అన్నారు.అన్ని మండలాల నుంచి నియోజకవర్గ కేంద్రాల నుంచి పెద్ద ఎత్తున పాత్రికేయులు తరలి కావాలని కోరారు. ఈ మేరకు ఆయా ప్రాంతాలలో సమన్వయం చేసుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. అన్ని విభాగాల జర్నలిస్టుల ఐక్యతకు పాటుపడుతూ, వారి సంక్షేమానికి కృషి చేస్తున్నామని వివరించారు.

## కల్హేర్‌లో ఘనంగా

# మొహర్రం కౌడీ పీర్ల వేడుకలు నిర్వహణ

**కల్హేర్, జూలై 8: ప్రజాజ్యోతి** కల్హేర్ మండల కేంద్రంలో మొహర్రం వేడుకలను భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా కౌడి పీర్లను తయారు చేసి ఇనాందార్ గల్లీ నుంచి మీది గల్లీ వరకు ఘనంగా ఊరేగింపు నిర్వహించారు. ఊరేగింపు సందర్భంగా బసవేశ్వర చౌక్ వద్ద యువకులు పీర్లను భుజాన ఎత్తుకుని విన్యాసాలు ప్రదర్శించారు. సంప్రదాయ నృత్యాలు, దప్పుల వాయిద్యాల నడుమ సాగిన ఈ కార్యక్రమం స్థానికులను విశేషంగా ఆకట్టుకుంది. వేడుకలను తిలకించేందుకు పెద్ద సంఖ్యలో ప్రజలు తరలివచ్చారు. మొహర్రం ఉత్సవాల సందడితో కల్హేర్ మండల కేంద్రం కళకళలాడగా, వేడుకలు



ప్రశాంత వాతావరణంలో స్థానిక పోలీసులు సహాయ సహకారాలు మరియు నూతన యువ నాయకులైన సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యుల సీనియర్ కాంగ్రెస్ నాయకులఆధ్వర్యంలో కౌడి పీర్ల మొహరం పండుగ విజయవంతంగా ముగిశాయి.

# ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన మహానేత వైఎస్సార్

☆ జోగిపేటలో గనంగా 77వ జయంతి వేడుకలు ☆ వైఎస్ సంక్షేమ పాలనను స్మరించుకున్న కాంగ్రెస్ నాయకులు

**అందోలు, (ప్రజాజ్యోతి):** ప్రజా సంక్షేమానికి ప్రతీకగా, రైతు--పేదల ఆత్మీయ నాయకుడిగా కోట్లాది మంది అభిమానాన్ని చూరగొన్న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి 77వ జయంతిని జోగిపేటలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని స్వర్గీయ సిలారపు రాజనరసింహ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన వేడుకల్లో నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వైఎస్సార్ ప్రజా సంక్షేమ పాలన, అభివృద్ధి దార్శనికతను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆందోల్--జోగిపేట మున్సిపల్ చైర్మన్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ, వైఎస్సార్ ప్రజల మనిషిగా చరిత్రలో నిలిచిపోయారని అన్నారు. అధికారంలోకి వచ్చిన తొలి రోజే రైతులకు రుణమాఫీ ప్రకటించి వ్యవసాయ రంగానికి భరోసా కల్పించిన నాయకుడు ఆయనేనని పేర్కొన్నారు. వ్యవసాయాన్ని పండుగలా మార్చాలనే సంకల్పంతో ఉమ్మడి రాష్ట్రంలో జలయజ్ఞాన్ని చేపట్టి సాగునీటి ప్రాజెక్టులకు ప్రాధాన్యత



ఇచ్చారని గుర్తుచేశారు. పేదల ఆరోగ్య రక్షణ కోసం ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రవేశపెట్టి లక్షలాది కుటుంబాలకు కార్పొరేట్ వైద్యాన్ని అందుబాటులోకి తీసుకువచ్చారని, ఉన్నత విద్య అభ్యసించే పేద విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ అమలు చేసి వారి భవిష్యత్తుకు బాటలు వేసిన దూరదృష్టి కలిగిన నాయకుడు వైఎస్సార్ అని కొనియాడారు. మహాపాదయాత్ర ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల కష్టసుఖాలను ప్రత్యక్షంగా తెలుసుకుని వాటి పరిష్కారానికి పాలనను మలిచిన అరుదైన ప్రజానాయకుడు వైఎస్సార్ అని కృష్ణారెడ్డి పేర్కొన్నారు. అభివృద్ధి, సంక్షేమం రెండింటినీ సమానంగా ముందుకు తీసుకెళ్లిన నాయకుడిగా ఆయన ప్రజల గుండెల్లో శాశ్వత స్థానం సంపాదించుకున్నారని అన్నారు. ఇలాంటి మహానేత నేడు మన మధ్య లేకపోవడం రాష్ట్రానికి తీరని లోటు. ఆయన 77వ జయంతిని జోగిపేటలో పార్టీ నాయకులు, కార్యకర్తలంతా పండుగ వాతావరణంలో నిర్వహించడం సంతోషకరమైన విషయం. వైఎస్సార్ ఆశయాలు, ప్రజా సంక్షేమ సిద్ధాంతాలు నేటి తరానికి స్ఫూర్తిగా నిలుస్తున్నాయి అని కృష్ణారెడ్డి తెలిపారు.కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు వైఎస్సార్ చూపిన ప్రజాసేవా మార్గంలో నడుస్తూ ప్రజల కోసం నిరంతరం పనిచేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ చిట్టిబాబు, కాంగ్రెస్ పార్టీ పట్టణ బాధ్యులు వెంకటేశం, పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని మహానేతకు ఘన నివాళులు అర్పించారు.

# ఈనెల 18న సంగారెడ్డి జిల్లాలో ప్రత్యేక లోక్ అదాలత్

**సంగారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి:** జాతీయ, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థల ఆదేశాల మేరకు సంగారెడ్డి జిల్లాలో ఈనెల 18వ తేదీన ప్రత్యేక లోక్ అదాలత్ నిర్వహించనున్నారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ జి. భవాని చంద్ర ఈ విషయాన్ని అధికారికంగా వెల్లడించారు.ముఖ్యంగా దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న చెక్ బౌన్స్ కేసులను (నెగోషియబుల్ ఇన్‌స్ట్రుమెంట్స్ యాక్ట్ సెక్షన్ 138) రాజీ మార్గంలో, త్వరితగతిన పరిష్కరించడమే లక్ష్యంగా సంగారెడ్డి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఈ ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు.ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ మాట్లాడుతూ... చెక్ బౌన్స్ కేసుల్లోని ఫిర్యాదుదారులు, ప్రత్యర్థులు పరస్పర అంగీకారంతో రాజీకి వస్తే చాలా తక్కువ సమయంలోనే కేసులను ముగించుకోవచ్చని తెలిపారు. లోక్ అదాలత్ ద్వారా సమయం, ధనం ఆదా అవ్వడమే కాకుండా, మనశ్శాంతి లభిస్తుందని.. కోర్టుల చుట్టూ తిరిగే దీర్ఘకాలిక



వివాదాలకు శాశ్వతంగా ముగింపు పడవచ్చని ఆమె పేర్కొన్నారు.కాబట్టి, జిల్లా పరిధిలో చెక్ బౌన్స్ కేసులతో ఇబ్బంది పడుతున్న పక్షకారులు (బాధితులు, నిందితులు) అందరూ ఈనెల 18న జరిగే ప్రత్యేక లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలనుకునే వారు సంబంధిత కోర్టును గానీ, లేదా సంగారెడ్డిలోని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయాన్ని గానీ సంప్రదించి పూర్తి వివరాలు తెలుసుకోవచ్చని న్యాయమూర్తి సూచించారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియలో ప్రజలందరూ భాగస్వాములు కావాలి

☆ బీజేపీ మండల అధ్యక్షుడు ఈర్ల రాజు ముదిరాజ్

**అమీన్‌పూర్ (ప్రజాజ్యోతి)** భారత ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో ప్రజలందరూ చురుకుగా పాల్గొని తమ ఓటరు వివరాలను సక్రమంగా నమోదు చేసుకోవాలని అమీన్ పూర్ బీజేపీ మండల అధ్యక్షుడు ఈర్ల రాజు ముదిరాజ్ పిలుపునిచ్చారు. పటాన్‌చెరు నియోజకవర్గంలోని పటేల్‌గూడా సీఎంసీ కార్యాలయంలో గురువారం నిర్వహించిన ఎస్ఐఆర్ ఫారాల స్వీకరణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. పటేల్‌గూడా గ్రామ పరిధిలోని ఎనిమిది పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన బూత్ లెవల్ అధికారులు (బీఎల్‌వోలు), బీజేపీ బీఎల్ఏ-2 ప్రతినిధులతో కలిసి ఓటర్ల నుంచి ఎస్ఐఆర్ దరఖాస్తులను స్వీకరించారు. ఫారాలను సక్రమంగా నింపించడంతో పాటు అవసరమైన వివరాలను పరిశీలించి, ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం ప్రక్రియ నిర్వహించేలా సూచనలు చేశారు. ఓటర్లకు ఎదురయ్యే సందేహాలను నివృత్తి చేస్తూ, అర్హులైన ప్రతి ఒక్కరూ తమ వివరాలను సకాలంలో నమోదు చేసుకోవాలని అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఈర్ల రాజు ముదిరాజ్ మాట్లాడుతూ, ఓటు హక్కు ప్రతి భారత పౌరుడికి





రాజ్యాంగం కల్పించిన విలువైన హక్కు అని పేర్కొన్నారు. ఎస్ఐఆర్ కార్యక్రమం ద్వారా ఓటరు జాబితా మరింత పారదర్శకంగా, ఖచ్చితంగా రూపుదిద్దుకుంటుందని తెలిపారు. అర్హులైన ప్రతి ఓటరు ఫారాన్ని సకాలంలో సమర్పించి ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయాలని కోరారు.

## కృష్ణాపూర్‌లో ఎస్ఐఆర్

# ప్రక్రియను వేగవంతం చేయాలి

☆ సబ్ కలెక్టర్ ఉమాహారతి



**కల్హేర్. 8.జూలై. ప్రజాజ్యోతి** సంగారెడ్డి జిల్లాలోని కల్హేర్ మండలం కృష్ణాపూర్ గ్రామంలో జరుగుతున్న ఎస్ఐఆర్ (సర్ ) ప్రక్రియను నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమాహారతి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ, సేకరణ పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేసి లక్ష్యాలను సకాలంలో సాధించాలని బీఎల్ఎలకు సూచించారు. కార్యక్రమంలో తహశీల్దార్ శివ శ్రీనివాస్, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన గ్రంథాలయ భవన పరిసరాలను పరిశీలించిన

# సంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య

**కల్హ ర్. 8.జూలై. ప్రజాజ్యోతి.** సంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా జి. అంజయ్య బ . గ్రంథాలయాల అభివృద్ధి, యువతకు పోటీ పరీక్షల కోసం మెరుగైన వసతులు కల్పించడం, ఆధునిక సౌకర్యాలను అందుబాటులోకి తీసుకురావడం లక్ష్యంగా చర్యలు చేపడుతున్నారు. జిల్లా వ్యాప్తంగా గ్రంథాలయ సేవలను ప్రజలకు మరింత చేరువ చేసే దిశగా కార్యక్రమాలను కొనసాగిస్తున్నారు. నూతన గ్రంథాలయ భవనానికి త్వరలో ప్రారంభోత్సవానికి స్థానిక నారాయణఖేడ్ శాసనసభ్యులు చేతులు మీదుగా ప్రారంభిస్తామని జిల్లా గ్రంథాల సంస్థ చైర్మన్ జి అంజయ్య తెలిపారు జిల్లా గ్రంథాలయ సెక్రటరీ మనోజ్



కుమార్ .మాజీ సర్పంచ్ బూర్గుల పోచయ్య. సీనియర్ కాంగ్రెస్ నాయకుడు. గైని దేవదాస్ తడిగురి సంగప్ప. సీనియర్ కాంగ్రెస్ లీడర్ గంపల బాషన్నా.. స్థాని క.కల్హ ర్ గ్రంథాలయ అధికారిని తదితరులు పాల్గొన్నారు.


## స్ట్రీట్ ఫుడ్ వ్యాపారులతో సరదాగా

# ముచ్చటించిన సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్

**సంగారెడ్డి ప్రజా జ్యోతి:** అందోల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ ఎస్ఐఆర్ అవగాహన కార్యక్రమంతో పాటు సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొనేదుకు వెళ్తున్న సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ సంగారెడ్డి శివారులోని జాతీయ రహదారి పక్కన ఉన్న ఓ స్ట్రీట్ ఫుడ్ స్టాల్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడి వ్యాపారులతో ఆప్యాయంగా మాట్లాడిన ఎమ్మెల్యే, రోజుకు ఎంత వ్యాపారం జరుగుతోంది.. వ్యాపారం ఎలా సాగుతోంది.. ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.. అని అడిగి తెలుసుకున్నారు. చిన్న వ్యాపారుల సమస్యలు, వారి జీవనోపాధిపై ఆసక్తిగా వివరాలు తెలుసుకోవడంతో వారు హర్షం వ్యక్తం చేశారు. తన ఫుడ్ స్టాల్‌కు ఎమ్మెల్యే చింత ప్రభాకర్ రావడం పట్ల వ్యాపారి ఆనందం వ్యక్తం చేశారు...ఎమ్మెల్యే ప్రస్తుత ప్రభుత్వం పనితీరు ఎలా ఉంది అని అడిగి తెలుసుకున్నారు. వ్యాపారి అసంతృప్తి వ్యక్తం చేశారు. “ఈ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల అంచనాలను అందుకోలేక పూర్తిగా విఫలమైంది. ప్రస్తుతం ఏ వర్గం ప్రజలు కూడా సంతృప్తిగా లేరని



,కేసీఆర్ పాలనలో అమలైన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు ఎంతో మేలు చేశాయి. మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందనే నమ్మకం ఉంది” అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సీడీసీ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ నరహరి రెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీధర్ రెడ్డి, లాడే మల్లేశం, మసూద్, శ్రవణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డు భద్రత

# చర్యలు చేపట్టిన పోలీసులు





**రాయికోడ్ జూలై 8 (ప్రజాజ్యోతి):** ప్రజల ప్రాణ భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో సింగితం గ్రామ పరిధిలోని ప్రమాదకర మలుపు (బ్లాక్ స్పాట్) వద్ద ప్రత్యేక రోడ్డు భద్రత చర్యలు చేపట్టారు.ఇటీవల ఇదే ప్రాంతంలో జరిగిన రోడ్డు ప్రమాదాన్ని దృష్టిలో ఉంచుకుని,ప్రమాదాల నివారణే లక్ష్యంగా పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టారు.వాహనదారులకు మలుపు స్పష్టంగా కనిపించేలా రహదారికి ఇరువైపులా పెరిగిన పొదలను తొలగించారు.అలాగే రోడ్డుపై ఉన్న గుంతలను ఎర్ర మట్టితో పూడ్చి,వాహనాల రాకపోకలకు అంతరాయం లేకుండా మార్గాన్ని సరిచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వాహనదారులు మలుపుల వద్ద వేగాన్ని నియంత్రించి అప్రమత్తంగా ప్రయాణించాలని,హెల్మెట్,సీటుబెల్ట్ వంటి భద్రతా నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు.ట్రాఫిక్ నియమాలను పాటించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు. ప్రజల ప్రాణ భద్రతే పోలీసు శాఖ ప్రధాన లక్ష్యమని,ప్రమాదాలకు ఆస్కారం ఉన్న ప్రాంతాలను గుర్తించి ఇలాంటి రోడ్డు భద్రత చర్యలను నిరంతరం కొనసాగిస్తామని ఎస్సై చైతన్య కిరణ్ పేర్కొన్నారు.

## ఎంజేపీ బీసీ బాలికల వసతి గృహంలో హెచ్‌పీవీ టీకాల కార్యక్రమం

# కల్హ ర్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ అధికారి డాక్టర్ జెహాభ

**కల్హేర్. 8.జూలై. ప్రజాజ్యోతి** 14.15.సంవత్సరాల ప్రతి యుక్త యువతి కచ్చితంగా హెచ్ పివి వ్యాక్సిన్ తీసుకోవలెను. సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కల్హ ర్ బాచుపల్లి గ్రామం పరిధిలో ఉన్న ఎంజేపీ బీసీ బాలికల వసతి గృహాన్ని సందర్శించి హెచ్‌పీవీ (హేజ.పి. వి ) వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని కొల్లేరు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ అధికారి డాక్టర్ జేబా ఆధ్వర్యంలో తన సిబ్బంది ద్వారా నిర్వహించారు. తల్లిదండ్రుల సమ్మతి మేరకు సుమారు 40 మంది విద్యార్థినులకు హెచ్‌పీవీ టీకాలు అందజేశారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది హెచ్‌పీవీ టీకా ప్రాముఖ్యత, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నివారణలో దీని పాత్ర గురించి విద్యార్థినులకు అవగాహన కల్పించారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడగా, వసతి గృహ సిబ్బంది, ప్రధానోపాధ్యాయురాలు.జి. విజయ లక్ష్మి మరియు ఉపాధ్యాయులు పూర్తి సహాయ సహకారాలు





అలాగే విద్యార్థినులు సహకారం. అందించడం వలన విజయవంతం చేయగలిగామని ఆమె తెలిపారు

# ట్రాక్టర్ బ్యాటరీ చోరీ

☆ నెల క్రితం గ్రామపంచాయతీ ట్రాక్టర్ బ్యాటరీ
☆ గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి



**మనోహరాబాద్, జూలై 08 ( ప్రజాజ్యోతి)** మండలంలోని కొండాపూర్ గ్రామంలో మంగళవారం అర్ధరాత్రి ఓ రైతు ట్రాక్టర్ బ్యాటరీ చివరికి గురైంది. గత మూడు నెలల క్రితం గ్రామపంచాయతీ ట్రాక్టర్ బ్యాటరీ చోరీ కాగా మరొక్కసారి నెల క్రితం గ్రామపంచాయతీ ట్రాక్టర్ బ్యాటరీ చోరైన విషయం అందరికీ తెలిసిందే. ట్రాక్టర్ తో జీవనోపాధిక ఆధారపడి బ్రతుకుతున్న రైతు నత్తి శ్రీనివాస్ ట్రాక్టర్ బ్యాటరీ మంగళవారం అర్ధరాత్రి చోరీకి గురైనట్లు శ్రీనివాస్ తెలిపారు. గ్రామంలోని పోచమ్మ ఆలయం వద్ద ట్రాక్టర్లు కార్లు పార్కింగ్ చేసి పెడుతుంటే గుర్తు తెలియని దుండగులు అంత కొత్తకాలంగా బ్యాటరీల చోరీల పాల్పడుతున్నారని ఆయన అన్నారు. గ్రామంలో సిసి కెమెరాలు అనగా లేకపోవడమే ఈ చోరీలకు పాల్పడుతున్నట్లు ఆరోపించారు. వెంటనే సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి జోరుకి పాల్పడే వారిని గుర్తించాలని రైతు నత్తి శ్రీనివాస్ కోరారు.

### తృటిలో తప్పిన విషాదం

# క్షేమంగా బయటపడిన ముగ్గురు వ్యక్తులు





**వెల్దుర్తి-మాసాయిపేట్ (ప్రజాజ్యోతి) జూలై 08** :మాసాయిపేట జాతీయ రహదారి--44పై మాసాయిపేట మండలం పంజాబ్ ధాబా సమీపంలో బుధవారం చోటుచేసుకున్న రోడ్డు ప్రమాదం తీవ్ర కలకలం రేపింది. నిర్మల్ నుంచి హైదరాబాద్ వైపు ప్రయాణిస్తున్న ఓ కారు వేగంగా వెళ్తూ ముందున్న టిప్పర్‌ను దాటే ప్రయత్నంలో అదుపు తప్పి డివైడర్‌ను బలంగా ఢీకొట్టింది. ఈ ఘటనలో కారులో ఉన్న డ్రైవర్ రాజుతో పాటు ధామోదర్, ప్రేమలత ప్రాణాపాయం నుంచి తృటిలో బయటపడ్డారు. ప్రమాదం ఎంత తీవ్రంగా కనిపించినా వారికి ఎలాంటి గాయాలు కాకపోవడం అందరినీ ఊరటకు గురి చేసింది. వీరు ఫిషరీస్ శాఖలో పనిచేస్తున్న ఉద్యోగులుగా సమాచారం.సమాచారం అందుకున్న జీఎంఆర్ హైవే పెట్రోలింగ్ బృందం, పోలీసులు వెంటనే ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. అనంతరం ముగ్గురినీ మరో వాహనంలో చేగుంట పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# సొసైటీ కార్యాలయంలో యూరియా పంపిణి

☆ సోసైటీ చైర్మన్ కన్నయ్య గారి హరి కృష్ణా రెడ్డి
☆ యాప్‌తో రైతులకు యూరియా ఇబ్బందులు ఎదురవుతున్నాయన్న చైర్మన్



**తొగుట, జులై 08 (ప్రజాజ్యోతి):** తొగుట మండలంలోని పిఎసిఎస్ కార్యాలయంలో రైతులకు యూరియాను సొసైటీ చైర్మన్ కన్నయ్య గారి హరికృష్ణారెడ్డి ఆధ్వర్యంలో బుదవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల సంక్షేమానికి సొసైటీ పెద్ద పీట వేస్తుందని, రైతులకు ఎప్పుడు సమస్య వచ్చిన సొసైటీ ముందుంటుందని పేర్కొన్నారు. యాప్ ద్వారా రైతులు యూరియా బుకింగ్ లో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అధికారులు దృష్టి సరించాలన్నారు. స్మార్ట్ ఫోన్ వాడడం తెలియని రైతులకు యూరియా బుకింగ్ విషయం లో అధికారులు అవగాహన కల్పించి యూరియాను అందించాలన్నారు. భూమి రికార్డులలో లేని రైతులకు యూరియా అందించడంలో క్లారిటీ ఇవ్వాలన్నారు. కౌలు రైతులకు యూరియా అందించడం లో ప్రభుత్వం స్పష్టమైన హామీ ఇవ్వాలని, రైతులకు అవసరమయ్యే యూరియాను పంపిణీ చేయడానికి సొసైటీ ఎల్లప్పుడు కృషి చేస్తుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కురుమ యాదగిరి, డైరెక్టర్లు మహిపాల్ రెడ్డి, శ్రీధర్, నారాయణరెడ్డి రైతులు తదితరులు పాల్గొన్నారు.

# దంత సమస్యలు ముందుగా గుర్తిస్తే సమస్యలు ఉండవు




**తొగుట, జులై 08 (ప్రజాజ్యోతి):** మనిషి ఆరోగ్యానికి నోటి పరిశుభ్రత ఎంతో ముఖ్యమని, దంత సంబంధిత సమస్యలను ముందుగా గుర్తిస్తే సమస్యలు ఉండవని ప్రముఖ దంత సంబంధిత వైద్యులు డాక్టర్ కడవేర్గు శ్రీకాంత్ సూచించారు. తొగుట మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో నీలకంఠ దంత వైద్యశాల సిద్దిపేట వారి ఆధ్వర్యంలో బుదవారం ఉచిత దంత వైద్య శిబిరంను గ్రామ సర్పంచ్ పాగాల శోభ కొండల్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు ఉపేందర్ హాస్పిటల్ సిబ్బంది ధనంజయ్ అరవింద్ పాల్గొని పాఠశాల లోని విద్యార్థులందరికీ దంత పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, డాక్టర్ కడవేర్గు శ్రీకాంత్ మాట్లాడుతూ సామాజికా దృక్పదం తో ప్రభుత్వ పాఠశాలలో వైద్య శిబిరం నిర్వహించి విద్యార్థులకు వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందించడం జరిగిందన్నారు. దంత సమస్య లు ముందు గా గుర్తిస్తే సమస్యలు తిరిగి పునరావృతం కాకుండా పరిష్కరించుకోవచ్చని సూచించారు. ఈ శిబిరంలో తొగుట గ్రామానికి చెందిన పలువురు దంత పరీక్షలు చేయించుకొని వైద్యుల సలహాల మేరకు మందుకు తీసుకొన్నారు.

# బూత్ నుంచి అసెంబ్లీ వరకు కమలం వికసించాలి

☆ తెలంగాణలో కమలం జెండా ఎగరడం ఖాయం ☆ కార్యకర్తలే విజయానికి బలమైన ఆయుధం
☆ కార్యకర్తలకు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వరగంటి రామ్మోహన్ గౌడ్ పిలుపు







**తూప్రాన్ (ప్రజాజ్యోతి) జూలై 08:** తెలంగాణలో రాబోయే రాజకీయ మార్పుకు బీజేపీనే కేంద్రబిందువవుతుందని, రాష్ట్ర ప్రజల ఆశలు కమలం వైపే ఉన్నాయని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వరగంటి రామ్మోహన్ గౌడ్ పేర్కొన్నారు.బుధవారం నర్సాపూర్‌లో నిర్వహించిన భారతీయ జనతా పార్టీ మెదక్ జిల్లా కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షుడు వాళ్దాస్ మల్లేష్ గౌడ్ అధ్యక్షతన ఉత్సాహంగా జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న వరగంటి రామ్మోహన్ గౌడ్ మాట్లాడుతూ, రానున్న ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీ విజయమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో మార్పు కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారని, ముఖ్యంగా యువత బీజేపీ సిద్ధాంతాలు, కేంద్ర ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాల పట్ల విశేష ఆసక్తి చూపుతోందని ఆయన తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రతి ఇంటికి, ప్రతి గ్రామానికి చేర్చే బాధ్యత కార్యకర్తలదేనని అన్నారు.పార్టీ బలోపేతానికి బూత్ స్థాయి నుంచే కార్యాచరణను మరింత వేగవంతం చేయాలని, ప్రజలతో నిరంతరం మమేకమై వారి విశ్వాసాన్ని గెలుచుకోవాలని సూచించారు. సమిష్టి కృషితో మెదక్ జిల్లాలో బీజేపీని మరింత శక్తివంతంగా తీర్చిదిద్దాలని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు వాళ్దాస్ మల్లేష్ గౌడ్, జిల్లా ఇన్‌చార్జ్ బొక్క నర్సింహారెడ్డి, జిల్లా నాయకులు, మండల అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వొకేషనల్ జాబ్ మేళాలో ఉద్యోగాలకు ఎంపికైన దుబ్బాక విద్యార్థులు

☆ హర్షం వ్యక్తం చేసిన కళాశాల ప్రిన్సిపల్ చంద్రయ్య





**దుబ్బాక ప్రతినిధి, జులై 08 (ప్రజా జ్యోతి)** వొకేషనల్ జాబ్ మేళాలో తమ కళాశాలకు చెందిన నలుగురు విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికయ్యారని దుబ్బాక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సీహెచ్ చంద్రయ్య తెలిపారు. మంగళవారం నాడు సికింద్రాబాద్ కస్తూర్బా గాంధీ బాలికల జూనియర్ కళాశాలలో నిర్వహించిన జాబ్ మేళాకు తమ కళాశాల నుంచి వొకేషనల్ గ్రూపులకు చెందిన విద్యార్థులు హాజరు కాగా ఆఫీస్ అసిస్టెంట్ షిప్, ఎలక్ట్రికల్ టెక్నీషియన్, కంప్యూటర్ సైన్స్ గ్రూపులకు చెందిన నలుగురు విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికయ్యారన్నారు. ఇంటర్మీడియట్ కమిషనర్ అభిలాష అభినవ్ చొరవతో ఈనెల 6, 7, 13, 14 తేదీల్లో వొకేషనల్ విద్యార్థులకు అప్రెంటిస్ షిప్ కమ్ జాబ్ మేళాలు కొనసాగుతున్నాయన్నారు. వివిధ సంస్థలు, పరిశ్రమలు ఆయా మేళాలకు విచ్చేసి, విద్యార్థులను ఎంపిక చేసుకుంటున్నాయని అన్నారు. అందులో భాగంగా మంగళవారం నాడు సికింద్రాబాద్ కస్తూర్బా గాంధీ బాలికల జూనియర్ కళాశాలలో ఈ మేళాకు హాజరైన తమ కళాశాల విద్యార్థులు నలుగురికి ఉద్యోగాలు వచ్చాయన్నారు. ఉద్యోగాలు పొందిన విద్యార్థులకు ప్రిన్సిపాల్ చంద్రయ్య, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కె. రవీందర్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. విద్యార్థులను ప్రోత్సహించిన సంబంధిత లెక్చరర్లను కూడా వారు అభినందించారు. అత్యధిక ఉపాధి అవకాశాలు కలిగిన వొకేషనల్ కోర్సులను విద్యార్థులు ఉపయోగించుకోవాలని వారు సూచించారు.

# మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించాలి

☆ డీఆర్డీఏ పీడీ జయదేవ్ ఆర్య







**గజ్వేల్ జూలై 08(ప్రజా జ్యోతి):** మహిళలు స్వయం ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకుని మహిళలు విజయవంతమైన వ్యాపారవేత్తలుగా ఎదగాలని డీఆర్డీఏ పీడీ జయదేవ్ ఆర్య సూచించారు.బుదవారం జగదేవ్‌పూర్ మండలం బీజీ వెంకటపూర్ గ్రామ పంచాయతీలో గ్రామీణ అభివృద్ధి సంస్థ డిఆర్డిఏ, ఆర్ఎస్ఈటిఐ, యూనియన్ బ్యాంక్, మారి స్వచ్ఛంద సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో గ్రామీణ మహిళలకు కుట్టు మిషన్ శిక్షణ తరగతులను జిల్లా డీఆర్డీఏ పీడీ జయదేవ్ ఆర్య,స్థానిక సర్పంచ్ చెక్కల పరమేశ్వర్ తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదగాలని, అన్ని రంగాల్లో ముందుండాలని ఆకాంక్షించారు. స్వయం ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకుని మహిళలు విజయవంతమైన వ్యాపారవేత్తలుగా ఎదగాలని సూచించారు. గ్రామీణ మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించడం,వారి కుటుంబ ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచడం,స్వయం సమృద్ధి సాధించేలా చేయడమే ఈ కుట్టు మిషన్ శిక్షణ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు.శిక్షణను పూర్తిగా సద్వినియోగం చేసుకుని నైపుణ్యాలను పెంపొందించుకోవాలని మహిళలకు పిలుపునిచ్చారు. మహిళలు తమకాలపై తాము నిలబడాలని ఆకాంక్షించారు. ప్రభుత్వం వివిధ సంస్థల అందిస్తున్న నైపుణ్య అభివృద్ధి శిక్షణాలను సద్వినియోగం చేసుకొని స్వయం ఉపాధి ద్వారా ఆదాయం పెంచుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో యూనియన్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ డైరెక్టర్ గేము నాయక్, కోఆర్డినేటర్ మొహమ్మద్ నజీమ్ అలీ, ఐకెపి ఏపిఎం గ్యార నర్సయ్య, ఈసి సుధాకర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బొద్దు నాయక్, ఉపసర్పంచ్ బాబు,వార్డు సభ్యులు మాధవి, బాలమణి, కనకమ్మ, బాలరాజు, యాదగిరి, రవి, సుధాకర్, జీపీవో శ్రీనివాస్, మారి సంస్థ ప్రతినిధులు కర్ణాకర్, మహేశ్వరి, ఐకెపి విఓఏ శంకర్, అంగన్‌వాడీ టీచర్ మంగమ్మ,ఆశా వర్కర్ సునీత, ఫీల్డ్ అసిస్టెంట్ నర్సింలు, వెంకటేష్, గ్రామ యువకులు, మహిళా సంఘాల సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఘనంగా వైఎస్ఆర్ 77వ జయంతి వేడుకలు

☆ వైయస్సార్ సేవలు మరువలేని ☆ వైయస్సార్ ఆశయాలను కొనసాగిద్దాం
☆ కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ పట్టణ అధ్యక్షులు మల్లు గారి రామచంద్ర రెడ్డి



**దుబ్బాక ప్రతినిధి, జూలై 08( ప్రజా జ్యోతి)** దుబ్బాక పట్టణ కేంద్రంలో వైఎస్ఆర్ 77వ జయంతి సందర్భంగా దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు దుబ్బాక మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లు గారి రామచంద్ర రెడ్డి ఆధ్వర్యంలో దివంగత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కలిసి వారి చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు మల్లు గారి రామ చంద్ర రెడ్డి మాట్లాడుతూ... రాజశేఖర్ రెడ్డి గారు 6 సార్లు శాసనసభ సభ్యులుగా 4 సార్లు లోక్ సభ సభ్యులుగా మొత్తంగా 10 సార్లు ప్రజలచే ఎన్నుకోబడిన ప్రజా నాయకుడని, 2004 నుండి 2009 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి 14 వ ముఖ్యమంత్రిగా పనిచేశారని, వారి పాలనలో ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ, జలయజ్ఞం, ఫీజు రీయింబర్స్ మెంట్ వంటి ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రజల మన్ననలు పొందారని వారి ఆశయాలను కొనసాగించటమే మనం వారికిచ్చే నివాళులు అని అన్నారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక మార్కెట్ కమిటీ చైర్మన్ కొంగరి రవి, కౌన్సిలర్లు తునికి సురేష్, శ్రీరామ్ సరస్వతి నరేందర్, ఐరేని అఖిల సాయి తేజ గౌడ్, జిల్లా అధికార ప్రతినిధి మచ్చ శ్రీనివాస్, సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు అనంతుల శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి కోమటిరెడ్డి పద్మా రెడ్డి, పిట్ల స్వామి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఆకుల భరత్, మట్ట కిషన్ రెడ్డి, నాయకులు కొండే స్వామి రెడ్డి, కీసర శ్రీనివాస్, కడవెరుగు గోపి, ఆకుల దేవేందర్, మహమ్మద్ సలీం, బిల్లా బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# దివంగత వైయస్సార్ సేవలు చిరస్మరణీయం

☆ రైతు దినోత్సవంగా వైయస్సార్ జన్మదినం
☆ అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి ☆ మాజీ ఎమ్మెల్యే తుంకుంట నర్సారెడ్డి



**గజ్వేల్ జూలై 08 (ప్రజా జ్యోతి):** దివంగత వైయస్సార్ సేవలు చిరస్మరణీయం కాగా, ఆయన జన్మదినాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం రైతు దినోత్సవంగా నిర్వహిస్తున్నట్లు గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూశీకుంట నర్సారెడ్డి పేర్కొన్నారు.బుధవారం మున్సిపల్ పరిధిలోని ప్రజ్ఞాపూర్ లో వైయస్సార్ జన్మదినాన్ని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, పీసీసీ నాయకులు నాయిని యాదగిరితో కలిసి ఆయన మాట్లాడారు.వైయస్సార్ ఇచ్చిన స్ఫూర్తితో సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రాన్ని అభివృద్ధిలో పరుగులు పెట్టిస్తున్నట్లు స్పష్టం చేశారు. ముఖ్యంగా పంట రుణమాఫీ, జలయజ్ఞం, రాజీవ్ ఆరోగ్యశ్రీ, ఫీజు రియంబర్స్ మెంట్, వ్యవసాయానికి ఉచిత విద్యుత్,ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వంటి సాహసోపేత నిర్ణయాలు తీసుకున్నట్లు గుర్తు చేశారు.అదే స్ఫూర్తితో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రూ 2 లక్షల పంట రుణమాఫీ, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, రైతు భరోసా, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం,పేదల ఇళ్లకు 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్ పంపిణీ, రూ.500లకే వంట గ్యాస్ సిలిండర్, పేదలకు సన్న బియ్యం,రేషన్ కార్డుల మంజూరి తదితర పథకాలతో పాటు రైతులు పండించిన ప్రతి పంటను కొనుగోలు చేయడం,సన్న ధాన్యానికి రూ.500 బోనస్,ఎరువులు బ్లాక్ మార్కెట్ తరలకుండా ప్రత్యేక యాప్ తో సాగుకు సరిపడా పంపిణీ తదితర అమలు చేస్తున్నట్లు తెలిపారు. అలాగే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి చక్కబెడుతూనే నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ నియామకాలు, ఆరోగ్యశ్రీతో రూ 10 లక్షల వరకు ఉచిత వైద్యం అందిస్తుండగా, గత ప్రభుత్వం చేసిన అప్పులకు వడ్డీలు చెల్లిస్తూ రాష్ట్రాన్ని సీఎం రేవంత్ రెడ్డి అన్ని రంగాల్లో తీర్చి దిద్దుతున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షులు అశోక్ రెడ్డి కౌన్సిలర్ రమేష్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుఖేందర్ రెడ్డి పట్టణ అధ్యక్షుడు కొండల్ రెడ్డి డీసీసీ ప్రధాన కార్యదర్శి శివలక్ష్మి సర్పంచులు గోపాల్ చెన్నారెడ్డి కర్ణాకర్ గుంటుకు శ్రీనివాస్ నక్క రాములు గౌడ్ కర్ణాకర్ రెడ్డి అక్కారం యాదగిరి జంగం రమేష్ గౌడ్ సమీర్ అజ్గర్ అజీజ్ సాయిలు మల్లేశం ప్రశాంత్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలను గాలికొదిలేసి ప్రభుత్వ భూముల

# కబ్జాలపై కాంగ్రెస్ నేతల కన్ను!

### మండిపడ్డ బిఆర్ఎస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి.



**అబ్దుల్లాపూర్ మెట్టు జూలై 08(ప్రజాజ్యోతి) :** దోచుకో దోచింది దాచుకో అన్నట్లుగా కాంగ్రెస్ పాలన కొనసాగుతుం దని రంగారెడ్డి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఇబ్రహీంపట్నం నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి కాంగ్రెస్ నాయకుల పై మండిపడ్డారు.అబ్దుల్లాపూర్‌మెట్ మండలం, తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని మునగనూర్ గ్రామంలో సర్వే నెం. 44లో కబ్జాకు గురైన రూ.200 కోట్ల విలువైన 12 ఎకరాల ప్రభుత్వ భూమిని బీఆర్ఎస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి పరిశీలించారు.అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ మునగనూర్ సర్వే నెం.44లో ఉన్న 12 ఎకరాల ప్రభుత్వ భూమి గత 70 సంవత్సరాలుగా ప్రభుత్వ రికార్డుల్లో ప్రభుత్వ భూమిగానే ఉన్నదని, తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో కొందరి దృష్టి ఈ భూమిపై పడుతుందని గుర్తించి ఇది ప్రభుత్వ భూమి అని బోర్డులు ఏర్పాటు చేయించాం.15 సంవత్సరాల పాటు ఒక్క అంగుళం కూడా ఆక్రమణకు గురికాకుండా ఈ భూమిని కాపాడాం. భవిష్యత్తులో కాలనీవాసుల అవసరాల కోసం వినియోగించాలని భావించాం.కానీ ప్రస్తుతం అధికారంలో ఉన్న ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి కొందరు అధికారులతో కుమ్మక్కై ప్రభుత్వ భూములను కబ్జాకు పాల్పడుతున్నారు.మొదట ఈ వ్యవహారంపై ఎంపీ, ఎమ్మెల్యే మధ్య విభేదాలు వచ్చినా,తర్వాత రాజీ కుదుర్చుకుని పక్కా ప్రణాళికతో కబ్జా చేశారు.ముందుగా కంబాలపల్లి సులోచన పేరుపై, అనంతరం గోపాల్ పేరుతో రాత్రికి రాత్రే అధికారులపై ఒత్తిడి తెచ్చి రిజిస్ట్రేషన్లు జరిపించారు. ఈ వ్యవహారం వెనుక ఎంపీ ఎమ్మెల్యే ఎమ్మెల్యే సోదరుడు కీలక పాత్ర పోషించారని, 15 సంవత్సరాలుగా ఎలాంటి వివాదం లేని ప్రభుత్వ భూములు ఇప్పుడు ఒక్కసారిగా ఎందుకు కబ్జాల గురవుతున్నాయని ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం దోచుకో దోచింది దాచుకో అనే విధానంతో వ్యవహరిస్తుందని అనుమానం బలపడుతుందన్నారు. ఇలాంటి అక్రమాలకు రాష్ట్ర ప్రభుత్వం రేవంత్ రెడ్డి పరోక్షంగా మద్దతు ఇస్తున్నట్లుగా పరిస్థితులు కనిపిస్తున్నాయన్నారు. ఇదే కాకుండా నియోజకవర్గంలో చాలా చోట్ల భూములు కబ్జాకు గురవుతున్నాయని ముందు ముందు అన్ని విషయాలు బయటపెడతామన్నారు. అధికారులకు ఇదే నా హెచ్చరిక మీరు 30,40 సంవత్సరాలు ప్రభుత్వ సర్వీసులో ఉంటారు. కేవలం ఐదు సంవత్సరాలు మాత్రమే రాజకీయాల్లో ఉండే రాజకీయ నాయకుల కోసం ప్రభుత్వ భూములను కబ్జా చేయించి మీ ఉద్యోగాలను మీ జీవితాలను ప్రమాదంలో పడేసుకోవద్దని ఆయన హెచ్చరించారు. ప్రభుత్వ భూముల పరిరక్షణ కోసం టిఆర్ఎస్ పార్టీ ప్రజల పక్షాన చివరి వరకు పోరాడుతుందని, ఎట్టి పరిస్థితుల్లోనూ ఈ కబ్జాలను సహించే ప్రసక్తి లేదని ఆయన హెచ్చరించారు.

# ప్రజా పాలన పక్కనపెట్టి కబ్జాల పాలన కొనసాగిస్తున్నారు

### కాంగ్రెస్ నాయకుల తీరుపై మండిపడ్డ మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్



**అబ్దుల్లాపూర్ మెట్టు జూలై 08 (ప్రజాజ్యోతి) :** ప్రజా పాలన అందిస్తామని ఎన్నికల ముందు హామీలు గుప్పించి అధికారంలోకి వచ్చిన తర్వాత కబ్జాల పాలనకు తెర తీశారని భువనగిరి పార్లమెంట్ మాజీ సభ్యులు బూర నర్సయ్య గౌడ్ కాంగ్రెస్ నాయకులపై మండిపడ్డారు.బుధవారం మునగనూరు గ్రామంలో జిహెచ్ఎంసి53,56 డివిజన్ ల బిజెపి పార్టీ అధ్యక్షుడు ఎలిమినేటి నరసింహారెడ్డి ఆధ్వర్యంలో అధికార పార్టీ నాయకుల కబ్జాలపై విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేసి కాంగ్రెస్ నాయకుల కబ్జాల పర్వాన్ని ఎండగట్టారు.ఈ సందర్భంగా మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ మాట్లాడుతూ కోట్లాది రూపాయల విలువైన ప్రభుత్వ భూములను ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలకు ఉపయోగించవలసింది పోయి కబ్జాలకు పాల్పడుతున్నారన్నారు. తుర్కయంజాల్ మున్సిపాలిటీ బిజెపి పార్టీ అధ్యక్షుడు ఎలిమినేటి నరసింహారెడ్డి గత ఏప్రిల్ నెలలోనే రెవెన్యూ అధికారులకు ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం అవుతుందని ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఎనిమిది లక్షల ఎకరాల భూమి మార్పిడి జరిగి భూస్వాములకు అన్యాక్రాంతమైందన్నారు. 20 ఎకరాల భూమి ప్రొహిబిషన్ లిస్టులోకి వెళ్లిందన్నారు. తాను పార్లమెంటు సభ్యునిగా ఉన్న సమయంలోనే మునగనూరు సర్వేనెంబర్ 44 లో ఇక్కడ 40 ఎకరాల భూమి ఉన్న విషయం తనకు తెలుసునని,ఇక్కడ ప్రజలందరికీ ఉపయోగపడేలా క్యాన్సర్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మించాలని మాజీ సీఎం కేసీఆర్ కు నాడు లెటర్ రాయడం జరిగిందన్నారు. నాటి రంగారెడ్డి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లగా ఆయన కూడా సానుకూలంగా స్పందించారని, కొన్ని దుష్ట శక్తులు అడ్డుపడడంతో ఒక మంచి కార్యక్రమం నిలిచిపోయిందన్నారు. రంగారెడ్డి జిల్లా ప్రస్తుత కలెక్టర్ నారాయణరెడ్డి 2025 సంవత్సరం నవంబర్ నెలలో ఇది ప్రభుత్వ భూమి అని నిర్ధారించడం జరిగిందన్నారు.మీడియా ద్వారా ప్రభుత్వానికి తెలియజేసేది ఏమంటే కబ్జాకు గురవుతున్న 40 ఎకరాల ప్రభుత్వ భూమికి కంచె వేసి ఇది ప్రభుత్వ భూమి అంటూ బోర్డు ఏర్పాటు చేయాలన్నారు. లేని పక్షంలో తామే బుల్డోజర్లు ఏర్పాటు చేసుకొని కంచే వేసి బోర్డులు ఏర్పాటు చేస్తామన్నారు. బిజెపి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజలందరికీ ఉపయోగపడేలా ఒక మంచి ప్రాజెక్టును ఇక్కడ ఏర్పాటు చేస్తామన్నారు. అనంతరం జిహెచ్ఎంసి 53,56 డివిజన్ ల బిజెపి పార్టీ అధ్యక్షులు ఎలిమినేటి నరసింహారెడ్డి మాట్లాడుతూ గత ఏప్రిల్ నెల 21న అబ్దుల్లాపూర్ మెట్టు తాసిల్దార్ కు వినతిపత్రం ఇవ్వడం జరిగిందన్నారు. ప్రభుత్వ భూములను సంరక్షించవలసిన అధికారి బాధ్యతారాహిత్యంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా వ్యవహరిస్తున్నాడని ఆయన విమర్శించారు. తక్షణమే అబ్దుల్లాపూర్ మెట్టు తహసిల్దార్ స్పందించి ఆక్రమణకు గురవుతున్న ప్రభుత్వ భూమిని కాపాడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ సీనియర్ నాయకులు కందాల బలదేవరెడ్డి, బిజెపి పార్టీ నాయకులు, శ్రేణులు పాల్గొన్నారు.

# సర్పంచ్‌లు, సెక్రటరీలకు సమగ్ర అభివృద్ధిపై శిక్షణ





- నేర్చుకున్న విషయాలు గ్రామ అభివృద్ధిలో తోడ్పాటు అందిస్తాయి
- అదనపు కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్

**వికారాబాద్ ప్రతినిధి, జూలై 08(ప్రజా జ్యోతి) :** గ్రామాల అభివృద్ధిని మరింత వేగవంతం చేయడానికి గాను సర్పంచ్‌లు, పంచాయతీ సెక్రటరీలకు నిర్వహించిన శిక్షణా కార్యక్రమం బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగింది. బంట్వారం, ధారూర్, కొటేపల్లి, మర్పల్లి, మొమిన్ పేట్, వికారాబాద్, నవాబ్‌పేట్ మండలాలకు చెందిన సర్పంచ్‌లు, పంచాయతీ సెక్రటరీలు మండల స్థాయి అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ శిక్షణలో గ్రామ సమగ్ర అభివృద్ధి ప్రణాళిక (జిపి-ఎస్‌పిపి), వీబీ-జి రామ్ జి పథకం, సెంట్రల్ ఫైనాన్షియల్ గ్రాంట్స్ నిబంధనలు, ఘన వ్యర్థాల నిర్వహణ నియమాలు-2026, జల సిరి తదితర పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి పథకాలపై విపులంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ (లోకల్ బాడీస్) ఉమా శంకర్ ప్రసాద్, మాట్లాడుతూ సర్పంచ్‌లు, సెక్రటరీలు శిక్షణలో నేర్చుకున్న విషయాలను గ్రామాల్లో సమర్థంగా అమలు చేసి, ప్రతి గ్రామాన్ని ఆదర్శ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దాలని సూచించారు. అలాగే గ్రామ సమగ్ర అభివృద్ధి ప్రణాళికను ప్రజల భాగస్వామ్యంతో రూపొందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ కమిషనర్ కార్యాలయ జిల్లా స్పెషల్ ఆఫీసర్ నీరజ రెడ్డి, డీఆర్‌డీవో శ్రీనివాస్, డీపీవో జయసుధ, ఈఈ పీఆర్ ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

# హెచ్‌ఐవి నియంత్రణలో వికారాబాద్‌కు జాతీయ గుర్తింపు



- దేశవ్యాప్తంగా 70 జిల్లాల్లో ఒకటిగా ఎంపిక
- కలెక్టర్ దీపక్ తివారికి అభినందనలు

**వికారాబాద్ ప్రతినిధి, జూలై 8 (ప్రజా జ్యోతి) :** వికారాబాద్ జిల్లా హెచ్‌ఐవి, ఎయిడ్స్ నివారణ, నియంత్రణ తో పాటు చికిత్సలో విశిష్ట ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి గుర్తింపును పొందింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దీపక్ తివారి కి అభినందనలు వెల్లువెత్తాయి. జాతీయ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ (ఎన్ ఏ సి ఓ) నిర్దేశించిన మార్గదర్శకాలను విజయవంతంగా అమలు చేసి, ఉత్తమ పనితీరు కనబరిచిన జిల్లాలకు అందజేసే "సాక్ష్యం సర్టిఫికెట్" ను వికారాబాద్ జిల్లా అందుకుంది. దేశవ్యాప్తంగా కేవలం 70 జిల్లాలు మాత్రమే ఈ గుర్తింపును పొందగా, అందులో వికారాబాద్ జిల్లా స్థానం దక్కించుకోవడం గర్వకారణమని అధికారులు తెలిపారు. జిల్లా కలెక్టర్ శ్రీ దీపక్ తివారి మార్గదర్శకత్వంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కే. సుధాకర్ లాల్ ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది కృషి ఫలితంగా ఈ లక్ష్యం సాధ్యమైంది. నిర్దేశించిన లక్ష్యాల ప్రకారం జిల్లాలో హెచ్‌ఐవితో జీవిస్తున్న వారిలో కనీసం 95 శాతం మందికి తమ ఆరోగ్య స్థితి తెలిసేలా చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో మొత్తం 4,536 మందిని గుర్తించి, వారందరికీ యాంటీ రెట్రోవైరల్ థెరపీ (ఏ ఆర్ టి అయినా) చికిత్సను అందిస్తున్నారు. టెస్ట్ అండ్ ట్రీట్" విధానాన్ని సమర్థవంతంగా అమలు చేయడం, చికిత్స నిరంతరంగా కొనసాగేందుకు కౌన్సిలింగ్, ఫాలోఅప్ సేవలు అందించడం ద్వారా ఈ విజయాన్ని సాధించారు. హెచ్‌ఐవితో జీవిస్తున్న వ్యక్తులు క్రమం తప్పకుండా మందులు తీసుకోవడం వల్ల వైరల్ లోడ్ తగ్గి, ఆరోగ్యంగా జీవించడమే కాకుండా ఇతరులకు వ్యాధి వ్యాప్తి తగ్గుతుందని వైద్య నిపుణులు తెలిపారు. ఈ విజయానికి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, రాష్ట్ర , జాతీయ ఎయిడ్స్ నియంత్రణ సంస్థలు, ఏ ఆర్ టి కేంద్రాలు, ఆశా కార్యకర్తలు, స్వచ్ఛంద సంస్థలు ముఖ్యపాత్ర పోషించాయి. ప్రజలు హెచ్‌ఐవి పై ఉన్న అపోహలు, భయాలు, వివక్షను విడనాడి సమీప ప్రభుత్వ ఆసుపత్రులు లేదా ఐసిటిసి కేంద్రాల్లో ఉచితంగా పరీక్షలు చేయించుకుని, అవసరమైతే వెంటనే చికిత్స ప్రారంభించుకోవాలని జిల్లా కలెక్టర్ శ్రీ దీపక్ తివారి పిలుపునిచ్చారు.

# క్షేత్రస్థాయిలో జరుగుతున్న పనులను పర్యవేక్షించిన ప్రిన్సిపల్ సెక్రటరీ ఎన్ శ్రీధరన్ - జిల్లా కలెక్టర్





**కొడంగల్ జులై 8 ప్రజా జ్యోతి :** రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ సెక్రటరీ ఎన్.శ్రీధర్ వికారాబాద్ జిల్లా, కొడంగల్ నియోజకవర్గం కడ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను క్షేత్ర స్థాయిలో పర్యటించి యపనులను పరిశీలించారు. ఈ సందర్భంగా దుద్యాల్ మండలం హకీంపేట పరిధిలోని ఎడ్యుకేషన్ హబ్, ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జరుగుతున్న నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ తో కలిసి ఆయన పరిశీలించారు. ఎడ్యుకేషన్ హబ్ లో చేపడుతున్న పనులను వేగవంతం చేయాలని ప్రిన్సిపల్ సెక్రటరీ ఎన్.శ్రీధర్ కాంట్రాక్టర్లకు సూచించారు. ప్రతి బ్లాక్ కు ప్రత్యేక అధికారులను నియమించి ఇచ్చిన గడువులోపు పనులు పూర్తి అయ్యేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అధికారులకు సూచించారు. పనుల పురోగతిలో అధికారులు నిర్లక్ష్యాన్ని వీడాలని ఆయన తెలిపారు. పనులన్నీ వేగవంతంగా జరగాలంటే మానవ వనరుల సామర్థ్యం పెంచడంతోపాటు రెండు షిఫ్టులుగా పనిచేయాలని ఆయన కాంట్రాక్టర్లకు సూచించారు. ప్రిన్సిపల్ సెక్రటరీ తో పాటు అసిస్టెంట్ కలెక్టర్ (ట్రైని) సచిన్ బస్వరాజ్ గుట్టూరు, కడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి, జడ్పీ సిఇఓ సుధీర్, ఇంజనీరింగ్ సిబ్బంది ఉన్నారు.

# వరి సాగు విస్తరణ మరియు విత్తనాల విక్రయాలపై వ్యాపార డీలర్లకు అవగాహన సదస్సు



### కల్పించిన వ్యవసాయ శాఖ అధికారులు

**కొడంగల్, జూలై 08 ప్రజా జ్యోతి :** వానాకాలం--2026 సీజన్‌లో ప్రభుత్వం ప్రోత్సహిస్తున్న ఏడు సన్న వరి రకాల సాగు విస్తరణ మరియు ఓ ఎల్ ఎం ఎస్ సీడ్స్ (రామీా సీడ్స్ )పోర్టల్‌లో రైతువారీ విత్తనాల విక్రయాల నమోదుపై ఇన్‌పుట్ డీలర్లకు అవగాహన కల్పించేందుకు కొడంగల్ డివిజన్ పరిధిలోని ఇన్‌పుట్ డీలర్ల సమావేశం బుధవారం ఉదయం 11.00 గంటలకు కోడంగల్ మండలము పర్సాపూర్ రైతు వేదికలో నిర్వహించడం జరిగిందని వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా కొడంగల్ సహాయ వ్యవసాయ సంచాలకులు ఏడిఏ బి.వెంకటేశం మాట్లాడుతూ, ప్రభుత్వం సూచించిన ఏడు ప్రాధాన్య సన్న వరి రకాలను రైతులకు విస్తృతంగా ప్రోత్సహించాలని ఇన్‌పుట్ డీలర్లకు సూచించారు. ఆయా రకాల విత్తనాల విక్రయాల వివరాలను ఓఎల్ఎంఎస్ సీడ్స్ పోర్టల్‌లో రైతువారీగా, ఖచ్చితంగా మరియు సకాలంలో నమోదు చేయాలని తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం ప్రతి విక్రయాన్ని నమోదు చేయడం ద్వారా సన్న వరి రకాల ప్రోత్సాహానికి సహకరించాలని కోరారు. సమావేశంలో కొడంగల్ మండల వ్యవసాయ అధికారి శ్రీమతి ఎన్. శ్రీలత, దౌల్తాబాద్ మండల వ్యవసాయ అధికారి జి.తులసి, కొడంగల్, దౌల్తాబాద్, బొంరాస్‌పేట్, దుద్యాల్ మండలాల ఇన్‌పుట్ డీలర్లు తదితరులుఈ సమావేశంలో పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబాల సంక్షేమం కోసం డా.వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన పథకాలు మరువలేనివి

- డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి ఆశయాలే కాంగ్రెస్ పార్టీకి మార్గదర్శకం
- టిపిసిసి వైస్ ప్రెసిడెంట్, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్



**కూకట్ పల్లి, జులై 08 (ప్రజా జ్యోతి) :** దివంగత మహానేత, మాజీ ముఖ్యమంత్రి డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా కూకట్‌పల్లి నియోజకవర్గంలోని గాయత్రి నగర్ మస్తాన్ రెడ్డి ఆధ్వర్యంలో, అల్లాపూర్ వాజిద్ పాషా ఆధ్వర్యంలో, కెపిహెచ్‌బి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో, ప్రశాంత్ నగర్ నాగార్జున, రమణ ఆధ్వర్యంలో, ఆంజనేయ నగర్ లో శంకర్ ఆధ్వర్యంలో ఆంప్రాంతాల్లో నిర్వహించిన జయంతి కార్యక్రమాలకు టిపిసిసి వైస్ ప్రెసిడెంట్, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ముఖ్య అతిథిగా హాజరై డా వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పాలన సాగించి కోట్లాది ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహానేత డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి సేవలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని అన్నారు. రైతులు, పేదలు, మహిళలు, విద్యార్థులు, వృద్ధులు, నిరుపేద కుటుంబాల సంక్షేమం కోసం ఆయన ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ, 108 అంబులెన్స్ సేవలు, జలయజ్ఞం, ఉచిత విద్యుత్, ఫీజు రీయింబర్స్‌మెంట్, ఇందిరమ్మ గృహాలు వంటి పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని పేర్కొన్నారు. ప్రజల కష్టాలను ప్రత్యక్షంగా తెలుసుకునేందుకు చేపట్టిన చారిత్రాత్మక పాదయాత్ర ద్వారా డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి నిజమైన ప్రజానాయకుడిగా నిలిచారని, ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లే బాధ్యత కాంగ్రెస్ పార్టీపై ఉందని అన్నారు. రాష్ట్రంలో ప్రజల సంక్షేమం, సామాజిక న్యాయం, సమగ్ర అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం కృషి చేస్తుందని, మహానేత చూపిన బాటలోనే ప్రజాసేవ కొనసాగిస్తామని బండి రమేష్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, మహిళా నాయకులు, యువజన నాయకులు, అభిమానులు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డికి ఘన నివాళులు అర్పించారు.

## గృహ ప్రవేశానికి హాజరైన కొడంగల్ మున్సిపల్ మాజీ కౌన్సిలర్



**కోడంగల్ జులై 08 ప్రజా జ్యోతి :** కొడంగల్ మండలం ఇందనూర్ గ్రామం లో మహేష్ యాదవ్ నూతన గృహప్రవేశ కార్యక్రమనికి హాజరైన కొడంగల్ మున్సిపల్ రెండవ వార్డ్ మాజీ కౌన్సిలర్ ఆర్ మధుసూదన్ యాదవ్. కోడంగల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ భీములు . ఆర్ రాహుల్ యాదవ్. తాండ్ర గౌరీ శంకర్. ఎనికే పల్లి మాజీ ఉప సర్పంచ్ రవీందర్ గౌడ్. వి రవీంద్ర చారి. ఇందనూర్ ఆశిరెడ్డి. మోటు రములు. తదితరులతో కలసి పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్‌ను పరామర్శించిన కొడంగల్ మున్సిపల్ చైర్మన్



**కొడంగల్ జులై 8 ప్రజా జ్యోతి :** బుధవారం నాడు దుద్యాల్ మండలం, కుదురుమల్ల గ్రామ మాజీ సర్పంచ్ శ్రీనివాస్ కాలు విరిగి అస్వస్థతతో బాధపడుతున్న సమాచారం తెలవడంతో కొడంగల్ మున్సిపల్ చైర్మన్ నందారం ప్రశాంత్ గుప్తా తన అనుచరులతో కలిసి శ్రీనివాస్ ను మరియు వారి కుటుంబాన్ని పరామర్శించి భరోసా కల్పించారు. కార్యక్రమంలో కుదురుమల్ల గ్రామ నాయకులు తదితరులు ఉన్నారు.

## అన్నానగర్‌లో చెత్త సమస్యకు చెక్..

### బానుక నర్మదా మల్లికార్జున్ చొరవ


- అధికారులతో సమన్వయం చేసి వెంటనే చెత్త తొలగింపు
- ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యమని స్పష్టం



**బోయిన్ పల్లి, జూలై 08 (ప్రజా జ్యోతి) :** కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ మెంబర్ బానుక నర్మదా మల్లికార్జున్ రసూల్‌పూర్ వార్డు--2 పరిధిలోని అన్నానగర్ ప్రాంతంలో రోడ్డుపై పేరుకుపోయిన చెత్త సమస్యపై వెంటనే స్పందించి అధికారులతో చర్చించి తక్షణ చర్యలు చేపట్టేలా ఆదేశాలు జారీ చేశారు.ఆదేశాల మేరకు సంబంధిత అధికారులు వెంటనే రంగంలోకి దిగి రోడ్డుపై పేరుకుపోయిన చెత్తను తొలగించే పనులు ప్రారంభించారు. బానుక నర్మదా మల్లికార్జున్ స్వయంగా అక్కడే ఉండి చెత్త పూర్తిగా తొలగించే వరకు అధికారులతో సమన్వయం చేస్తూ పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించారు. దీంతో అన్నానగర్ పరిసరాలు పరిశుభ్రంగా మారాయి. ఈ సందర్భంగా బానుక నర్మదా మల్లికార్జున్ మాట్లాడుతూ, ప్రజలకు అసౌకర్యం కలిగించే ఇలాంటి సమస్యలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. ప్రజలు తమ ప్రాంతాల్లో ఉన్న సమస్యలను నిర్భయంగా తన దృష్టికి తీసుకురావాలని, వాటి పరిష్కారానికి తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని చెప్పారు. రోడ్లపై ఎక్కడా చెత్త పేరుకుపోకుండా నిరంతర పర్యవేక్షణతో పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలని అధికారులకు సూచించారు. చెత్త సమస్యను వెంటనే పరిష్కరించి పరిశుభ్రమైన వాతావరణాన్ని కల్పించిన కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ మెంబర్ బానుక నర్మదా మల్లికార్జున్‌కు స్థానిక ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ఆయన చూపుతున్న చొరవ అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ వార్డు అధ్యక్షుడు మద్దుల శ్రవణ్, కంటోన్మెంట్ బోర్డు అధికారులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా.. డాక్టర్ వైఎస్సార్ 77వ జయంతి వేడుకలు

### విగ్రహానికి నివాళులర్పించిన బొంగునూరి కిషోర్ రెడ్డి



**కుత్బుల్లాపూర్ జులై 8 (ప్రజాజ్యోతి) :** దివంగత నేత, మాజీ ముఖ్యమంత్రివర్యులు, ప్రజల మనిషి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజ సకవర్గం 295,,277 డివిజన్ మహదేవపురం లోడాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రోటోకాల్ కోఆర్డినేషన్ వైస్ చైర్మన్ బొంగునూరి కిషోర్ రెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల గుండెల్లో సుస్థిర స్థానం ఏర్పరచుకున్న మహనీయుడు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి రైతులకు ఉచిత విద్యుత్తు ఇందిరమ్మ ఇండ్లు మహిళలకు వడ్డీ లేని రుణాలు 2రూ కిలో బియ్యం విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్, ఆరోగ్యశ్రీ పథకాలను ప్రజలకు అందించిన మహనీయుడు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి రెండు రాష్ట్రాల తెలుగు రాష్ట్రాల ప్రజల గుండెల్లో సుస్థిర స్థానం ఏర్పరచుకున్న మహనీయుడు రాజశేఖర్ రెడ్డి అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు డివిజన్ నాయకులు శివారెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆర్ సాదు యాదవ్ నరసింహారెడ్డి జనరల్ సెక్రెటరీ శ్రీధర్ రెడ్డి సల్మాన్ రాజ్ కృష్ణ యాదవ్ యూత్ నాయకులు నిఖిల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకులు వివిధ సంఘాల నాయకులు మరియు కాలనీ వాసులు కలిసి కేక్ కట్ చేసి జయంతి ఉత్సవాలు జరుపుకున్నారు.

# నిరుపేద ఆడబిడ్డ వివాహనికి 10000 వేల రూపాయల టేక్ మంచాలను అందజేసిన బెంద్రం.తిరుపతిరెడ్డి

ఇల్లంతకుంట జూలై 8(ప్రజజ్యోతి)
రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని గాలిపెల్లి గ్రామంలో పెద కుటుంబ పిల్లి.నర్సయ్య – లక్ష్మీ గార్ల కూతురు రమ్య – అజయ్ల ల వివాహం బుధవారం రోజు జరగగా వారి వివాహనికి



టేక్ మంచాలు 10000 పది వేల రూపాయల వస్తువులను బి టి అర్ ఫౌండేషన్ ద్వారా సహాయం అందజేసిన బెంద్రం.తిరుపతిరెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఇల్లంతకుంట మండలంలోని పేద కుటుంబలా కుమార్తెల వివాహలకి ఎల్లపుడు కళ్యాణ కానుకలు, అందిస్తూనేవుంటామన్నారు. గ్రామాలలో యువకులు , సేవా ప్రతినిధులు సమాచారమాందించలన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఫౌండేషన్ ప్రతినిధులు గడ్డం.కనుకరెడ్డి అయ్యన్నగారి.తార దేవి , న్యాత.పోచయ్య , గజ్జల.శ్రీనివాస్ , బుర్ర.శ్రీని వాస్ , బోలుమలా . ముత్యం , సుదగోని.శ్రీకాంత్ , మంత్రి.అరుణ్ , సుదగోని.వినోద్, దూది . శ్రీనివాస్ , నీరటి.శ్రీనివాస్ , సంపట్ తదితరులు నూతన వధువరులను ఆశీర్వదించినారూ.

# డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు

గంభీరావుపేట జులై 8 (ప్రజా జ్యోతి);
గంభీరావుపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తిరుపతి గౌడ్ ఆధ్వర్యంలో బుధవారం దివంగత మాజీ ముఖ్యమంత్రి డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. టపాసులు పేల్చి, కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకుని ఘనంగా జరుపుకున్నారు.
అనంతరం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు అనుముల రేవంత్ రెడ్డి గారి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి రైతు పండుగను ఘనంగా జరుపుకున్నారు. రైతు సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం



చేపడుతున్న కార్యక్రమాలను రైతులు అభినందించారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షులు తిరుపతి గౌడ్ మాట్లాడుతు, డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి రైతు సంక్షేమానికి, పేద ప్రజల అభ్యున్నతికి జీవితాంతం కృషి చేసిన మహానేత అని కొనియాడారు. ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు నేటికీ ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచాయని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నారని తెలిపారు. రైతు భరోసా, సాగునీటి సౌకర్యాల మెరుగుదల, వ్యవసాయ రంగ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, దమ్మ శ్రీనివాసరెడ్డి, అక్కపల్లి బాలయ్య, ఎల్ల బాలకిషన్, గాండ్ల బాలలక్ష్మి , గోపగారి లక్ష్మీనారాయణ గౌడ్, తాళ్ల బాలా గౌడ్, దేశెట్టి రాజశేఖర్, బంగ్లా రాజు గౌడ్, శివంది శ్రీనివాస్, అక్బరుద్దీన్, మెరుగు నాగభూషణం, గౌరీ శంకర్, కోడెల ప్రవీణ్, లక్కం బాబు, టేకుమల్ల ప్రవీణ్, నిశాంత్, నరేష్, గుడికాడ బాలయ్య, ఎడబోయిన ప్రభాకర్, శంకర్ తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# పార్టిలైజర్ దుకాణాల్లో టాస్క్ ఫోర్స్ తనిఖీలు

ఇల్లంతకుంట జూలై 8 (ప్రజజ్యోతి)
రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని పొత్తూరు గ్రామంలోని ఫర్టిలైజర్ దుకాణంలో బుధవారం రోజు టాస్క్ ఫోర్స్ టీమ్ మండల వ్యవసాయ అధికారి ఎస్.ఐ ఇల్లంతకుంట ఆధ్వర్యంలో



అధికారులు ఆకస్మిక తని ఖీలు చేపట్టారు. తనిఖీల్లో భాగంగా స్టాక్ రిజిస్టర్లు, స్టాక్ బోర్డులు, ఇన్వాయిసులు పరి శీలించారు. విత్తనాల ఎక్స్పైరీ తేదీలను కూడా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి జి ప్రవీణ్ మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన విత్తనాలు ఎరువులు అందించేందుకు తని ఖీలు కొనసాగుతాయని తెలిపారు. ఈ తనిఖీల్లో మండల వ్యవసాయ అధికారి జి. ప్రవీణ్ , ఎఎస్సై నేరెళ్ల రాజయ్య, హెడ్ కాన్స్టేబుల్ ఆర్. కొమురయ్య పాల్గొన్నారు.

# దాతలు వున్నా లేకున్నా ఆగని అన్నదాన సేవలు

## ఆకలి అనువారికింత అన్నం పెడదాము
## అన్నదానంతో పాటు వాటర్ బాటిల్స్ పంపిణీ

వేములవాడ,జులై,8:ప్రజాజ్యోతి.
మై వేములవాడ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో దాతల సహకారంతో



1915 రోజులుగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా బుధవారం రోజున టీ.టీ.డీ ధర్మశాల రాజన్న భీమేశ్వర ఆలయం వద్ద పేదలకు అన్నార్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని, ఎస్.ఎస్.వి స్కాన్ సెంటర్ వేములవాడ సహకారం తో రేపు భీమేశ్వర ఆలయం వద్ద 150 మంది పేదలకు భక్తులకు అన్నదానం నిర్వహించడం జరుగుతుంది. విశాల హృదయం గల దాతలు మీ పుట్టినరోజు, మీ పెళ్ళిరోజు, ఇతర శుభ కార్యక్రమంలు లేదా మీ యొక్క పెద్దల పేరు మీద, దేవుని పేరు మీద అన్నదానం చేయాలి అనుకొనేవారు పేదలకు అన్నార్తులకు ఒక్క పూట అన్నదానం చేయలనుకునే దాతలు ట్రస్టు సభ్యులను గాని ట్రస్ట్ నంబరు 92469 39388 కు సంప్రదించాలని ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ కోరారు నేటి కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు మధు. మహేష్, తోట. రాజు (4వ.వార్డు కౌన్సిలర్ ) పోలాస. రాజేందర్ పాల్గొన్నారు

# గోదాములను వెంటనే తరలించాలి: డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు

కరీంనగర్ కార్పొరేషన్, జులై 8(ప్రజా జ్యోతి ):– కరీంనగర్ నగరంలోని గొదాంగడ్డ ప్రాంతంలో గల గిడ్డంగుల (వేర్ హౌజ్) కేంద్రాన్ని బుధవారం రోజున బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, నగర డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు సందర్శించారు. వేర్ హౌజ్ అధికారులు సిబ్బందితో కలిసి గోదాముల పరిసర ప్రాంతాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. గోదాములలో




ఉన్న ప్యాడీ (ధాన్యం) నిల్వల వివరాలను అడిగి తెలుసుకోవడంతో పాటు, నిల్వ చేసిన ధాన్యాన్ని స్వయంగా తనిఖీ చేసి పరిశీలించారు. అనంతరం గిడ్డంగుల కార్యాలయంలో వేర్ హౌజ్ మేనేజర్ విజయతో గోదాంల తరలించడంతో పాటు చుట్టు ప్రక్కల డివిజన్ల ప్రజల ఇబ్బందులు, భారీ వాహనాల రాక పోకల వల్ల జరుగుతున్న ప్రమాదాలు, కాలుష్యం తదితర విషయాలను సుదీర్ఘంగా చర్చించారు. గోదాంల తరలింపు విషయాన్ని పై అధికారులతో పాటు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని వేర్ హౌజ్ మేనేజర్ విజయకు సూచించారు. ఈ సందర్భంగా



యాదగిరి సునీల్ రావు మాట్లాడుతూ.. గత 1966 వ సంవత్సరంలో ఈ గోదాములను ఏర్పాటు చేసినప్పుడు ఇది పట్టణ శివారు ప్రాంతంగా ఉండేదని గుర్తు చేశారు. అయితే, కాలక్రమేణా నగర విస్తరణతో ప్రస్తుతం ఈ గోదాముల చుట్టూ నివాస ప్రాంతాలు, కాలనీలు ఏర్పడ్డాయని పేర్కొన్నారు. "గోదాములకు నిత్యం వచ్చే భారీ వాహనాల (లారీల) వల్ల స్థానికంగా తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. గతంలో జరిగిన చాలా ప్రమాదాల వల్ల చాలా మంది మృతి చెందారని అన్నారు. అంతే కాకుండా, ఇక్కడి వాతావరణ కాలుష్యం కారణంగా స్థానిక ప్రజలు తీవ్ర అనారోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అందుకే ఈ గోదాములను ఇక్కడి నుంచి సుదూర ప్రాంతాలకు తరలించాలన్నారు. గతం పది సంవత్సరాల నుండి గోదాంల తరలింపు పై స్థానిక ప్రజలు గట్టిగా డిమాండ్ చేస్తున్నారని తెలిపారు. స్థానిక ప్రజల ఇబ్బందులను దృష్టి లో పెట్టుకొని గతంలోనే డిల్లీలో సీడబ్లుసి చైర్మన్ కు గోదాంలను తరలించాలని వినతి పత్రాలు కూడ సమర్పించామని తెలిపారు. గతంలో 28 వేల మెట్రిక్ టన్నుల ప్యాడి నిల్వలు ఉండగా ప్రస్తుతం క్రమంగా 23 వేల మెట్రిక్ టన్నుల కు దగ్గిందన్నారు. అయినప్పటికీ గోదాంకు భారీ వాహానాల తాకిడి అధికంగా ఉందని... దీంతో చుట్టు ప్రక్కల డివిజన్ల ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొం



టున్నారని తెలిపారు. గతంలో నగరానికి రైల్వే స్టేషన్ లేకపోవడంతో గోదాములను ఇక్కడ ఏర్పాటు చేసినప్ప టికీ... ప్రస్తుత నగరానికి చక్కటి రైల్వే స్టేషను అందుబాటులో ఉన్నందున సంబంధిత గోదాములను రైల్వే స్టేషన్ సుదూర ప్రాంతాల్లో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. స్థానిక ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని గోదాముల తరలింపు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం కూడా స్పందించి ప్రత్యేక దృష్టి పెట్టి చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. త్వరలోనే ఈ సమస్యను కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ దృష్టికి తీసుకెళ్తామని...కేంద్ర ప్రభుత్వ పరంగా కూడా గోదాములను వేరే చోటుకు మార్చేలా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని కోరడం జరుగుతుందని సునీల్ రావు స్పష్టం చేశారు.

# అట్టహాసంగా ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు

## విద్యార్థులకు నోటుబుక్కులు, పండ్లు పంపిణీ.. పలు చోట్ల అన్నదాన కార్యక్రమాలు

కరీంనగర్ బ్యూరో, జులై 08( ప్రజాజ్యోతి ) ఆల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఊట్కూరు నరేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా ఘనంగా



నిర్వహించారు. ఆయన అభిమానులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పలు సేవా కార్యక్రమాలు చేపట్టి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.నగరంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీ కుమరవాడి హైస్కూల్లో ఎన్ఎస్యూఐ మాజీ జిల్లా ఉపాధ్యక్షుడు మహమ్మద్ ఇమ్రాన్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా దాదాపు 100 మంది విద్యార్థుల సమక్షంలో కేక్ కట్ చేసి, విద్యార్థులకు నోటుబుక్కులు, పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మహమ్మద్ ఇమ్రాన్ మాట్లాడుతూ విద్య, ఉపాధి రంగాల్లో ఊట్కూరు నరేందర్ రెడ్డి చేస్తున్న సేవలు ఆదర్శప్రాయమని అన్నారు. పేద విద్యార్థుల భవిష్యత్తు కోసం ఆయన చేస్తున్న కృషి అభినందనీయమని పేర్కొన్నారు.ఇదిలా ఉండగా కరీంనగర్లోని పలు ప్రాంతాల్లో అభిమానులు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. తెలంగాణ చౌక్లో జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కిమ్ ఫహాద్ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ నిర్వహించగా, కమాన్ సమీపంలో ఎన్ఎస్యూఐ మాజీ జిల్లా ఉపాధ్యక్షుడు మహమ్మద్ ఇమ్రాన్ ఆధ్వర్యంలో అన్నదానం చేపట్టారు. బస్టాండ్ వద్ద జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు మునిగంటి అనిల్ కుమార్ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు.చింతకుంటలో ఎస్టీ సెల్ అధ్యక్షుడు శ్రావణ్ నాయక్ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ కార్యక్రమం జరగగా, దేశ్రాజ్పల్లిలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో పండ్ల పంపిణీ చేశారు. తెలంగాణ చౌక్లో జరిగిన కార్యక్రమంలో కరీంనగర్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు వైద్యుల అంజన్ కుమార్ పాల్గొని నరేందర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.
ఈ సందర్భంగా అభిమానులు మాట్లాడుతూ గత 36 సంవత్సరాలుగా విద్యారంగానికి నరేందర్ రెడ్డి అందిస్తున్న సేవలు విశేషమైనవని, సాధారణ విద్యార్థులతో అసాధారణ ఫలితాలు సాధింపజేసి జాతీయ స్థాయి విద్యాసంస్థల్లో విద్యార్థులు స్థిరపడేలా కృషి చేస్తున్నారని కొనియాడారు. సాధారణ వ్యవసాయ కుటుంబం నుంచి ఎదిగి తెలంగాణ విద్యారంగంలో ప్రత్యేక గుర్తింపు పొందడం ఆయన కృషికి నిదర్శనమ న్నారు.అలాగే రాజకీయ రంగంలోనూ తనదైన ముద్ర వేస్తూ కార్యకర్తలకు అండగా నిలుస్తున్నా రని పేర్కొన్నారు. ఆయన భవిష్యత్తులో మరిన్ని ఉన్నత స్థానాలు అధిరోహించాలని ఆకాంక్షించారు.వీఎన్ఆర్ ఫౌండేషన్ సభ్యులు సైతం వివిధ ప్రాంతాల్లో స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిర్వహించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమాల్లో పలువురు కాంగ్రెస్ నాయకులు, ఎన్ఎస్యూఐ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ఏరియా ఆస్పత్రి కాంట్రాక్టు ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

## రూ.26 వేల కనీస వేతనం
## రూ.25 లక్షల ప్రమాద బీమా హెల్త్ కార్డులు, ఇ ఎస్ ఐ. పి ఎఫ్. సౌకర్యాలు కల్పించాలి

వేములవాడ,జూలై,8:ప్రజాజ్యోతి
రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ ఏరియా ఆస్పత్రిలో పనిచేస్తున్న కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ఏఐటీయూసీ రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రధాన కార్యదర్శి కదారి రాములు డిమాండ్ చేశారు.
ఆస్పత్రిలో హెల్త్ డిపార్ట్మెంట్లో విధులు నిర్వహిస్తున్నప్పటికీ కార్మికులకు ఇప్పటికీ హెల్త్ కార్డులు లేకపోవడం బాధాకరమని పేర్కొన్నారు. వారికి వెంటనే హెల్త్ కార్డులు మంజూరు చేయడంతో పాటు ఇ ఎస్ ఐ. పి ఎఫ్. వంటి సామాజిక భద్రతా సౌకర్యాలు కల్పించాలని కోరారు. అదేవిధంగా, గౌరవ సుప్రీంకోర్టు పేర్కొన్న "సమాన పనికి సమాన వేతనం" సూత్రాన్ని అమలు చేసి, కాంట్రాక్టు మరియు



ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు నెలకు రూ.26 వేల కనీస వేతనం చెల్లించాలని, రూ.25 లక్షల ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బండారి హరీష్, మారవేణి మహేష్, శ్రీనివాస్, నాగరాజు, మౌనిక, మమత, కృష్ణవేణి, శారద, కళ, రాజేశ్వరి, రాజేష్, రాజు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి

కొనరావుపేట, జూలై.8(ప్రజాజ్యోతి)
కొనరావుపేట మండల కేంద్రంలో మాజీ ఉపసర్పంచ్ శ్రీనివాస్ తండ్రి ముత్తయ్య, ఇటీవలే మృతి చెందగా అలాగే బావుసాయిపేటకు చెందిన పోకల మధుకర్, వెంకట్రావుపేటకు చెందిన బిట్టు ప్రశాంత్ ,కుమార్తె గుండె సంబంధిత వ్యాధితో మృతిచెందగా వారి కుటుంబాలను బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. అతని వెంట బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.



# బిజెపి నాయకులకు సర్ పై బూత్ స్థాయి సమావేశం

గంభీరావుపేట జులై 8 (ప్రజా జ్యోతి);
బీజేపీ కేంద్ర, రాష్ట్ర, జిల్లా అధ్యక్షుల ఆదేశాల మేరకు గంభీరావుపేట మండల స్థాయి బూత్ లెవల్ ఏజెంట్లు (బి ఎల్ ఏ-2) సమావేశం బుధవారం భాజపా మండలం అధ్యక్షులు కోడె రమేశ్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సమావేశానికి జిల్లా ఉపాధ్యక్షులు సర్ సహ ఇంచార్జ్ మల్లారపు సంతోష్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై కార్యకర్తలు ఉద్దేశించి మాట్లాడుతూ, పార్టీ బలోపేతం, బూత్ స్థాయి కార్యకలాపా లపై చర్చిస్తూ, రాబోయే ఎన్నికలలో బీజేపీ విజయానికి ప్రతి కార్యకర్త కట్టుబడి పనిచేయాలని పిలుపుని చ్చారు. మండలంలోని ప్రతి బూత్ను బలంగా మార్చి, ప్రజల ఓటర్ నమోదు



ప్రక్రియలు గుర్తించి పరిష్కరించే దిశగా పార్టీ ముందుకు సాగాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి దేవసాని కృష్ణ మండల ప్రధాన కార్యదర్శి మల్లేష్ యాదవ్ సర్పంచ్ పొన్నాల మహేష్ బండ దేవయ్య బిఎల్ఏ 2 నాయకులు స్వామి నాగరాజు గౌడ్ సర్వోత్తమ్ సత్యం మధు రవీందర్ దేవేందర్ నాయక్ లింగం దేవేందర్ యాదవ్ దేవరాజు శ్రీనివాస్ చారి శ్రీనివాస్ నర్సింలు బాలయ్య రాజు శ్రీశైలం శంకర్ నవీన్ లు పాల్గొన్నారు.

# బండ లింగంపల్లిలో ప్రీ ప్రైమరీ తరగతుల ప్రారంభం....

ఎల్లారెడ్డిపేట జిల్లా 8 జూలై (ప్రజా జ్యోతి)
ఎల్లారెడ్డిపేట మండలం లోనిబండలింగంపల్లి గ్రామంలో ప్రాథమిక పాఠశాలకు ప్రీ ప్రైమరీ తరగతులను ప్రభుత్వం మంజూరు చేసింది



బుధవారం రోజు పాఠశాల తరగతుల గ్రామ సర్పంచ్ బాలరాజ్ నర్సాగౌడ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాధికారి కృష్ణ హరి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎం ప్రధానోపాధ్యాయులు టి మనోహరాచారి పాఠశాల ప్రధానోపాధ్యా యులు బి రాజు ఉప సర్పంచ్ బొడ్డు రాజు గ్రామపంచాయతీ పాలక వర్గము విద్యార్థులు తల్లిదండ్రులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అన్నపూర్ణమ్మ ఫౌండేషన్కు 17వ బెటాలియన్ తెలంగాణ ప్రత్యేక పోలీసు సిబ్బంది చేయూత

ముస్తాబాద్, జూలై 8 (ప్రజా జ్యోతి):
రాజన్న సిరిసిల్ల జిల్లా సర్దాపూర్లోని 17వ బెటాలియన్ తెలంగాణ ప్రత్యేక పోలీసు విభాగానికి చెందిన అధికారులు, సిబ్బంది బుధవారం గూడెంలోని అన్నపూర్ణమ్మ ఫౌండేషన్ను సందర్శించి తమ సేవాభావాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా కమాండెంట్ పి.జి.పి.సి. చటర్జీ, అదనపు కమాండెంట్ ఎం.ఐ. సురేష్, అసిస్టెంట్



కమాండెంట్ జే. రాందాస్, రిజర్వ్ ఇన్స్పెక్టర్ బి. కుమారస్వామి, ఎం.డి. సిరాజుద్దీన్, మేజర్ ఎం. లింగమూర్తి, ఎఎస్ఐ బి. శివకుమార్తో పాటు ఇతర అధికారులు, సిబ్బంది కలిసి సుమారు రూ.3,000 విలువైన నిత్యావసర వస్తువులను ఫౌండేషన్కు అందజేశారు.సమాజ సేవలో భాగంగా పోలీసు సిబ్బంది అందించిన ఈ సహాయం అభినందనీయమని అన్నపూర్ణమ్మ ఫౌండేషన్ సభ్యులు పేర్కొన్నారు. అవసరంలో ఉన్న వారికి అండగా నిలిచేందుకు ఇలాంటి సేవా కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని వారు తెలిపారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ నిర్వాహకులు పోలీసు అధికా రులకు, సిబ్బందికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. వారి సేవా దృక్పథం సమాజానికి ఆదర్శంగా నిలుస్తుందని కొనియాడారు.

# చొప్పదండిలో ఘనంగా వైఎస్సార్ జయంతి

చొప్పదండి, జూలై 8 ( ప్రజా జ్యోతి):
దివంగత నేత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి సందర్భంగా చొప్పదండి ఎంఎల్ఏ క్యాంప్ కార్యాలయం లో మండల కాంగ్రెస్ అధ్యక్షులు, కొండగట్టు ఉత్సవ కమిటీ చైర్మన్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యం లో



వారి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పిం చారు. అనంతరం శాసన సభ్యులు మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు మండలం లోని 50 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి(సీఎంఆర్ఎఫ్) చెక్కులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమం లో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నిజానపురం చందు,డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటి రెడ్డి పద్మాకర్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ వడ్లూరి సరిత శ్రీనివాస్, వైస్ చైర్ పర్సన్ పెరుమండ్ల మానస గంగయ్య గౌడ్, గ్రామ సర్పంచ్ లు గన్ను శ్రీనివాస్ రెడ్డి,చొక్కాల తిరుపతి,మడిపెల్లి సంజీవ్,లింగాల ఓదెలు, కౌన్సిలర్ లు గుర్రం రాజేందర్ రెడ్డి, గుర్రం సుజిత్ రెడ్డి,పిట్టల వెంకటేష్,ముద్దం రాజేశ్వరి తిరుపతి గౌడ్,కొట్టే సునిత అశోక్, వడ్లూరి అనుష శ్యామ్ సుందర్,కనుమల్ల రాజశేఖర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మునిగాల రాజేందర్,నాయకులు వొల్లల కృష్ణహరీ,మునిగాల సుధాకర్ గౌడ్,గుర్రం రమేష్ గౌడ్,గ్రామ శాఖ అధ్యక్షులు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు,ఉప సర్పంచ్ లు,వార్డ్ సభ్యులు పాల్గొన్నారు.

## కేంద్ర సెక్రటరీ (కో-ఆర్డినేషన్) నిర్వహించిన
# విసిలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

☆ తెలంగాణలో చేపట్టిన నీటి పారుదల, రైల్వే ప్రాజెక్ట్‌ల పెండింగ్ భూసేకరణ అంశాలపై సమీక్ష
☆ కాజీపేట-విజయవాడ మూడో రైల్వే లైన్ భూసేకరణపై సమీక్ష
☆ కాజీపేట-విజయవాడ మూడో రైల్వే లైన్ ప్రాజెక్టులో ఖమ్మం జిల్లాలో పెండింగ్ భూసేకరణ పూర్తయినట్లు వెల్లడి







**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి** న్యూఢిల్లీ కేబినెట్ సెక్రటేరియట్ నుండి సెక్రటరీ (కోఆర్డినేషన్) మనోజ్ గోవిల్ బుధవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ కలెక్టరేట్ నుండి పాల్గొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలచే తెలంగాణలో చేపట్టిన నీటి పారుదల, రైల్వే ప్రాజెక్టుల పురోగతిని, కాజీపేట,విజయవాడ మూడో రైల్వే లైన్ (విద్యుదీకరణతో సహా) ప్రాజెక్టులకు సంబంధించిన పెండింగ్ భూసేకరణ అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లాకు సంబంధించి కాజీపేట-- విజయవాడ మూడో రైల్వే లైన్ విద్యుదీకరణ ప్రాజెక్టు కోసం పెండింగ్‌లో ఉన్న 0.786 హెక్టార్ల భూసేకరణను 2026 మే నెలలో పూర్తి చేసి సమస్యను పరిష్కరించినట్లు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ వీడియో కాన్ఫరెన్స్‌లో వెల్లడించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఎస్డీసి సదానందం, సంబంధిత శాఖల అధికారులు, కలెక్టరేట్ భూసేకరణ విభాగ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సుదర్శన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో
# ఇంటర్ విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ



**ఎర్రుపాలెం ప్రజాజ్యోతి** మండల పరిధిలోని బనిగండ్లపాడు ప్రభుత్వ జూనియర్ కాలేజ్ విద్యార్థులకు బుధవారం సుదర్శన్ ఫౌండేషన్ అధినేత, పాస్టర్ జగదీష్ పాల్ ఆధ్వర్యంలో 85 మంది పేద విద్యార్థులకు నోట్ బుక్స్ లను అందజేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ రవికుమార్ మాట్లాడుతూ పేద విద్యార్థులకు నోట్ బుక్స్ అందజేయడం అభినందనీయమని, పేద విద్యార్థుల అభివృద్ధికి కృషి చేస్తున్న జగదీష్ పాల్ సేవలను కొనియాడారు. అనంతరం దాతలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పెద్ద గోపవరం సొసైటీ అధ్యక్షులు శీలం అక్కిరెడ్డి, శీలం రామ్మోహన్ రెడ్డి మెమోరియల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రంగారెడ్డి, కళాశాల అధ్యాపకులు రామారావు, తిరుపతి రెడ్డి, విశ్వేశ్వరరావు, రాంబాబు, ఉప సర్పంచ్ రామిరెడ్డి, ఫౌండేషన్ కమిటీ సభ్యులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## బీసీ కాలనీ
# పాఠశాలలో ఉచిత వైద్య శిబిరం




**ఎర్రుపాలెం ప్రజాజ్యోతి** మండల పరిధిలోని బనిగండ్లపాడు బీసీ కాలనీ ప్రాథమిక పాఠశాల నందు బుధవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు జంగా గురునాథరెడ్డి ఆధ్వర్యంలో ఐ కేర్ హాస్పిటల్ డాక్టర్ ఉదయ్ కిరణ్ రెడ్డి 110 మంది విద్యార్థులకు రక్త పరీక్షలు, మరియు రక్తహీనత, జ్వరాలు, ఐరన్ లోపాలకు పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు జంగా గురునాథరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు ఉచిత వైద్యం అందజేసిన ఐకేర్ హాస్పటల్ అధినేత డాక్టర్ ప్రవీణ్ కుమార్ కు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చిన్నప్ప, సాంబయ్య, లక్ష్మి, స్వాతి, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, ఐ కేర్ హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు

# పూర్తిచేసిన ఎన్యుమరేషన్ ఫారాల స్వీకరణ వంద శాతం జరగాలి

☆ జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ☆ బీఎల్‌వోలు, బీఎల్ఏలు సమన్వయంతో పనిచేయాలి
☆ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్



**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి** స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా జిల్లాలో ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ పూర్తయినట్లు,పంపిణీ చేసిన ఎన్యుమరేషన్ ఫారాలు ఓటర్లచే పూరించి తిరిగి బిఎల్ఓకి ఇవ్వడం వంద శాతం జరగాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ తెలిపారు. బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా.పి.శ్రీజ, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ లతో కలిసి రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ఎస్ఐఆర్ కార్యక్రమంలో ఓటర్లకు పంపిణీ చేసిన ఎన్యుమరేషన్ ఫారాలు వివరాలు, ఓటరుచే పూర్తిచేసిన మీదట తిరిగి బిఎల్ఓకు అప్పగించడం కీలకమని అన్నారు. ఓటరు వివరాలతో పూర్తిచేసిన ఫారాలు బిఎల్ఓ తీసుకున్న మీదట అట్టి ఫారాలు డిజిటలైజేషన్ చేస్తారని, ఇట్టి వారి పేర్లు మాత్రమే ఓటరు డ్రాఫ్ట్ రోల్ లో వస్తాయని అన్నారు. ఎన్యుమరేషన్ ఫారాల్లో వివరాలు పూర్తి చేసి అందించని ఓటరు పేర్లు డ్రాఫ్ట్ రోల్ లో వుండే విధంగా ప్రతి ఒక్క ఓటరు తమ ఎన్యుమరేషన్ ఫారాలు పూర్తి చేసి అందించాలని, ఈ ప్రక్రియలో ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు భాగస్వామ్యం కావాలని అన్నారు. ఓటరుకు ఎన్యూమరేషన్ ఫారాలు అందజేసి, వాటిని పూరించిన పిదప తిరిగి స్వీకరించి ఆన్‌లైన్‌లో నమోదు చేసే ప్రక్రియ చేపడుతున్నామని తెలిపారు. ఈ దశలో బూత్ లెవల్ ఏజంట్ లు ఓటరు ఎన్యుమరేషన్ ఫారాలు పూర్తి చేసి, బూత్ స్థాయి అధికారులకు అందజేసేలా ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలో ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ 99.07 శాతం పూర్తయినట్లు, కేవలం 3744 మంది ఓటర్లకు సంబంధించి అందుబాటులో లేకపోవడం,వివరాలు ట్రేస్ కాకపోవడంతో పంపిణీ కాలేదని కలెక్టర్ తెలిపారు. ఇప్పటివరకు 31.57 ఎన్యుమరేషన్ ఫారాలు ఓటరుచే వివరాలు పూరించిన మీదట తిరిగి తీసుకున్నట్లు, డిజిటలైజేషన్ ప్రక్రియ చేపడుతునట్లు కలెక్టర్ తెలిపారు. రాజకీయ పార్టీల బూత్ లెవల్ ఏజెంట్లు (బీఎల్ఏ) క్రియాశీలకంగా ఉండి, వివరాల సేకరణలో సహకరించాలన్నారు. ఈ సమావేశంలో ఎస్డీసి సదానందం, కలెక్టరేట్ ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ ఎం.ఏ.రాజు, డిటి అన్సారీ,ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి అన్నెం గోపాల్ రావు, బిజెపి పార్టీ ప్రతినిధులు భూక్యా శ్యామసుందర్ నాయక్, వి.రాజేష్, బిఆర్ఎస్ పార్టీ ప్రతినిధులు బెల్లం వేణుగోపాల్,కె.వెంకట్ రావు, మంకెన రమేష్, ఆల్ల రాంబాబు, కోడిరెక్క ఉమాశంకర్, బిఆర్ఎస్వి ప్రతినిధి లింగనబోయిన సతీష్ బాబు,ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి పసుమర్తి శ్రీనివాస్, టిడిపి పార్టీ ప్రతినిధి పాలడుగు టిఆర్ కృష్ణ ప్రసాద్, సిపిఎం పార్టి ప్రతినిధి డి. తిరుపతి, సిపిఐ ఎం పార్టీ ప్రతినిధులు నెల్లూరి వీరబాబు,బీఎస్పీ పార్టీ ప్రతినిధి చెరుకుపల్లి నాగేశ్వరరావు, అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముత్యాలంపాడు క్రాస్ రోడ్డు గ్రామంలో
# కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ కమిటీ ఎన్నికలు నిర్వహణ



**టేకులపల్లి, జూలై 08,ప్రజాజ్యోతి:** టేకులపల్లి మండలంలోని ముత్యాలంపాడు క్రాస్ రోడ్డు గ్రామ పంచాయతీ పరిధిలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ కమిటీ ఎన్నికలను బుధవారం ఘనంగా నిర్వహించా రు.మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లక్కినేని శ్యామ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ఎన్నికల కార్యక్రమానికి ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకుడు కోరం సురేందర్, గ్రామ సర్పంచ్ బానోత్ పూల్ బంతి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పార్టీ బలోపేతంలో గ్రామస్థాయి కమిటీల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు ప్రతి కార్యకర్త పార్టీ అభివృద్ధికి అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. గ్రామస్థాయిలో ప్రజా సమస్యలను గుర్తించి పార్టీ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయడంలో గ్రామ కమిటీలు కీలకంగా వ్యవహరించాలని సూచించారు. అనంతరం ముత్యాలంపాడు క్రాస్ రోడ్డు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో గ్రామ శాఖ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ శాఖ అధ్యక్షుడిగా లకావత్ లింబ్యా నాయక్ ఎన్నిక కాగా, ఉపాధ్యక్షు లు, కార్యదర్శులు మరియు కమిటీ సభ్యులను కూడా ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకుడు ఈది గణేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,ప్రజాప్రతినిధులు, యువజన నాయకులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వైఎస్సార్ 77వ జయంతి
# సందర్భంగా పీహెచ్‌సీలో పాలు, పండ్లు, బ్రెడ్లు పంపిణీ



**టేకులపల్లి,జూలై08,ప్రజాజ్యోతి:** దివంగత మహానేత డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి సందర్భంగా బుధవారం టేకులపల్లి మండలంలోని సులానగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైఎస్సార్ అభిమానులు సేవా కార్యక్రమాన్ని నిర్వహించా రు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పాలు, పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేసి ఆయనకు ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ అభిమానులు మాట్లాడుతూ పేదల సంక్షేమం కోసం జీవితాంతం కృషి చేసిన డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి ఆశయాలకు అనుగుణంగా సేవా కార్యక్రమాలు నిర్వహించడం ఆయనకు అర్పించే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. సమాజంలో నిరుపేదలకు అండగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, ఇలాంటి కార్యక్రమాలు మరెందరికో స్ఫూర్తిగా నిలుస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో భూక్య బాలాజీ, నర్సింగ్ లక్ష్మయ్య, అంతోటి రాకేష్, అజయ్, డాక్టర్ కంచర్ల వెంకటేష్ పాల్గొన్నారు. అలాగే పబ్లిక్ హెల్త్ నర్సింగ్ ఆఫీసర్ చంద్రకళ, ల్యాబ్ టెక్నీషియన్ రమేష్, సూపర్వైజర్లు విజయ, కౌసల్య, నర్సింగ్ ఆఫీసర్లు సుస్మిత, అనసూర్య, విజయ, బోడ రమేష్ తదితరులు పాల్గొని సేవా కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# రైతు భరోసా నిధుల విడుదలకు హర్షం

☆ సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం






**టేకులపల్లి,జూలై08,ప్రజాజ్యోతి:** వానాకాలం వ్యవసాయ సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని తెలంగాణ ప్రభుత్వం రైతు భరోసా నిధులను రికార్డు స్థాయిలో విడుదల చేయడంతో రాష్ట్రవ్యాప్తంగా రైతుల్లో ఆనందం వ్యక్తమవుతోంది. ఈ నేపథ్యంలో టేకులపల్లి మండల కాంగ్రెస్ పార్టీఆధ్వర్యంలో బుధవారం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించి ప్రభుత్వ నిర్ణయానికి హర్షం వ్యక్తం చేశారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లక్కినేని శ్యామ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకుడు కోరం సురేందర్ మాట్లాడుతూ రైతు సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని అన్నారు. సాగు సీజన్ ప్రారంభానికి ముందే రైతు భరోసా నిధులను విడుదల చేయడం వల్ల రైతులకు సకాలంలో పెట్టుబడి అందడంతో వ్యవసాయ పనులు వేగవంతంగా సాగేందుకు అవకాశం కలుగుతుందని పేర్కొన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి కాలే ప్రసాద్ మాట్లాడుతూ రైతు సంక్షేమం, వ్యవసాయాభివృద్ధే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, రైతుల ఆర్థిక భద్రత కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు వ్యవసాయ రంగానికి మరింత ఊతమిస్తాయని అన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి, రైతు భరోసా నిధుల విడుదలను స్వాగతిస్తూ నాయకులు నినాదాలు చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, రైతు సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఓటర్ల వివరాల నమోదు పారదర్శకంగా సాగాలి

☆ అన్నపురెడ్డిపల్లిలో ఎస్ఐఆర్ పురోగతిని పరిశీలించిన జిల్లా కలెక్టర్ అంకిత్
☆ అసంపూర్ణ దరఖాస్తులను యాప్‌లో నమోదు చేయొద్దని అధికారులకు ఆదేశం



**అన్నపురెడ్డిపల్లి, జూలై 8 (ప్రజా జ్యోతి):** అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలోని పోలింగ్ స్టేషన్ నెం.79ను జిల్లా కలెక్టర్ అంకిత్ బుధవారం సందర్శించి, ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా కొనసాగుతున్న డిజిటలైజేషన్ ప్రక్రియను పరిశీలించారు. బూత్ లెవల్ అధికారులతో మాట్లాడి ప్రక్రియ పురోగతిపై ఆరా తీశారు. ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా, పూర్తి పారదర్శకతతో భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా నిర్ణీత గడువులోగా డిజిటలైజేషన్ ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. గైర్హాజరైన ఓటర్లు, ఇతర ప్రాంతాలకు శాశ్వతంగా మారిన వారు, మరణించిన ఓటర్ల వివరాలను ప్రత్యేక జాబితాల రూపంలో సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో సర్వే పూర్తయిన అనంతరం మాత్రమే సేకరించిన దరఖాస్తుల వివరాలను యాప్‌లో నమోదు చేయాలని, ధృవీకరించని లేదా అసంపూర్ణ వివరాలను ఎట్టి పరిస్థితుల్లోనూ అప్‌లోడ్ చేయరాదని స్పష్టం చేశారు. పోలింగ్ స్టేషన్ నెం.79 పరిధిలో మొత్తం 1,012 దరఖాస్తు ఫారాల పంపిణీ పూర్తయిందని, ఇప్పటివరకు 128 దరఖాస్తుల వివరాలను యాప్‌లో నమోదు చేసినట్లు అధికారులు జిల్లా కలెక్టర్‌కు వివరించారు. మిగిలిన దరఖాస్తులను కూడా క్షేత్రస్థాయిలో పూర్తిస్థాయిలో ధృవీకరించిన అనంతరమే యాప్‌లో నమోదు చేయాలని ఆయన సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ స్థానిక ప్రజలతో మాట్లాడి ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం అమలుపై ఆరా తీశారు. బూత్ లెవల్ అధికారులు ఇంటింటికీ వెళ్లి వివరాలు సేకరిస్తున్నారా, అవసరమైన దరఖాస్తులు స్వీకరిస్తున్నారా, ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు ఎదురవుతున్నాయా అనే అంశాలను అడిగి తెలుసుకున్నారు. ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని తమ ఓటరు వివరాలను పరిశీలించి, అవసరమైన మార్పులు, చేర్పులు, తొలగింపులు సకాలంలో పూర్తి చేసుకోవాలని ప్రజలకు సూచించారు. ఈ తనిఖీల్లో సంబంధిత అధికారులు, బూత్ లెవల్ అధికారులు పాల్గొన్నారు.

## ఈనెల18న ప్రత్యేక
# జాతీయ లోక్ ఆదాలత్

☆ సీనియర్ సివిల్ జడ్జి మీరా ఖాసిం సాహెబ్



**సత్తుపల్లి జూలై08(ప్రజా జ్యోతి)** తెలంగాణ రాష్ట్ర లీగల్ సర్వీస్ అథారిటీ హైదరాబాద్ ఆదేశాల ప్రకారం,జులై 18న ప్రత్యేక జాతీయ లోక్ ఆదాలత్ ఉంటుందని సీనియర్ సివిల్స్ జడ్జ్ షేక్ మీరా ఖాసిం సాహెబ్ అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా బుధవారం బ్యాంక్ మేనేజర్, చిట్ ఫండ్ ఫైనాన్స్ కంపెనీ, ప్రతినిధులు అడ్వకేట్స్ తో కోర్టు ఆవరణలో సమావేశాన్ని ఏర్పాటు చేసినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోర్టులో పెండింగ్ ఉన్న చెక్ బౌన్స్ కేసులో,138 ఎన్ ఐ యాక్ట్ కేసులో పరస్పర రాజి మార్గం ద్వారా పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని,కేసులు రాజీ చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ బి ఎస్ ఎన్ సుమబాల, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ లావణ్య, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రవి, సీనియర్ న్యాయవాదులు విజయకుమార్, వెంకట్, వివిధ బ్యాంకుల మేనేజర్లు,చిట్ ఫండ్ ప్రతినిధులు, న్యాయవాదులు ఉన్నారు.

## దివంగత మహానేత డా వైఎస్ రాజశేఖర్ రెడ్డి
# జయంతి వేడుకలు ఘనంగా నిర్వహణ





**టేకులపల్లి, జూలై 08,ప్రజాజ్యోతి:** టేకులపల్లి మండలంలోని బోడు ఎక్స్ రోడ్డు వద్ద ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, దివంగత మహానేత డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ విగ్రహానికి పూలమాల లు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి ఆయన ప్రజాసేవా స్ఫూర్తిని స్మరించుకుంటూ జయంతి వేడుకలను ఆనందోత్సాహాల మధ్య నిర్వహించారు. ఈ కార్యక్రమం టేకులపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లక్కినేని శ్యామ్ ఆధ్వర్యంలో జరిగింది. ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకుడు కోరం సురేందర్‌తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వైఎస్సార్ అభిమాను లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి రైతులు, పేదలు, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన పథకాలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ఆయన అందించిన పాలన నేటికీ ఆదర్శంగా నిలిచిందని కొనియాడా రు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కాలే ప్రసాద్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,ప్రజాప్రతినిధులు, వైఎస్సార్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## సర్ ఫామ్‌లను
# జాగ్రత్తగా పూర్తి చేయాలి





**ఇల్లందు, జులై 8 (ప్రజా జ్యోతి)** రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న సర్ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) ఫామ్ లను జాగ్రత్తగా పూర్తి చేయాలని 13వ వార్డు కౌన్సిలర్ దండు సారయ్య కోరారు. బుధవారం కౌన్సిలర్ స్వగృహంలో బిఎల్ఓ, బిఎల్ఏ లతో మాట్లాడుతూ స్థానికంగా ఉన్న ప్రతి ఒక్కరికి ఓటు హక్కు ఉండాలని ఎవరి ఓటు పోకుండా చూడాలన్నారు. బిఎల్ఓ, బిఎల్ఏ లు ప్రతి ఓటు ను తప్పనిసరిగా గమనించాలని, సర్ ఫామ్ తప్పులు లేకుండా నింపాలని సూచించారు. ముందుగా ఫామ్ లో ఉన్న అంశాలను క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరమే ఆ ఫామ్ ను పూర్తి చేయాలని కోరారు. చిన్న పొరపాటు కూడా భవిష్యత్తులో ఇబ్బంది కావద్దని, ప్రతి ఒక్క ఓటరు కు అన్యాయం జరగవద్దని పేర్కొన్నారు. ఓటర్లకు ఏమైనా సందేహాలు ఉంటే వెంటనే నివృత్తి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఎల్ఓ, బిఎల్ఏ లు, ప్రజలు పాల్గొన్నారు.

## విద్యార్థుల కష్టానికి విలువే లేదు

**పరీక్షకు ముందు పీడీఎఫ్ బయటకు..**
**అందులో ఒకేలా సుమారు 90 ప్రశ్నలు**
**2.25 లక్షలకు అమ్ముడుపోయింది**
**ఎక్స్ వేదికగా రాహుల్ ఆరోపణలు**
**నీట్-యూజిసి లీక్‌పై తీవ్ర విమర్శలు**

న్యూఢిల్లీ,జూలై8(ప్రజాజ్యోతి): నీట్-యూజీ పరీక్ష వివాదంపై ఇంకా కొనసాగుతుండగానే యూజీసీ-నెట్ సోషియాలజీ ప్రశ్నపత్రంపై మరోసారి లీక్ ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ 'ఎక్స్' వేదికగా చేసిన ఆరోపణలు వీటికి మరింత బలాన్ని చేకూరుస్తున్నాయి. యూజీసీ-నెట్ పరీక్షకు ముందు 100 పేజీల పీడీఎఫ్ ఒకటి బయటకు వచ్చిందని రాహుల్ గాంధీ తన ఎక్స్ పోస్టులో రాసుకొచ్చారు. అందులో సుమారు 90 ప్రశ్నల వరకు ఒరిజినల్ సోషియాలజీ క్వశ్చన్ పేపర్‌లోని ప్రశ్నలతో సరిపోలాయన్నారు. ఈ ప్రశ్నపత్రం బిహార్, ఉత్తర్‌ప్రదేశ్, హరియాణా, ఢిల్లీ, రాజస్థాన్‌లో సుమారు రూ.2.25 లక్షలకు అమ్ముడుపోయిందని ఆయన ఆరోపించారు. ఇదే నెట్‌వర్క్ సీఎస్ఐఆర్-నెట్, హెచ్‌టీఈటీ, ఏడీఏ వంటి పరీక్షల ప్రశ్నపత్రాలను కూడా సరఫరా చేస్తోందనీ రాహుల్ పేర్కొన్నారు. గత జూన్ 30న జరిగిన ఈ ప్రశ్నపత్రం పరీక్షకు ముందే లీకైందని వచ్చిన మీడియా కథనాలనూ ప్రస్తావించారు రాహుల్. కాగా.. రోహ్‌తక్(హరియాణా)లో ఇద్దరు విద్యార్థి నాయకులు ఓ వీడియోనూ పోస్ట్ చేస్తూ.. పరీక్షకు ముందే బోధించిన 2 ప్రశ్నపత్రాల సెట్లలో ఒకటి అసలు దానితో సరిపోలుతోందని పేర్కొన్నారు. కాగా.. ఈ పరీక్షకు హాజరైన పలువురు అభ్యర్థులు ప్రశ్నపత్రంలో అనేక అక్షర, వ్యాకరణ దోషాలు సహా క్లారిటీలేని ప్రశ్నలున్నాయనే వ్యాఖ్యలు చేశారు. దీనికి సంబంధించి కొందరు పలు ఉదాహరణలను కూడా సోషల్ మీడియాలో పంచుకున్నారు. ముఖ్యమైన సామాజిక శాస్త్రవేత్తల పేర్లను తప్పుగా ముద్రించడం సహా సంబంధంలేని ప్రశ్నలను అడిగారని వారు పేర్కొన్నారు. మొత్తం 150 ప్రశ్నల్లో కనీసం 67 ప్రశ్నలు గతంలో నిర్వహించిన 2024 పరీక్షలో వచ్చిన వాటితో పోలి ఉన్నాయని, కనీసం బహుళైచ్ఛిక ప్రశ్నల సమాధానాల క్రమమూ మారలేదని ఆరోపించారు. అయితే.. ఈ ఆరోపణలపై జాతీయ పరీక్షల సంస్థ(ఎన్‌టీఏ) నుంచి ఇప్పటివరకు ఎలాంటి అధికారిక స్పందనా రాలేదు.

## గురుకుల విద్యార్థుల ఆరోగ్యం, భద్రతపై అప్రమత్తం

**వర్షాకాల నేపథ్యంలో ప్రత్యేక చర్యలు**
**పారదర్శక అడ్మిషన్ల ప్రక్రియ నిర్వహించాలి**
**నాణ్యమైన బోధనకు పటిష్ట చర్యలు చేపట్టాలి**
**సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

హైదరాబాద్,జూలై8(ప్రజాజ్యోతి): తెలంగాణ సాంఘిక, గిరిజన సంక్షేమ గురుకుల విద్యాసంస్థల్లో విద్యార్థుల ఆరోగ్యం, భద్రత, పరిశుభ్రత, నాణ్యమైన విద్యకు అత్యున్నత ప్రాధాన్యం ఇవ్వాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అధికారులను ఆదేశించారు. వర్షాకాలం నేపథ్యంలో తాగునీరు, వేడి నీరు, పారిశుద్ధ్యం, వైద్య సేవలపై ప్రత్యేక నిఘా పెట్టాలని స్పష్టం చేశారు. రాష్ట్ర సచివాలయంలో విద్యా సంస్థల్లో అడ్మిషన్ల ప్రక్రియ, విద్యా నిర్వహణ, విద్యార్థుల సంక్షేమం, వర్షాకాల ఏర్పాట్లపై మంత్రి సమీక్ష నిర్వహించారు. సందర్భంగా మంత్రి అడ్లూరి మాట్లాడుతూ... గురుకులాల్లో ప్రవేశాల ప్రక్రియ పూర్తిస్థాయి పారదర్శకతతో, నిబంధనలకు అనుగుణంగా చేపట్టాలని ఆదేశించారు. అర్హులైన పేద, వెనుకబడిన వర్గాల విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సకాలంలో సీట్లు కేటాయించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. గత విద్యాసంవత్సరంతో పోలిస్తే ఈసారి అడ్మిషన్ల సంఖ్య పెరిగిందని అధికారులు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. పెరుగుతున్న విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా మౌలిక సదుపాయాలు, వసతి, తరగతి గదులు, బోధన సిబ్బంది, వంటశాలల సామర్థ్యాన్ని పెంచాలని మంత్రి సూచించారు. ఎక్కడైనా బోధన సిబ్బంది కొరత ఉంటే సంబంధిత జిల్లా కలెక్టర్ల అనుమతితో నిబంధనల ప్రకారం తాత్కాలిక నియామకాలు చేపట్టి బోధనకు అంతరాయం కలగకుండా చూడాలని ఆదేశించారు. వర్షాకాలంలో వైరల్ జ్వరాలు, డెంగీ, మలేరియా, నీటి ద్వారా వ్యాపించే వ్యాధుల ముప్పు పెరుగుతుందని, ప్రతి గురుకులంలో ముందస్తు ఆరోగ్య ప్రణాళిక అమలు చేయాలని మంత్రి స్పష్టం చేశారు. విద్యార్థులకు అవసరమైన వేడి నీరు అందుబాటులో ఉంచాలని, తాగునీరు పరిశుభ్రంగా ఉండేలా నీటి ట్యాంకుల శుభ్రపరిచే కార్యక్రమాన్ని క్రమం తప్పకుండా నిర్వహించాలని సూచించారు. నీటి నాణ్యతను పరీక్షించి, అవసరమైన చోట వాటర్ ప్యూర్గి÷యైర్లు, క్లోరినేషన్, ఫిల్టరేషన్ సదుపాయాలను సమర్థంగా వినియోగించాలని చెప్పారు. బాలికల గురుకులాలు, హాస్టళ్లలో మరింత అప్రమత్తత అవసరమని మంత్రి పేర్కొన్నారు. టాయిలెట్లు, బాత్‌రూమ్‌లు ప్రతిరోజూ శుభ్రంగా, పరిశుభ్రంగా ఉండేలా ప్రత్యేక పర్యవేక్షణ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సానిటరీ న్యాప్‌కిన్ల అందుబాటు, డిస్పోజల్ యూనిట్లు, మహిళా ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమాలు, అవసరమైన చోట మహిళా కౌన్సెలర్ల సేవలు అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు. ప్రతి గురుకులంలో ప్రాథమిక వైద్య సదుపాయాలు, అత్యవసర మందులు, ఫస్ట్ ఎయిడ్ కిట్లు అందుబాటులో ఉండాలని మంత్రి తెలిపారు. సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ప్రభుత్వ ఆసుపత్రులతో సమన్వయం చేసుకుని విద్యార్థులకు నిరంతర వైద్య సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. జ్వరం, వాంతులు, విరేచనాలు, చర్మవ్యాధులు వంటి లక్షణాలు కనిపించిన వెంటనే వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైతే చికిత్సకు పంపే విధంగా ఆరోగ్య ప్రోటోకాల్ అమలు చేయాలని సూచించారు. వంటశాలలు, డైనింగ్ హాళ్లు, నిల్వ గదుల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని మంత్రి ఆదేశించారు. నాణ్యమైన కూరగాయలు, పాలు, గుడ్లు, ఇతర ఆహార పదార్థాల సరఫరా నిరంతరంగా జరిగేలా పర్యవేక్షించాలని, నిల్వ ఆహార పదార్థాల నాణ్యతను తరచుగా తనిఖీ చేయాలని చెప్పారు.

## ఆర్థిక ఇబ్బందులు ఉన్నా అభివృద్ధిలో ముందడుగు

మొదటిపేజీ తరువాయి..

నిర్మించనున్న నూతన ఆర్టీసీ బస్ స్టేషన్‌కు రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, మరో మంత్రి జూపల్లి కృష్ణారావుతో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం నాగర్‌కర్నూల్ నుంచి వనపర్తి వరకు కొత్తగా ప్రారంభించిన ఆర్టీసీ బస్సు సర్వీసులను ప్రారంభించి, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, అధికారులు కలిసి ఆర్టీసీ బస్సులో ప్రయాణించారు. ఈ సందర్భంగా జిల్లా రవాణా శాఖ కార్యాలయాన్ని కూడా మంత్రులు ప్రారంభించారు. అనంతరం ఉయ్యాలవాడ బీసీ గురుకుల పాఠశాలను సందర్శించి విద్యార్థులతో ముచ్చటించి, అక్కడి వసతులను పరిశీలించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి, ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి, టీజీఎస్‌ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ నాగిరెడ్డి, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు. సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, నాగర్‌కర్నూల్ జిల్లా ప్రజలకు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న ఆధునిక బస్ స్టేషన్ నిర్మాణానికి శంకుస్థాపన చేయడం సంతోషకరమని తెలిపారు. ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. మహాలక్ష్మి పథకం అమలుతో ఇప్పటివరకు 320 కోట్ల మంది మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించి, సుమారు రూ.11,371 కోట్ల మేర ప్రయాణ ఖర్చును ఆదా చేసుకున్నారని మంత్రి తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో ఆర్టీసీ కార్మికులు 55 రోజులపాటు సమ్మె చేయాల్సిన పరిస్థితులు ఏర్పడి, పలువురు ఆత్మహత్యలకు పాల్పడిన



దురదృష్టకర పరిస్థితులను రాష్ట్రం చూసిందన్నారు. అయితే ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి నాయకత్వంలో, ఉప ముఖ్యమంత్రి నేతృత్వంలోని మంత్రివర్గ ఉపసంఘం కేవలం మూడు రోజుల్లో కార్మికుల సమస్యలను పరిష్కరించిందని చెప్పారు. ప్రస్తుత ప్రభుత్వం కార్మికుల సంక్షేమం, సంస్థ అభివృద్ధి, ప్రయాణికుల సౌకర్యం అనే మూడు ప్రధాన లక్ష్యాలతో ముందుకు సాగుతోందన్నారు. గత పదేళ్లలో ఒక్క కొత్త బస్సును కూడా కొనుగోలు చేయలేదని, ఒక్క ఉద్యోగాన్ని కూడా భర్తీ చేయలేదని విమర్శించారు. ప్రజాపాలన ప్రభుత్వంలో ఆర్టీసీని ఆపరేషనల్ నష్టాల నుంచి లాభాల దిశగా తీసుకువచ్చామని తెలిపారు. ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న పీఆర్సీని అమలు చేయడంతో పాటు బాండ్లు, డీఏలు విడుదల చేశామని, కారుణ్య నియామకాలు చేపట్టి కొత్త ఉద్యోగాల భర్తీ ప్రారంభించామని చెప్పారు. కొత్త బస్సుల కొనుగోలు కూడా కొనసాగుతోందన్నారు. గతంలో విధుల నుంచి తొలగించబడిన ఉద్యోగులను తిరిగి సేవల్లోకి తీసుకున్నామని వెల్లడించారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా 10 వేల ఆర్టీసీ బస్సులు ప్రతిరోజూ సుమారు 30 లక్షల కిలోమీటర్లు ప్రయాణిస్తూ 65 లక్షల మంది ప్రయాణికులకు సేవలందిస్తున్నాయని మంత్రి వివరించారు. హైదరాబాద్ నగరంలో కొత్తగా 375 రూట్లలో బస్సులు నడుపుతూ ప్రతిరోజూ అదనంగా 7 లక్షల మంది ప్రయాణికులకు సేవలు అందిస్తున్నామని, అవసరమున్న ప్రాంతాల్లో మరిన్ని సర్వీసులు ప్రారంభిస్తామని తెలిపారు. ప్రభుత్వం ప్రతి అర్హ కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు అందజేస్తోందని, గతంలో రేషన్ కార్డుల కోసం ప్రజలు చెప్పులు అరిగేలా తిరగాల్సి వచ్చేదని, ఇప్పుడు కొత్త రేషన్ కార్డులు జారీ చేసి సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని చెప్పారు. మహిళలకు చీరల పంపిణీ, మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు అందించడం, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడం ద్వారా వారిని సాధికారత దిశగా నడిపిస్తున్నామని పేర్కొన్నారు. మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమంలో ప్రజల ఆకాంక్షల కోసం రాజీనామా చేసి పోరాటం చేసిన రోజుల్ని గుర్తు చేసుకున్నారు. తెలంగాణ అభివృద్ధే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. ÷రిళిడ్డు ప్రమాదాల నివారణకు ప్రజలు ట్రాఫిక్, రోడ్డు భద్రతా నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని మంత్రులు పిలుపునిచ్చారు. రవాణా శాఖ, పోలీసు శాఖలు సంయుక్తంగా నిర్వహిస్తున్న 'అరైవ్ అలైవ్' కార్యక్రమం ద్వారా రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు



# చంద్రబాబు కోసమే గోదావరి నీళ్లు
# వదిలేస్తున్నారు

మొదటిపేజీ తరువాయి..

సమ్మక్క సాగర్ బ్యారేజీలో 1,08,000 క్యూసెక్కుల వరద ప్రవాహం ఉంది. దేవాదుల ప్రాజెక్టు అన్ని ఫేజులు కలిపి ఒక్కరోజులో 2,542 క్యూసెక్కుల నీటిని ఎత్తిపోయ వచ్చన్నారు. సాధారణంగా దేవాదుల మోటర్లు 71 మీటర్ల నీళ్లు ఉంటే పనిచేస్తాయి, కానీ ఇప్పుడు 75 మీటర్ల నీళ్లు ఉన్నాయి.

అంటే నీళ్లు ఉండి కూడా కావాలని ఎత్తిపోయడంలేదని ఆరోపించారు. దేవాదుల ప్రాజెక్టులో సగానికి పైగా మోటార్లు అసలు ఆన్ చేయలేదు.మీ నిర్లక్ష్యం వల్ల ఉమ్మడి వరంగల్ జిల్లాలో దాదాపు 80శాతం చెరువులు ఎండిపోయి ఉన్నాయన్నారు. మేడిగడ్డ దగ్గర బ్యారేజ్ కట్టొద్దని నిపుణులు ఎక్కడా చెప్పలేదని.. మేడిగడ్డ దగ్గర బ్యారేజ్ నిర్మించేందుకు అనుకూలంగానే ఉందని రిటైర్డ్ ఇంజనీర్ల కమిటీ నివేదిక ఇచ్చిందని హరీశ్ రావు స్పష్టం చేశారు. మేడిగడ్డ నుండి 160టీఎంసీల నీళ్లు మిడ్ మానేరు తీసుకువెళ్లేందుకు పరిస్థితులు అనుకూలిస్తాయా లేదా అన్న దాని గురించి మా కమిటీ వేశారని రిటైర్డ్ ఇంజనీర్లు చెప్పారు. పీసీ ఘోష్ కమిషన్‌కు కూడా ఈ రిటైర్డ్ ఇంజనీర్ల కమిటీ నివేదిక ఇచ్చిందని హరీశ్ రావు అన్నారు. మేడిగడ్డ దగ్గర బ్యారేజ్ కట్టొచ్చు కానీ నేరుగా మిడ్ మానేరుకు నీరు తీసుకెళ్లడం సాధ్యం కాదని ఆనాడు కమిటీ చెప్పింది. కమిటీ సూచనల మేరకు నేరుగా నీళ్లు తరలించే ప్రతిపాదనను బీఆర్ఎస్ ప్రభుత్వం ఉపసంహరించుకుందని రిటైర్డ్ ఇంజనీర్ల కమిటీ పీసీ ఘోష్ కమిషన్‌కు నివేదిక ఇచ్చిందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం మేము చెప్పినట్టే కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించిందని అఫిడవిట్ రూపంలో పీసీ ఘోష్ కమిషన్‌కు రిటైర్డ్ ఇంజనీర్ల కమిటీ తెలిపింది. కానీ బీఆర్ఎస్ ప్రభుత్వం రిటైర్డ్ ఇంజనీర్ల కమిటీ రిపోర్టు పట్టించుకోలేదని రేవంత్ రెడ్డి చిల్లర మాటలు మాట్లాడుతున్నాడని మండిపడ్డారు. మేడిగడ్డ దగ్గర చిన్న రబ్బర్ డ్యామ్ వేసి మోటార్లు ఆన్ చేసి కాళేశ్వరం నీళ్లు వాడుకోవచ్చని రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇంజనీర్లు ఒక రిపోర్ట్ ఇచ్చారని.. ఉత్తమ్ కుమార్ రెడ్డి నీకు చిత్తశుద్ధి ఉంటే ఆ రిపోర్ట్ బయట పెట్టాలని హరీశ్ రావు సవాల్ విసిరారు. ఆ రిపోర్ట్ ఇచ్చిన వారం రోజుల్లోనే ట్రాన్స్‌ఫర్ చేసి పోస్టింగ్ ఇవ్వకుండా రిటైర్ చేశారు. మీకు కాళేశ్వరం అంటే అంత పగా, ప్రతీకారం ఎందుకని హరీశ్ రావు ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నెగిటివ్ మైండ్‌సెట్‌తో ఉన్నారని హరీశ్ రావు వ్యాఖ్యానించారు. కన్నెపల్లి మోటార్లు ఆన్ చేయమంటే ఎన్‌డీఎస్‌ఏ సాకు చెబుతున్నారని.. మరి సమ్మక్క బ్యారేజీ మోటార్లు ఎందుకు ఆన్ చేయడం లేదని ప్రశ్నించారు. ఈ నిమిషానికి సమ్మక్క బ్యారేజీ దగ్గర లక్ష క్యూసెక్కుల ప్రవాహం ఉందని చెప్పుకొచ్చారు. గోదావరి నీళ్లు తీసుకోవాలన్న కనీస సోయి లేదని విరుచుకుపడ్డారు. చెరువులు నింపుకునే అవకాశం

ఉన్నా.. నింపడం లేదన్నారు. దేవాదుల మోటార్లు పూర్తిస్థాయిలో నడపడం లేదని తెలిపారు. మోటార్లు ఆన్ చేయకుండా.. నీళ్లను దిగువకు వదులుతున్నారని అన్నారు. గురుదక్షిణగా తెలంగాణ నీటిని ఏపీకి వదులుతున్నారని ఆరోపించారు. కాంగ్రెస్‌ది నేరపూరిత నిర్లక్ష్యమని మాజీ మంత్రి విమర్శలు గుప్పించారు. నీళ్లు ఉండి కూడా లిఫ్ట్ చేయకపోవడం క్రిమినల్ నెగ్లిజెన్స్ అంటూ వ్యాఖ్యానించారు. క్రిమినల్ నెగ్లిజెన్స్‌కు పాల్పడిన రేవంత్, ఉత్తమ్‌ను ఉరితీసినా తప్పులేదన్నారు. అబద్దానికి ప్యాంటు షర్ట్ వేస్తే సీఎం రేవంత్ అని.. అబద్దాల్లో ఆయనను మించినవారు లేరంటూ దుయ్యబట్టారు. నిన్నటి రేవంత్ ప్రసంగంలో సొల్లు తప్ప.. నిజం లేదని అన్నారు. తుమ్మిడిహెట్టికి అనుమతులున్నాయని అబద్దాలు చెప్పారని.. అనుమతులుంటే ట్టటెడు మట్టి ఎందుకు తీయలేదని నిలదీశారు. 8 ఏళ్లు కేంద్రం, రాష్ట్రం, మహారాష్ట్రలో అధికారంలో ఉండి ఎందుకు కట్టలేదని ప్రశ్నించారు. పనులు చేయకుండా తుమ్మిడిహెట్టి పేరిట రూ.2,328కోట్లు దోచుకున్నారని ఆరోపించారు. నీటి పారుదల మంత్రిగా ఉత్తమ్, సీఎంగా రేవంత్ విఫలం అంటూ వ్యాఖ్యానించారు. 'తుమ్మిడిహెట్టికి మహారాష్ట్ర అనుమతి ఇచ్చి ఉంటే అగ్రిమెంట్ బయటపెట్టాలి. ఒప్పందం బయటపెడితే రాజీనామాకు సిద్ధం. లేకపోతే సీఎం రేవంత్ ప్రజలకు క్షమాపణ చెప్పాలని సీఎం రేవంత్ రెడ్డికి హరీశ్ రావు సవాల్ విసిరారు.

## సీఎం రేవంత్‌రెడ్డితో కెనడా బృందం భేటీ

మొదటిపేజీ తరువాయి..

హరిత ఆర్థిక వ్యవస్థ, సౌర విద్యుత్ రంగాల్లో కెనడా సహకారం కోరారు సీఎం. హైదరాబాద్‌లో కెనడా యూనివర్సిటీల మల్టీ-క్యాంపస్ ఏర్పాటు ప్రతిపాదన చేశారు. ఐటీ, లైఫ్ సైన్సెస్, డిఫెన్స్, ఏరోస్పేస్‌లో తెలంగాణ పురోగతిని ముఖ్యమంత్రి వివరించారు. తెలంగాణపై కెనడా కంపెనీల



విశ్వాసం పెరుగుతోందని సీఎం రేవంత్, క్రిస్ కూటర్ తెలిపారు. ఉద్యోగాల కల్పన, పెట్టుబడుల ఆకర్షణలో తెలంగాణను హైకమిషనర్ ప్రశంసించారు. ఇంధనం, పట్టణాభివృద్ధి, డిఫెన్స్ రంగాల్లో కెనడా ట్రేడ్ డెలిగేషన్ త్వరలో తెలంగాణకు రానుందని వివరించారు. తెలంగాణ అభివృద్ధికి అన్నివిధాలా సహకరిస్తామని కెనడా ప్రతినిధులు హామీ ఇచ్చారు. సీఎం రేవంత్‌రెడ్డిని అంతర్జాతీయ ప్రతినిధులు కలిశారు. నిలి గిల్బర్ట్, మహేశ్ కొండూరు అమిత్ మెహ్రా ,దిలెక్ , థామస్ ఫ్రోలిక్, సెంథిల్ తొండమాన్, సీఎంని కలిసిన వారిలో ఉన్నారు.

## 20 నుంచి బల్కంపేట ఎల్లమ్మ బోనాల ఉత్సవాలు

మొదటిపేజీ తరువాయి..

వార్షిక కళ్యాణోత్సవాలు జరుగుతాయని వివరించారు. జులై 20 సాయంత్రం ఎదుర్కోలు ఉత్సవంతో ఈ వేడుకలు ప్రారంభమవుతాయని తెలిపారు.బల్కంపేట ఎల్లమ్మ దర్శనం అష్టాదశ శక్తిపీఠాల దర్శనంతో సమానమని భక్తుల విశ్వాసం అని పేర్కొన్నారు. బుధవారం హైదరాబాద్‌లో బోనాల జాతర, కళ్యాణోత్సవ పోస్టర్లను మంత్రి కొండా సురేఖ ఆవిష్కరించారు. వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. జులై 21న



వైభవంగా ఎల్లమ్మ అమ్మవారి కళ్యాణోత్సవం జరుగుతుందని మంత్రి కొండా సురేఖ చెప్పారు. జులై 22న సాయంత్రం ఘనంగా రథోత్సవం నిర్వహిస్తారని పేర్కొన్నారు. ఈ ఉత్సవాలకు లక్షలాది మంది భక్తులు తరలి వస్తారన్నారు. ఈ నేపథ్యంలో అన్ని శాఖలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సమన్వయంతో పనిచేయాలని అధికారులు, సిబ్బందిని మంత్రి ఆదేశించారు.

వర్షాకాలం నేపథ్యంలో విద్యుత్ సేవలు, భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు స్పష్టం చేశారు సురేఖ. పోలీసులతో పటిష్ఠ బందోబస్తు ఏర్పాటుచేయాలని అన్నారు. ట్రాఫిక్ మళ్లింపునకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలనీ సూచించారు. మహిళలు, వృద్ధులు, దివ్యాంగుల కోసం ప్రత్యేక క్యూ లైన్లు ఏర్పాటుచేయాలని ఆదేశించారు. పరిశుభ్రత, మొబైల్ టాయిలెట్లు, తాగునీటి ఏర్పాట్లు పూర్తిచేయాలని జీహెచ్ఎంసీ అధికారులకు స్పష్టం చేశారు. వైద్య శిబిరాల ఏర్పాటు, 108 అంబులెన్స్‌లతోపాటు అత్యవసర వైద్య బృందాలనూ సిద్ధంగా ఉంచాలని తెలిపారు. ప్రత్యేక బస్సులు నడపాలని ఆర్టీసీ అధికారులను మంత్రి ఆదేశించారు.

## తెలంగాణ సంపన్న రాష్ట్రం అంటూ ప్రపంచ బ్యాంక్ నివేదిక

**రాష్ట్రం వస్తే ఏమొచ్చిందన్న వారికిదే సమాధానం: కేటీఆర్**
**ఎక్స్ వేదికగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హర్షం**
**ఇంకెన్నాళ్లు కాళేశ్వరంపై కట్టుకథలు అల్లుతుంటారు**
**నీళ్లు లేక రైతులు అవస్థలు పడుతుంటే చోద్యమా!?**
**రైతన్నలకు గోదావరి నీళ్లు ఎత్తిపోయడమే శరణ్యం**
**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శలు**

హైదరాబాద్,జూలై8(ప్రజాజ్యోతి): తెలంగాణ ఎగువ మధ్యాదాయ స్థాయిని దాటిన సంపన్న రాష్ట్రమంటూ ప్రపంచబ్యాంకు నివేదికను వెల్లడించడంపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హర్షం వ్యక్తం చేశారు. సోషల్ మీడియాలో ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. దేశంలో ఈ హోదాను సాధించిన ఐదు అగ్ర రాష్ట్రాల్లో తెలంగాణ ఉండటం గర్వకారణమన్నారు. తెలంగాణ విఫల రాష్ట్రం కాలేదని.. సఫల సంపన్న రాష్ట్రమై సగర్వంగా నిలిచిందని పేర్కొన్నారు. 'తెలంగాణ ప్రజలు గర్వించే సందర్భం ఇది! సాధించుకున్న స్వరాష్ట్రం సంపన్న రాష్ట్రంగా అవతరించింది! తెలంగాణ రాష్ట్రం అప్పర్ మిడిల్ ఇన్‌కం బెంచ్ మార్క్‌ను దాటి ఎదిగిందని ప్రపంచ బ్యాంకు నివేదిక వెల్లడించింది! దేశంలో ఈ హోదాను సాధించిన ఐదు అగ్ర రాష్ట్రాల్లో తెలంగాణ ఉండటం మనకు గర్వకారణం అన్నారు. తమ చెమటను.. నైపుణ్యాన్ని.. మేధస్సును రంగరించి తెలంగాణను శిథిలాల నుంచి శిఖరాలకు చేర్చిన ప్రతి పౌరుడికీ శుభాభివందనాలు! తెలంగాణ వస్తే ఏమొచ్చింది? జాతి సంపద పెరిగింది.. జనం ఆదాయం అద్భుతంగా పెరిగింది! కేసీఆర్ దార్శనిక పాలనలో ఆర్థిక వ్యవస్థ అద్వితీయంగా అభివృద్ధి చెందిందని జాతీయ నివేదికలే కాదు.. అంతర్జాతీయ సంస్థలు తేల్చిచెబుతున్నాయి..!



దివాలా రాష్ట్రం అని దిక్కుమాలిన ప్రచారాలు చేసేవాళ్లకు ప్రపంచ బ్యాంకు తాజా నివేదికే సమాధానం..!' అని ఎక్స్‌లో కేటీఆర్ పోస్ట్ చేశారు.

ఒకపక్క నీళ్లు లేక పల్లెల్లో రైతన్నల కన్నీళ్లు పెట్టుకుంటుంటే.. మరోపక్క మేడిగడ్డ కాడ లక్షల క్యూసెక్కుల నీళ్లు వృథాగా కిందకు పోతున్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. నిర్లక్ష్యంలో నీరో చక్రవర్తిని మించిపోయి సర్కారు తమాషా చూస్తున్నదని మండిపడ్డారు. కేసీఆర్ మీద కక్షతో రైతన్నలకు శిక్ష వేయడం తగునా అని నిలదీశారు. ఎల్‌నినో పడగ విప్పుతుంటే..ముప్పు ముంచుకొస్తుంటే ఇంకా రాక్షస రాజకీయ క్రీడలు ఆడుతూ కూర్చుంటారా? ఇంకెన్నాళ్లు కాళేశ్వరం మీద దుష్ప్రచారాలు చేస్తూ కాలక్షేపం చేస్తారు? ముఖ్యమంత్రికి రైతు ముఖ్యమా? రాజకీయం ముఖ్యమా? అని మండిపడ్డారు. మీ పగలు.. ప్రతీకారాలు ప్రతిపక్షం మీద తీర్చుకోండి, అన్నంపెట్టే రైతును మాత్రం ఆగం చేయకండి అని హితవు పలికారు. కాళేశ్వరంలో నిండుగా నీళ్లు పారుతున్నా మీ పొలాలను ఎండబెతున్న కాంగ్రెస్ కర్కశ పాలన తీరును ప్రశ్నించండి అని తెలంగాణ రైతన్నలకు కేటీఆర్ పిలుపునిచ్చారు. ఎక్కడా చుక్కనీళ్లు లేని కాలంలోనూ.. కాళేశ్వరమే ప్రాణెళిశ్వరమై కాపాడుతుందని అర్థం చేసుకోవాలన్నారు.వానల్లేక.. ఎవుసం జరగక అన్నదాత అల్లాడుతుంటే ప్రభుత్వానికి పాపం అనిపించడం లేదా? కాళేశ్వరం దగ్గర పరవళ్లు తొక్కుతున్న గోదావరి జలాలను ఎత్తిపోసి..గోస తీర్చాలన్న సోయి కలగట్లేదా? అని సీఎం రేవంత్ రెడ్డిని కేటీఆర్ ప్రశ్నించారు. లోటు వర్షపాతంతో నాట్లు పడట్లేదు.. విత్తనాలు వేయట్లేదు.. పంటలు సాగుచేసే పరిస్థితి లేదని అన్నారు. ప్రభుత్వమేమో ఏమీ పట్టించుకోకుండా దున్నపోతు మీద వానపడ్డట్టే వ్యవహరిస్తున్నదని తెలిపారు. కన్నెపల్లి పంప్ హౌజ్ మోటర్లను నడిపించి.. కరువు రాకుండా కాపాడు కోవాలన్న బుద్ధి ఎందుకు లేదని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

## రేవంత్‌తో మలేషియా ఎంపి శరవణన్ భేటీ

హైదరాబాద్,జూలై8(ప్రజాజ్యోతి): ఎం.సీ.ఆర్.హెచ్.ఆర్డీ బోధీ పెవిలియన్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మలేషియా పార్లమెంటు సభ్యుడు డా. ఎం.శరవణన్. మర్యాదపూర్వకంగా కలిసారు. గ్రీన్ గ్రోత్ ఎకనామిక్ సమ్మిట్ 2026 లో పాల్గొనడానికి హైదరాబాద్ కు వచ్చిన శరవణన్ సిఎంతో భేటీ అయ్యారు. సీఎంని కలిసిన వారిలో గ్రీన్ గ్రోత్ ఎకనామిక్ సమ్మిట్ 2026 పాల్గొన్న మరికొందరు అంతర్జాతీయ ప్రతినిధులు ఉన్నారు..పర్యావరణ, సామాజిక, పరిపాలన పరమైన అంశాలతో పాటు మౌలిక సదుపాయాలు, ఏఐ వినియోగంతో పాటు భవిష్యత్తు పెట్టుబడులపైన ముఖ్యమంత్రి, శరవణన్, అంతర్జాతీయ ప్రతినిధుల మధ్య చర్చ జరిగింది. మావేశంలో భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి కూడా పాల్గొన్నారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967